ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

బుధవారం 11.11.2026 | సంపుటి:13 సంచిక:111 | పేజీలు:12 వెల:రూ.4/-



హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రజల విశ్వాసమే పోలీసుల అసలైన గుర్తింపు

డీఎస్పీలు హోదాను వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకోవద్దు




- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి
- తెలంగాణ భవిష్యత్తును నడిపించే బాధ్యత మీ చేతుల్లోనే ఉంది..
- కొత్తగా నియమితులైన డీఎస్పీలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

హైదరాబాద్(జనంసాక్షి):పోలీసు అధికారుల హోదా ప్రజలకు సేవ చేయడానికి ఉపయోగపడాలే తప్ప వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకోకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారిని గౌరవంగా కూర్చోబెట్టి, ప్రేమపూర్వకంగా మాట్లాడి సమస్యను పూర్తిగా అర్థం చేసుకోవాలని సూచించారు. నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని కొత్తగా నియమితులైన డీఎస్పీలకు పిలుపునిచ్చారు. రాబోయే ముప్పై ఏళ్ల తెలంగాణ భవిష్యత్తును ఏ దిశగా నడిపించాలన్నది మీ

మిగతా 2లో..

మీరు తీసుకున్న నిర్ణయాలే ఈ ప్రభుత్వానికి గీటురాయిగా మారుతాయి. పది మంది డీఎస్పీలు అరాచకంగా వ్యవహరించినా రాష్ట్రంలో సరైన పరిపాలన లేదనే ఆరోపణలు వస్తాయి. శాంతిభద్రతలు క్షీణించి అవినీతి పెరిగిందనే ఆరోపణలు కూడా రావొచ్చు. పోలీసులు సరిగా విధులు నిర్వర్తిస్తే ప్రభుత్వ ప్రతిష్ఠ పెరుగుతుంది"

-సీఎం రేవంత్ రెడ్డి





శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల అనుమతుల

వివరాలివ్వండి

ఏపీ, తెలంగాణకు కేఆర్ఎంబీ లేఖ

హైదరాబాద్(జనంసాక్షి):శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు సంబంధించి అసలు అనుమతుల వివరాలు సమర్పించాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కృష్ణానదీ యాజమాన్య బోర్డు తెలిపింది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ లేఖలు రాసింది. ప్రాజెక్టుల అసలు రూపకల్పన, నీటి వినియోగం, కాల్వల సామర్థ్యం, ఆయకట్టు వివరాలతో పాటు ఆ తర్వాత చేపట్టిన మార్పులు, అదనపు నీటి అవసరాల వివరాలు ఇవ్వాలని కోరింది. కేంద్ర జలశక్తి శాఖ సూచనల మేరకు మొదట ఆమోదించిన ప్రాజెక్టు వివరాలనే ప్రామాణికంగా తీసుకొని తదుపరి మార్పు లను పరిశీలించనున్నట్లు పేర్కొంది. శ్రీశైలం ప్రాజెక్టు లో 11, నాగార్జునసాగర్‌లో రెండు అనుమతి లేని భాగా లు ఉన్నట్లు 2021 నాటి నోటిఫికేషన్‌లో కేంద్రం ప్రస్తావించిందని గుర్తు చేసింది. ఈ మార్పులకు సంబంధించిన సాంకేతిక అనుమతులు, కేంద్ర సంస్థల క్లియరెన్స్ వివరాలను కూడా సమర్పించాలని నవంబర్ 6న జారీ చేసిన లేఖలో రెండు రాష్ట్రాలను కోరింది. గతంలో సెప్టెంబర్ 21, అక్టోబర్ 1, అక్టోబర్ 16, అక్టోబర్ 30 తేదీల్లో రాసిన లేఖలకు సంబంధించిన

మిగతా 2లో..

కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయమైన వాటా సాధించాలి

- సుప్రీంకోర్టులో సమర్థంగా వాదనలు వినిపించాలి
- డిండి, అచ్చంపేట పనులు వేగవంతం చేయాలి
- నీటిపారుదల శాఖపై సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి):కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించేందుకు సుప్రీంకోర్టులో సమర్థంగా వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏపీతో వివాదం ఉన్న అన్ని అంశాలపై అవసరమైన ఆధారాలను సమర్పించాలని సూచించారు. ఈ నెల 18వ తేదీ తర్వాత సుప్రీంకోర్టులో కేసు విచారణకు రానున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి న్యాయ నిపుణులతో చర్చించారు.ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో

మిగతా 2లో..

విద్యా సంస్థల్లో సినిమా ప్రమోషన్ల నిషేధంపై ప్రభుత్వం కసరత్తు

- ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు
- అనధికార ఈవెంట్లతో అవాంఛనీయ ఘటనలు

2లో..

కాంపముంచిన ప్రేమ వ్యవహారం



30 నిమిషాల్లో ఎన్విడియా ఆస్తులు రూ.70 వేల కోట్లు మటాష్..!

9లో..

రుణాలు రీ షెడ్యూల్ చేయండి

కొత్త రుణాలు ఇవ్వండి

- రైతాంగాన్ని ఆదుకునేందుకు బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- విద్యా, గృహ, ఎంఎస్ఎంఈ, మౌలిక సదుపాయాల రంగాలకు రుణాల పెంపునకు ప్రాధాన్యం ఇవ్వాలి
- కరువును జయించేందుకు రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు కల్పించాలి
- రైతులకు రుణాల పునర్వ్యవస్థీకరణతో పాటు రబీకి కొత్త రుణాలు అందించాలి : ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్(జనంసాక్షి):సూపర్ ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతాంగాన్ని ఆదుకునేందుకు బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. సాధారణ బ్యాంకింగ్ కార్యకలాపాలకు భిన్నంగా ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులకు అండగా నిలవాలని సూచించారు. కరువు ప్రభావిత మండలాల్లో పంట రుణాలను ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం వెంటనే రీషెడ్యూలింగ్, రీస్ట్రక్చరింగ్

మిగతా 2లో..





పాలమూరు ప్రాజెక్టులపై

రేవంత్ కక్షగట్టిండు

- జిల్లాను కాంగ్రెస్ ప్రభుత్వం ఎడారి చేస్తోంది : మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి
- 35 నెలల్లో ఒక్క ఎకరాకూ అదనంగా సాగునీరు ఇవ్వలేదు
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పంపులు వెంటనే ఆన్ చేయాలి

హైదరాబాద్(జనంసాక్షి):పాలమూరు జిల్లాను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేస్తోందని, మూడు తరాలుగా వెనుకబడిన ఈ ప్రాంతాన్ని మరోసారి వలసల బాట పట్టిస్తోందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను అడ్డుకోవడం ద్వారా పాలమూరు రైతాంగానికి అన్యాయం చేస్తోందని ఆరోపించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.పాలమూరు పచ్చబడిందంటే అది కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల వల్లేనని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. సమైక్య పాలనలో కాంగ్రెస్ పార్టీ పాలమూరు ప్రాంతానికి గ్రావిటీ ద్వారా సాగునీరు అందించే అవకాశాలను విస్మరించిందని విమర్శించారు. రూ.35 వేల కోట్లతో కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను ముందుకు తీసుకెళ్లారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాలువల టెండర్లను రద్దు చేసిందన్నారు. గత 35 నెలల్లో అదనంగా ఒక్క ఎకరాకైనా సాగునీరు అందించారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎత్తిపోతల పంపులను ప్రారంభించి నార్లాపూర్, ఏదుల, వట్టెం రిజర్వాయర్లను నింపాలని డిమాండ్ చేశారు.జూరాలలో 9 టీఎంసీల సాగునీరు అందుబాటులో ఉన్నప్పటికీ రైతులకు ఇవ్వకుండా పంటలను ఎండబెట్టారని ఆరోపించారు. జూరాల

మిగతా 2లో..

అభివృద్ధిని ఓర్వలేకే

విమర్శలు


- కేసీఆర్ పాలనలో పాలమూరుకు తీవ్ర అన్యాయం
- పాలమూరు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
- కొడంగల్‌లో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- సాగునీరు, పరిశ్రమలు, విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యం
- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం :ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్ (జనంసాక్షి): పాలమూరు ప్రాంత అభివృద్ధి, రైతుల సంక్షేమం, సాగునీటి సదుపాయాల కల్పన, పారిశ్రామికాభివృద్ధి, విద్యారంగ విస్తరణకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సీఎల్పీ కార్యాలయంలో

మిగతా 2లో..

పగలు భగభగ.. రాత్రి గజగజ



ఎల్‌నినో ఎఫెక్ట్‌తో తెలంగాణలో భిన్న వాతావరణ పరిస్థితులు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో పగటిపూట భానుడు భగభగమంటుంటే.. రాత్రి వేళల్లో చలి పంజా విసురుతోంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలకుపైగా నమోదవుతున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటోందని, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత

మిగతా 2లో..



హసీనాకు మరణశిక్ష తప్పదు

- ఆమెకు మరో ఛాన్సే లేదు'
- స్పష్టం చేసిన బంగ్లాదేశ్

2లో..

మోదీతో మాకున్నది సైద్ధాంతిక పోరాటమే

వ్యక్తిగతంగా ఎలాంటి వైరం లేదు
అప్పుడు అత్తమ్మ కోపం చూసి వణికిపోయా
ప్రణబ్ ప్రధాని కావాలనుకున్నారు: : సోనియా గాంధీ

న్యూఢిల్లీ(జనంసాక్షి):ప్రధాని నరేంద్రమోదీతో తనకు సైద్ధాంతిక వైరుద్ధ్యాలే గానీ.. వ్యక్తిగత విభేదాలు లేవన్నారు కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ఆమె రాసిన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్ మంగళవారం విడుదలైన సంగతి తెలిసిందే. అందులో సోనియా వ్యక్తిగత, రాజకీయాలకు సంబంధించి పలు కీలక అంశాలను ప్రస్తావించారు."మోదీజీ 12 ఏళ్లుగా ప్రధాని పదవిలో ఉన్నారు.

మిగతా 2లో..





తక్కువున్న తమ్మిడికుంట

హైడ్రా చర్యలతో చెరువుకు కొత్త కళ..

నేడు సీఎం చేతుల మీదుగా ప్రారంభం

హైడ్రా చర్యలతో హైదరాబాద్ మాదాపూర్‌లోని తమ్మిడికుంట చెరువు కొత్త కళ సంతరించుకుంది. చెరువు చుట్టూ కబ్జాలను తొలగించిన అధికారులు రూ.20 కోట్లతో సుందరీకరణ పూర్తి చేశారు. చెరువు చుట్టూ 1.2 కిలోమీటర్ల పొడవు వాకింగ్ ట్రాక్ నిర్మించారు. ట్రాక్‌కు ఇరువైపులా మొక్కలు, ల్యాండ్ స్కేపింగ్ చేశారు. సందర్శకుల కోసం బెంచీలు, యోగా వేదిక, రోజ్ గార్డెన్ ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం ప్రారంభించనున్నారు.

వాయు కాలుష్యంలో ఎందుకు 'విశ్వగురువులం' అవుతున్నాం

మోదీ ప్రభుత్వంపై మల్లికార్జున ఖర్గే విమర్శలు



న్యూఢిల్లీ(జనంసాక్షి):వాయు కాలుష్యంలో దిల్లీ విశ్వగురువుగా ఎందుకు మారుతోందని మల్లి ఖార్జున ఖర్గే ప్రశ్నించారు. కాలుష్యం కట్టడి చేయడంలో మోదీ ప్రభుత్వం మాటలకే పరిమితమైందని ఆరోపించారు.దేశ రాజధాని దిల్లీలో రోజురోజుకూ పెరిగిపోతున్న వాయు కాలుష్యంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారం మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వాయు కాలుష్యంలో దిల్లీ విశ్వగురువుగా ఎందుకు మారుతోందని ప్రశ్నించారు. కాలుష్యం కట్టడి చేయడంలో మోదీ ప్రభుత్వం మాటలకే పరిమితమైందని ఆరోపించారు. దీపావళి అనంతరం పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనం వల్ల దిల్లీలో కాలుష్య స్థాయిలు విపరీతంగా పెరిగిపోయిన నేపథ్యంలో ఖర్గే ఈ మేరకు వ్యాఖ్యానించారు."2019 మే 8న ప్రధాని మోదీ వాయు కాలుష్యాన్ని 'ప్రధాన సవాలు'గా గుర్తించారు. కానీ ఆయన

మిగతా 2లో..



మేం పెట్టిన ఏడు షరతులకు సరెండర్ అవ్వండి

- అప్పటివరకు శాంతి చర్చలకు అవకాశమే లేదు
- అమెరికాకు ఇరాన్ వార్నింగ్

2లో

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
11.11.2026

శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల అనుమతుల వివరాలివ్వండి

వివరాలు కూడా ఇంకా అందలేదని లేఖలో కేఆర్ఎంబీ పేర్కొంది. 2016 కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ కేటాయింపులు, మొదట ఆమోదించిన ప్రాజెక్టు రూపకల్పనలే ప్రాథమిక ప్రాతిపదికగా కొనసాగుతాయని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అక్టోబర్ 15న స్పష్టం చేసినట్లు బోర్డు తెలిపింది. ప్రాజెక్టుల పరిధిలో ఆ తర్వాత చేసిన మార్పులు, అదనంగా చేర్చిన పథకాలు, నీటి అవసరాల పెంపు వంటి అంశాలను పరిశీలించేందుకు అసలు అనుమతుల వివరాలు అవసరమని తెలిపింది. అందుకోసం రెండు ప్రాజెక్టులకు సంబంధించి మొదట అనుమతి పొందిన పరిధి, భాగాలు... ఎడమ, కుడి కాల్వల ద్వారా నీటి మళ్లింపు వివరాలు... నీటి వినియోగం, డిజైన్ అవసరాలు... ఆయకట్టు పరిధి, సాంకేతిక అనుమతుల పత్రాలు ఇవ్వాలని సూచించింది. రాష్ట్రాల హక్కులు, వాదనలకు భంగం కలగకుండా ఈ వివరాలు సేకరిస్తున్నట్లు కృష్ణా బోర్డు స్పష్టం చేసింది.

హసీనాకు మరణశిక్ష తప్పదు

ఢాకా(జనంసాక్షి):షేక్ హసీనాకు కొత్త పాస్‌పోర్టు లేదా ప్రయాణ పత్రాలు జారీ చేసే అవకాశం లేదని బంగ్లాదేశ్ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ప్రాసిక్యూటర్ పేర్కొన్నారు.బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణ శిక్ష అమలు తప్ప మరో చట్టపరమైన మార్గమే లేదని, ఎలాంటి ఉపశమనం ఉండబోదని ఆ దేశ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ చీఫ్ ప్రాసిక్యూటర్ ఎండీ అమీన్ ఉల్ ఇస్లాం అన్నారు. ఆమెకు కొత్త పాస్‌పోర్టు లేదా ప్రయాణ పత్రాలు (ట్రావెల్ డాక్యుమెంట్) జారీ చేసే అవకాశం లేదని మంగళవారం రోజు స్పష్టం చేశారు. పాస్‌పోర్ట్ కోసం హసీనా తరపున వచ్చిన అభ్యర్థనపై స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దిల్లీలో బంగ్లాదేశ్ హైకమిషన్‌ను షేక్ హసీనా ఆశ్రయించిన మరుసటి రోజే ఈ ప్రకటన వెలువడింది.



కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయమైన వాటా సాధించాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ. శ్రీధర్, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్. వైద్యనాథన్, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.డిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాల పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఇంజనీర్లను ఆదేశించారు. ఇప్పటికే నిర్ణయించిన ప్రకారం ఏదుల నుంచి డిండి, అచ్చంపేట పథకాలకు నీటిని అందించాలని స్పష్టం చేశారు. ఈ రెండు పథకాలకు అవసరమైన 0.6 టీఎంసీల నీటిని నార్లపూర్ నుంచి ఏదుల వరకు తరలించేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. ఎక్కడ టన్నెల్, ఎక్కడ కాలువ అవసరమో గుర్తించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని, అందుకు అనుగుణంగా పనులు ప్రారంభించాలని ఆదేశించారు.కాళేశ్వరం అదనపు టీఎంసీ పనుల విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న రెండు టీఎంసీల నీటినే తరలించలేని పరిస్థితి ఉన్నందున అదనపు టీఎంసీ పనుల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ముందుగా సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని పరిశీలించి, భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు. కేంద్ర జల సంఘం నుంచి అవసరమైన అన్ని అనుమతులు పొందడంతో పాటు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

విద్యా సంస్థల్లో సినిమా ప్రమోషన్ల నిషేధంపై ప్రభుత్వం కసరత్తు

హైదరాబాద్(జనంసాక్షి):విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాల్సిన విద్యా సంస్థలు ఇటీవల కట్టుతప్పుతున్నాయి. తమ పిల్లలు భవిష్యత్ కోసం రూ.లక్షలు పోసి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివిస్తున్నారు. కానీ కొన్ని విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను తమ రాజకీయ, కుటుంబ అవసరాల కోసం వినియోగించుకుంటున్నాయి. ఈ క్రమంలో అనేక అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోవడమే కాకుండా కొన్ని సార్లు విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో విద్యా సంస్థల్లో సినిమా, ఇతర ప్రైవేటు కార్యక్రమాల ప్రమోషన్లపై నిషేధం విధించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.ఇటీవలి కొన్ని విద్యాసంస్థల్లో చోటుచేసుకున్న పరిణామాలు ప్రభుత్వంతో పాటు తల్లిదండ్రులు, విద్యావంతుల్లో ఆందోళన నెలకొంది. విద్యా సంస్థల యాజమాన్యాలు ఇష్టారీతిగా సెలవులు ప్రకటించడం, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండానే భారీ కార్యక్రమాలు చేపట్టడంతో విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం తల్లిదండ్రులను తీవ్రంగా కలవరపరుస్తోంది.ఈ పరిణామాల నేపథ్యంలో విద్యా సంస్థలు చట్టపరంగా వారి క్యాంపస్ లలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టవచ్చు, ఎటువంటివి నిర్వహించకూడదనే అంశంపై సమగ్రంగా అధ్యయనం చేయాలని ప్రభుత్వ పెద్దలు విద్యా శాఖాధికారులను ఆదేశించినట్లు సమాచారం.

వాయు కాలుష్యంలో ఎందుకు 'విశ్వగురువులం' అవుతున్నాం

ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అరకొర చర్యలు, ఇతరులపై నిందలు వేయడమే బీజేపీ మార్గ్గా మారిపోయింది. దిల్లీ-ఎన్‌సీఆర్ నుంచి ఉత్తర్?ప్రదేశ్, బిహార్, హరియాణా, పంజాబ్, రాజస్థాన్ వరకు ప్రజలు స్వచ్ఛమైన గాలి కోసం అల్లాడుతున్నారు. వాస్తవాలు ఎంత ఆందోళనకరంగా ఉన్నాయో, అంతే సిగ్గుచేటుగా కూడా ఉన్నాయి. నివేదికల ప్రకారం, 2023లో దిల్లీలో సంభవించిన 17,188 మరణాలకు వాయు కాలుష్యమే కారణం. ఇది మొత్తం మరణాల్లో దాదాపు 15 శాతం. అలాగే, 2021లో భారతదేశం అంతటా, ఐదేళ్లలోపు వయసున్న 1,69,400 మంది పిల్లలు వాయు కాలుష్య సంబంధిత కారణాలతో మరణించారు. ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో ఖఓ2.5 ప్రభావానికి గురికావడం వల్ల ఊపిరితిత్తులు దెబ్బతినడం, శిశు మరణాల ప్రమాదం పెరగడం వంటివి జరుగుతున్నాయని పరిశోధనలు వెల్లడించాయి." అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజల విశ్వాసమే పోలీసుల అసలైన గుర్తింపు

పనితీరుపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో నిర్వహిం చిన కార్యక్రమంలో నూతనంగా నియమితులైన డీఎస్పీలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు సంక్లిష్ట పరిస్థితు ల్లోనూ డీఎస్పీల నియామక ప్రక్రి యను పూర్తి చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. నోటిఫికేషన్ నుంచి నియామకాల వరకు ఈ ప్రభుత్వమే బాధ్యత తీసుకుందని చెప్పారు. 2011లో గ్రూప్-1 నియామకాలు చేపట్టిన తర్వాత 2025 వరకు దాదాపు 13 ఏళ్లపాటు నియామకాలు జరగలేదని గుర్తుచేశారు. టీజీపీఎస్సీ ద్వారా గతంలో నిర్వహించిన పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు, ఇతర అంశాలపై జరిగిన గందరగోళం అభ్యర్థులకు తీవ్ర నష్టం కలిగించిందన్నారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే టీజీపీఎస్సీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.గతంలో టీజీపీఎస్సీ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని విమర్శించారు. ఉన్నత స్థాయి నియామ కాలు చేపట్టే సంస్థలో తగిన అర్హత, అవగాహన లేని వారిని సభ్యులుగా నియమించడం వల్ల వ్యవస్థపై విశ్వాసం దెబ్బతిందన్నారు. యూపీఎస్సీ విధానాలను అధ్యయనం చేసి, ఆ తరహాలో టీజీపీఎస్సీని రూపొం దించామని చెప్పారు. స్వయంగా యూపీఎస్సీకి వెళ్లి అక్కడి విధానాలను తెలుసుకున్నామని, టీజీపీఎస్సీ తొలి ఛైర్మన్‌గా రిటైర్డ్ డీజీ మహేందర్‌రెడ్డిని నియ మించామని తెలిపారు. ప్రస్తుతం సీనియర్ ఐఏఎస్ అధికారి వెంకటేశంను ఛైర్మన్‌గా నియమించినట్లు పేర్కొన్నారు.562 మంది అభ్యర్థులు విధుల్లో చేరారు×563 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా 562 మంది విధుల్లో చేరారని సీఎం వెల్లడించారు. 112 మంది డీఎస్పీల నియామకం ప్రభుత్వానికి కీలక విజయమని పేర్కొన్నారు. ఈ నియామకాల్లో పూర్తి పారదర్శకత పాటించామని, ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారి పిల్లలు కూడా డీఎస్పీలుగా ఎంపికయ్యారని వివరించారు. నియామకాలపై కొందరు అవినీతి ఆరోపణలు చేస్తూ కోట్ల రూపాయలు చేతులు మారాయని ప్రచారం చేసినప్పటికీ, ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించిందన్నారు. డీఎస్పీల నియామకాల కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లి నిష్ణాతులైన న్యాయవాదులతో వాదనలు వినిపించామని తెలిపారు.ప్రజల సమస్యలను అర్థం చేసుకుంటేనే పరిష్కారం.పోలీసు వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని కాపాడాల్సిన బాధ్యత కొత్త అధికారులపై ఉందని సీఎం అన్నారు. ఏ సమస్య వచ్చినా ప్రజలకు మొదట గుర్తుకొచ్చేది పోలీసులేనని, తల్లిదండ్రుల కంటే ముందుగా పోలీసు వ్యవస్థను ఆశ్రయించే పరిస్థితులు ఉంటాయని పేర్కొన్నారు. అనేక మంది సీనియర్ అధికారులు నిక్కచ్చిగా పనిచేయడం వల్లే పోలీసు వ్యవస్థకు సమాజంలో గౌరవం లభించిందని, ఆ ప్రతిష్టను నిలబెట్టాలని సూచించారు.సమస్యను పరిష్కరించాలంటే ముందుగా దాని స్వరూపాన్ని అర్థం చేసుకోవాలని, బాధితుల మాటలను ఓపికగా వినాలని చెప్పారు. సమస్య పరిష్కారానికి సమయం, వనరులు, సాంకేతిక సహకారం కూడా ముఖ్యమని వివరించారు. అధికార హోదాను ప్రజా ప్రయోజనాల కోసం ఎంత సమర్థంగా ఉపయోగిస్తే అంత మంచి గుర్తింపు వస్తుందని, వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగిస్తే దీర్ఘకాలంలో నష్టమేనని హెచ్చరించారు.మారుతున్న నేరాలపై అప్రమత్తంగా ఉండాలి.ప్రపంచీకరణ నేపథ్యంలో నేరాల స్వరూపం మారిపోయిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలు కొత్త సవాళ్లుగా మారాయని, బాధితులకు తెలియకుండానే వారి ఆర్థిక వనరులను కొల్లగొట్టే పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. డ్రగ్స్ నియంత్రణ కూడా పోలీసు వ్యవస్థ ముందున్న ప్రధాన సవాలుగా అభివర్ణించారు. డ్రగ్స్ సరఫరాను అరికట్టేందుకు ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు.ఫుడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నియంత్రణ, డ్రగ్స్ నివారణ, సైబర్ క్రైమ్‌ల నియంత్రణ కోసం ప్రత్యేక వ్యవస్థలను తీసుకొచ్చామని వెల్లడించారు. అవసరమైతే నూతన డీఎస్పీలను విదేశాలకు పంపించి ఆధునిక నేర నియంత్రణ విధానాలపై అధ్యయనం చేయిస్తామని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులను కూడా విద్యా ప్రమాణాల అధ్యయనం కోసం విదేశాలకు పంపిస్తున్నామని గుర్తుచేశారు.ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి×డీఎస్పీలు విధి నిర్వహణతోపాటు వ్యక్తిగత ఆరోగ్యం, శారీరక దృఢత్వంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. తమ నేపథ్యాన్ని, పోలీసు శాఖలో చేరడానికి గల లక్ష్యాన్ని ఎప్పటికీ మరిచిపోవద్దన్నారు. కష్టపడి, లక్ష్యంతో పనిచేస్తే అసాధ్యమంటూ ఏదీ ఉండదని పేర్కొన్నారు. డీఎస్పీలుగా మీ జీవితంలో రెండో అధ్యాయం ప్రారంభమైందని, రాబోయే మూడు దశాబ్దాల తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మీ పాత్ర కీలకమని రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

పగలు భగభగ.. రాత్రి గజ గజ

ఎక్కువగా ఉందని పేర్కొన్నారు."నవంబరు రెండో వారం చలికాలం లోకి ప్రవేశించాం. క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గాల్సి ఉంది. కానీ, రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో 2 నుంచి 4 డిగ్రీల వరకు అధికంగా నమోదవుతున్నాయి. దీనికి కారణం ఎల్‌నినో ప్రస్తుతం తీవ్ర దశలో ఉంది. మరో రెండు నెలలపాటు ఎల్‌నినో తీవ్ర దశలో కొనసాగే అవకాశముంది. ఉత్తర భారతదేశం నుంచి పొడిగాలుల కారణంగా .. పగటి పూట ఉష్ణోగ్రతలు కొంచెం ఎక్కువగా ఉంటున్నాయి. రాత్రిపూట క్లౌడ్ లేకపోతే.. భూమి పగటి పూట గ్రహించిన వేడినంతా తిరిగి ఆకాశంవైపు రీ రేడియేట్ చేస్తుంది. దీంతో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతుంటాయి. రాత్రి సమయాల్లో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు తక్కువగా నమోదవుతున్నాయి. పగటి పూట మాత్రం ఎక్కువగా నమోదవుతున్నాయి.

బంగ్లా మురికివాడను చూపి భారత్‌వి అంటారా..!

న్యూఢిల్లీ(జనంసాక్షి):భారత్‌కు వ్యతిరేకంగా కొంతమంది చైనీస్ వ్లాగర్లు సామాజిక మాధ్యమాల వేదికగా విష ప్రచారం చేయడం ఇటీవల తీవ్ర వివాదాస్పదమైంది. బంగ్లాదేశ్‌లోని మురికివాడలను దిల్లీకి చెందినవి అని పేర్కొంటూ వారు చేసిన లైవ్‌స్ట్రీమింగ్‌పై భారత విదేశాంగశాఖ తీవ్రంగా స్పందించింది. అది దురదృష్టకర ఘటన అని పేర్కొంది. అసలేం జరిగిందంటే ఇటీవల కొంతమంది చైనీస్ వ్లాగర్లు తమ సోషల్ మీడియా ఖాతాల్లో భారత్‌లోని జీవన స్థితిగతులపై వీడియోలు పోస్ట్ చేశారు. ఢాకాలోని మురికివాడల దృశ్యాలను చూపిస్తూ.. అవన్నీ దిల్లీ ప్రాంతాలని అసత్య ప్రచారం చేశారు. దాదాపు 150 మంది చైనీస్ జాతీయులు ఈ వీడియోలను రికార్డు చేసినట్లు సమాచారం. వీటిపై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్‌వాల్ మంగళవారం మీడియా సమావేశంలో స్పందించారు. "ఈ విషయంపై మీడియాలో వచ్చిన నివేదికలను చూశాం. ఏ దేశాన్నయినా వక్రీకరించి చూపించే ఇలాంటి ప్రయత్నాలు దురదృష్టకరం. విదేశీ వ్యక్తుల సాయంతో కొంతమంది ఢాకాను దిల్లీగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నట్లు అనిపిస్తోందన్నారు.

అభివృద్ధిని ఓర్వలేకే విమర్శలు

ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కొడంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.9 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు రైతు పండుగ నిర్వహించారని తెలిపారు. తన పుట్టినరోజును కుటుంబ సభ్యుల మధ్య జరుపుకున్న అనంతరం మిగిలిన సమయాన్ని ప్రజా అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించారని పేర్కొన్నారు.పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం మూల వనరును జూరాల నుంచి శ్రీశైలం బ్యాక్‌వాటర్స్‌కు మార్చడం ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పశ్చిమ మహబూబ్‌నగర్ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు.

పాలమూరు ప్రాజెక్టులపై రేవంత్ కక్షగట్టిండు

దిగువకు ఈ ఏడాది 245 టీఎంసీల నీరు వచ్చినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయని, అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కర్ణాటక నుంచి నీటిని తెప్పిస్తామని మంత్రులను పంపించినా ఫలితం లేదని, నీటి విడుదల కోసం కనీసం లేఖ కూడా రాయలేదని విమర్శించారు. మూడు వంతెనల వద్ద మరమ్మతులు చేస్తే సాగునీటిని తరలించే అవకాశం ఉన్నా పట్టించుకోలేదన్నారు. ఎల్‌నినో ప్రభావంపై నెలలుగా హెచ్చరికలు వస్తున్నప్పటికీ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోలేదని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో 24.40 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు ప్రభుత్వమే ప్రకటించిందని, బాధిత రైతులకు పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున సాయం అందించిన విషయాన్ని గుర్తుచేశారు. యాసంగి రైతుబంధు, రైతుబీమా అమలుపైనా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.కొడంగల్ పర్యటనలో రైతుల సమస్యలకు పరిష్కారాలు ప్రకటించకుండా కేసీఆర్, కేటీఆర్‌పై విమర్శలకే సీఎం ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. ప్రభుత్వ ఖర్చుతో నిర్వహించిన వేదికలపై రాజకీయ విమర్శలు చేయడం ముఖ్యమంత్రి హోదాకు తగదని వ్యాఖ్యానించారు. వ్యక్తిగత విమర్శలు, దూషణలు మానుకుని పాలనపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ప్రకటించిన రూ. వెయ్యి కోట్ల నిధులు, ఇతర ఎన్నికల హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పాలమూరు జిల్లాకు ఏడాదికి రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో కనీసం ఆరు కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. రాష్ట్రానికి చెందిన మూడు సాగునీటి ప్రాజెక్టుల డీపీఆర్‌లు వెనక్కి రావడానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇతర రాష్ట్రాల వారికి ఉపాధి కల్పించిన పాలమూరు, ఇప్పుడు మళ్లీ వలసల బాట పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు.

రుణాలు రీ షెడ్యూల్ చేయండి

చేయాలని, రైతులు బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా బ్యాంకర్లే ముందుకు రావాలని స్పష్టం చేశారు.??మంగళవారం ప్రజాభవన్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఈ ఏడాది కృష్ణా, గోదావరి నదులకు వరదలు రాకపోవడంతో రిజర్వాయర్లలో నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. భూగర్భ జలాలు కూడా ఆశించిన స్థాయిలో రీచార్జి కాకపోవడంతో సుమారు 10 నుంచి 15 లక్షల బోరుబావుల్లో నీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. ఈ ప్రభావం ఖరీఫ్‌తో పాటు రబీ పంటలపైనా పడే అవకాశం ఉన్నందున రైతులను ఆదుకునేందుకు బ్యాంకులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరారు.??గత రెండున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సుమారు రూ.21 వేల కోట్ల పంట రుణమాఫీని అమలు చేసిందని, రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు అందించిందని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ, సాగునీరు, విద్యుత్, సబ్సిడీ తదితర రంగాలతో కలిపి వ్యవసాయంపై రూ.1.78 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వం తన వంతు బాధ్యతగా రైతులకు అండగా నిలుస్తోందని, బ్యాంకర్లు కూడా అదే స్ఫూర్తితో సహకరించాలని కోరారు.??రబీ సీజన్‌కు బ్యాంకులు నిర్దేశించుకున్న రూ.38,268 కోట్ల పంట రుణాలను వెంటనే మంజూరు చేయాలని సూచించారు. 2026 సెప్టెంబర్ వరకు రూ.96,943 కోట్ల రుణ పంపిణీ లక్ష్యంలో 53 శాతం మాత్రమే సాధించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మాన్‌సూన్ ఫార్మింగ్ రుణాల పంపిణీ కూడా లక్ష్యంలో 17 శాతానికే పరిమితమైందని, ఈ పరిస్థితిని అధిగమించి రుణాల మంజూరులో వేగం పెంచాలన్నారు.ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బ్యాంకులు రైతులకు అండగా నిలవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. అర్హులైన రైతుల పంట రుణాలను ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం పునర్వ్యవస్థీకరించడం, రీషెడ్యూల్ చేయడంతో పాటు రబీ సీజన్‌కు అవసరమైన కొత్త రుణాలను సకాలంలో అందించాలని సూచించారు. రైతులకు రుణాల మంజూరులో జాప్యం చేయకుండా క్షేత్రస్థాయిలో బ్యాంకర్లు చొరవ చూపాలని స్పష్టం చేశారు.మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్ఎల్‌బీసీ) సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. విద్యా రుణాల మంజూరులో బ్యాంకులు సానుకూలంగా ఉండి అర్హులైన విద్యార్థులకు గరిష్ఠ స్థాయిలో రుణాలు అందించాలని కోరారు. విద్యా రుణాల మంజూరుపై ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. వ్యక్తిగత గృహ నిర్మాణానికి రుణాలు అందించడంలోనూ బ్యాంకులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు.గృహ నిర్మాణ సంస్థలకు రుణాలివ్వడానికే పరిమితం కాకుండా సామాన్య ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు వ్యక్తిగత గృహ రుణాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), మౌలిక సదుపాయాల రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించేలా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని కోరారు. పెద్ద పరిశ్రమలతో పోలిస్తే ఎంఎస్ఎంఈ రంగం ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తోందని, ఈ రంగానికి రుణాల పెంపు ద్వారా ఆర్థిక కార్యకలాపాలు విస్తరిస్తాయని తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి సేవల రంగం వృద్ధికి కీలకమని, ఈ రంగానికి తగిన స్థాయిలో రుణాలు అందించాలని సూచించారు.??ఎల్‌నినో ప్రభావం కేవలం తెలంగాణకే పరిమితం కాదని, దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేస్తోందన్నారు. రాష్ట్రంలోని 31 జిల్లాల పరిధిలో 365 మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించామని, వీటిలో 111 మండలాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతుల పెట్టుబడులు, ఆదాయాలు దెబ్బతిన్నాయని, ఈ పరిస్థితుల్లో రైతులకు బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి తక్షణ సహకారం అవసరమని పేర్కొన్నారు. విఫలమైన రుతుపవనాల ప్రభావం రైతుకు, బ్యాంకుకు మధ్య ఉన్న సంబంధాన్ని దెబ్బతీయకూడదన్నారు. రైతులకు అందుబాటులో ఉన్న రుణ ఉపశమన చర్యలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు సమన్వయంతో పనిచేసి ఆర్బీఐ మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సూచించారు. గత రుణాల రీషెడ్యూలింగ్‌తో పాటు అర్హులైన రైతులకు కొత్త పంట రుణాలను సకాలంలో అందించాలని కోరారు. చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడిన కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలు, పంటల మార్పిడి, సూక్ష్మ సేద్యం, నిల్వ, ప్రాసెసింగ్, రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు ఆర్థిక సహకారం అందించాలని సూచించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేలా రుణాలు, మార్కెట్ మద్దతు కల్పించాల్సిన బాధ్యత బ్యాంకులపై ఉందన్నారు.కరవు పరిస్థితుల్లో వ్యవసాయంపై మాత్రమే ఆధారపడకుండా రైతు కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు కల్పించేందుకు బ్యాంకులు సహకరించాలని కోరారు.

మేం పెట్టిన ఏడు షరతులకు సరెండర్ అవ్వండి

టెహ్రాన్(జనంసాక్షి):అగ్రరాజ్యం అమెరికాకు ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ మేజర్ జనరల్ మొహ్సెన్ రెజాయీ కీలక హెచ్చరిక చేశారు.పశ్చిమాసియాలో సైనిక చర్యలు ముగిసే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించడంపై ఇరాన్ స్పందించింది. అగ్రరాజ్యానికి టెహ్రాన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. పశ్చిమాసియాలో సంఘర్షణకు తక్షణ ముగింపు పలకడానికి ఇరాన్ విధించిన ఏడు షరతులకు అమెరికా లోబడాలని (సరెండర్ అవ్వాలని) కోరింది. ఈ మేరకు ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ మేజర్ జనరల్ మొహ్సెన్ రెజాయీ ఓ ప్రకటన విడుదల చేశారు.ఇరాన్‌తో యుద్ధం అమెరికా ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసిందని మొహ్సెన్ రెజాయీ ఆరోపించారు. అయినప్పటికీ వాషింగ్టన్ ఒక నిస్సహాయ జూదగాడిలా కొట్టుమిట్టాడుతోందని ఎద్దేవా చేశారు. "అమెరికా ఆటలు సాగనివ్వకండి. ఊహాజనిత చర్చల గురించి తప్పుడు వార్తలను సృష్టించడం ఆపండి. పశ్చిమాసియాలో ఏర్పడిన సరికొత్త వ్యవస్థను తిరస్కరించొద్దు. ఇరాన్ విధించిన ఏడు షరతులకు అమెరికా సరెండర్ అవ్వాల్సిన సమయం ఆసన్నమైంది" అని మొహ్సెన్ రెజాయీ పేర్కొన్నారు.

సైనికపరంగా ఇరాన్‌తో యుద్ధం ముగిసినట్లే : ట్రంప్

ఇరాన్‌కు అణ్వాయుధాలు సమకూరకుండా అడ్డుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం ప్రకటించారు. ఈ విషయంలో ఎలాంటి రాజీపడమని స్పష్టం చేశారు. అయితే సైనికపరంగా చూస్తే ఇరాన్‌తో యుద్ధం దాదాపు ముగిసినట్లేనని వ్యాఖ్యానించారు. ఖతార్ ప్రధాని ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహ్మాన్ బిన్ జాసిమ్

ట్రైనీ డీఎస్పీల వైఫల్యంపై న్యాయ విచారణ జరపాలి

- టీజీపీఎస్సీ గ్రూప్-1 నియామకాలపై అనుమానాలు
- 15 రోజుల్లో సమాధానం ఇవ్వాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్



హైదరాబాద్(జనంసాక్షి) : గ్రూప్–1 ద్వారా ఎంపికైన 112 మంది ట్రైనీ డీఎస్పీల్లో 40 మందికి పైగా పోలీస్ అకాడమీ పరీక్షల్లో విఫలమవడంపై సమగ్ర న్యాయ విచారణ జరపాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఇతర నాయకులతో కలిసి టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పది నెలల శిక్షణ అనంతరం సుమారు 35 శాతం మంది ట్రైనీ డీఎస్పీలు విఫలం కావడం ఎంపిక, మూల్యాంకన ప్రక్రియపై అనుమానాలకు తావిస్తోందన్నారు. అకాడమీ శిక్షణ లోపమా? గ్రూప్–1 ఎంపికలో ప్రతిభకు తగిన ప్రాధాన్యం దక్కలేదా? మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయా? అనే అంశాలను తేల్చాలని కోరారు. సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తి, ఫోరెన్సిక్ గణాంక నిపుణుడితో స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేసి 90 రోజుల్లో నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు. 112 మంది ట్రైనీల మార్కులు, జవాబు పత్రాలు, మూల్యాంకన వివరాలు, బయోమెట్రిక్ రికార్డులు, సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని కోరారు. డీఎస్పీలకే పరిమితం కాకుండా మొత్తం 563 గ్రూప్–1 పోస్టుల ఎంపిక, శిక్షణ ప్రక్రియను పరిశీలించాలని సూచించారు. విచారణకు సంబంధించిన చర్యలపై 15 రోజుల్లో స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గెల్లు శ్రీనివాస్ యాదవ్, తుంగ బాలు, సతీష్ ఉపేంద్ర, కొడంగల్ రవికుమార్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో లోన్ వేధింపులు

- ఆత్మహత్య చేసుకున్న పోలీస్ కానిస్టేబుల్
- అసభ్యకర ఫోటోలను పంపి పోలీస్ కానిస్టేబుల్ వేధించిన ఆన్ లైన్ లోన్ యాప్స్



మహేశ్వరం, నవంబర్ 10(జనంసాక్షి): ఆన్ లైన్ లోన్ యాప్స్ వేదింపులు భరించలేక ఓ యువ కానిస్టేబుల్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రంగారెడ్డి జిల్లా పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హర్షగూడ గ్రామంలో సోమవారం రాత్రి సమయంలో చోటు చేసుకుంది. పహడి షరీఫ్ పోలీసులు,స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మహేశ్వరం మండలం హర్షగూడ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ గా పనిచేసే ముడావత్ శ్రీను(31) ఆన్ లైన్ లోన్ యాప్ ల వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడు.శ్రీను గతంలో ఆన్ లైన్ లోన్ యాప్స్ లో రుణాలు తీసుకున్నాడు.ఆన్ లైన్ లోన్ యాప్స్ నిర్వాహకులు తిరిగి అప్పు చెల్లించాలని శ్రీను ను మానసికంగా వేధించారు. శ్రీను ఫోన్ కు మార్ఫింగ్ చేసిన (అసభ్యకరంగా మార్చిన) ఫోటోలను పంపి భయాందోళనకు గురి చేశారు.మృతిని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఒక పోలీసు ఉద్యోగం చేసే కానిస్టేబుల్ ను డిజిటల్ నేరగాళ్లు బారినపడి ప్రాణాలు కోల్పోవడం వ్యవస్థ వైఫల్యానికి అద్దం పడుతుందాని స్థానికులు పేర్కొన్నారు.ప్రజలు ప్రాణాలను బలిగొంటున్న ఆన్ లైన్ లోన్ యాప్స్ దోపిడీని, వేధింపులను అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేశారు.

ఏసీబీ వలకు మరో అవినీతి అధికారి

- రూ.50 వేల లంచం తీసుకుంటుండగా భైంసా ఇన్‌చార్జి కమిషనర్ సంతోష్ జాదవ్ పట్టివేత



నిర్మల్ బ్యూరో: నవంబ్ర 10, (జనంసాక్షి) : ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి అడ్డుకట్ట పడటం లేదు. ప్రజలకు సేవలందించాల్సిన అధికారులే లంచాల కోసం చేతులు చాచడం ఆందోళన కలిగిస్తోంది. గతంలో ఇదే భైంసా మున్సిపాలిటీలో ఓ కమిషనర్ ఏసీబీ వలకు చిక్కిన ఘటన మరువకముందే, తాజాగా మరో అధికారి లంచం తీసుకుంటూ పట్టుబడటం జిల్లాలో కలకలం రేపుతోంది. భైంసా మున్సిపాలిటీ ఇన్‌చార్జి కమిషనర్, డీఈ సంతోష్ జాదవ్ రూ.50 వేల లంచం తీసుకుంటూ మంగళవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భైంసాకు చెందిన ఓ కాంట్రాక్టర్‌కు సంబంధించిన రూ. 2.60 లక్షల బిల్లు మంజూరు చేసేందుకు రూ.50 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ డీఎస్పీ మధు వెల్లడించారు. బాధిత కాంట్రాక్టర్ ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో నిర్మల్ పట్టణంలోని ఓ హోటల్ వద్ద కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటుండగా సంతోష్ జాదవ్‌ను అధికారులు పట్టుకున్నట్లు తెలిపారు. భైంసా మున్సిపాలిటీలో గతంలో కమిషనర్‌గా పనిచేసిన ప్రభాకర్ సైతం ఏసీబీ వలకు చిక్కి ఉద్యోగం కోల్పోయినట్లు సమాచారం. అప్పట్లో జరిగిన ఘటన నుంచి ఇతర అధికారులు గుణపాఠం నేర్చుకుంటారని భావించినప్పటికీ, మళ్లీ అదే కార్యాలయంలో మరో అధికారి లంచం తీసుకుంటూ పట్టుబడటం చర్చనీయాంశంగా మారింది.

తరోడ గ్రామ యువకుడిని స్వదేశానికి రప్పించండి



- బాధిత కుటుంబంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసిన యాతాళం చిన్నారెడ్డి

నిర్మల్ బ్యూరో, నవంబర్ 10 (జనంసాక్షి): నిర్మల్ జిల్లా ముధోల్ మండలం తరోడా గ్రామానికి చెందిన కన్యబోయి లక్ష్మణ్ తన కుమారుడు సాయి కుమార్‌ను దుబాయ్ నుంచి స్వదేశానికి రప్పించాలని కోరారు. ఈ మేరకు బీజేపీ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాళం చిన్నారెడ్డి నేతృత్వంలో బాధిత కుటుంబ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. దుబాయ్‌లో హోటల్ యాజమాన్యం వేధింపుల కారణంగా తన కుమారుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. మానవతా దృక్పథంతో స్పందించి సాయి కుమార్‌ను త్వరగా స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాళం చిన్నారెడ్డితో పాటు తరోడా మాజీ సర్పంచ్ రవికిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

నకిలీ పత్రాలతో బ్యాంకు రుణం

- రూ. 30 లక్షలు నొక్కేసిన ముఠా గుట్టురట్టు
- ఫేక్ ఐడీలతో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం..
- ఆపై ఐసీఐసీఐ బ్యాంకులో లోన్
- క్రెడిట్ కార్డుతో మరో రూ. 3 లక్షలు స్వాహా
- నిధులను అరెస్టు చేసిన ఇబ్రహీంపట్నం పోలీసులు



రంగారెడ్డి, నవంబర్ 10 (జనం సాక్షి): నకిలీ ఉద్యోగ నియామక పత్రాలు, ఫేక్ గుర్తింపు కార్డులను సృష్టించి బ్యాంకులను బురిడీ కొటిస్తూ రూ. 30 లక్షల రుణం పొందిన మోసపూరిత ముఠా గుట్టును ఇబ్రహీంపట్నం పోలీసులు రట్టు చేశారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో నమోదయిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను మంగళవారం పోలీసులు వెల్లడించారు. దేవరకొండ , మంగళ్ పల్లి కి చెందిన నిందితులు రామావత్ గోపాల్, పులి సురేష్ బాబులు కలిసి గంటల శంకర్ అనే పేరుతో నకిలీ ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఉద్యోగ నియామక పత్రాలు (ఆఫర్ లెటర్లు), జీతపు స్లిప్పులను (పే స్లిప్స్) తయారు చేశారు. ఈ నకిలీ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా పులి సురేష్ బాబు, గంటల శంకర్ పేరుతో బెంగళూరులోని కాప్కో టెక్నాలజీస్ కంపెనీలో సీనియర్ కన్సల్టెంట్‌గా ఉద్యోగం పొందినట్లు చూపించారు.

రూ. 30 లక్షల రుణం..

ఉద్యోగం వచ్చిందనే నకిలీ రికార్డులను ఉపయోగించి, రామావత్ సురేష్ సాయంతో ఐసీఐసీఐ బ్యాంకులో గంటల శంకర్ పేరుతో రూ. 30 లక్షల వ్యక్తిగత రుణం (పర్సనల్ లోన్) మంజూరు చేయించుకున్నారు. ఈ రుణం మంజూరు చేయించినందుకు గాను రామావత్ సురేష్‌కు నిందితులు రూ. 6.70 లక్షలు కమిషన్‌గా చెల్లించగా, మిగిలిన మొత్తాన్ని పరస్పరం పంచుకున్నారు. అంతేకాకుండా అదే పేరుపై పొందిన క్రెడిట్ కార్డుపై ఉన్న రూ. 3 లక్షల పరిమితిని కూడా రామావత్ సురేష్ వాడుకున్నట్లు విచారణలో తేలింది.

కొనసాగుతున్న దర్యాప్తు..

నకిలీ పత్రాల తయారీ, బ్యాంకు మోసంపై ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు వేగవంతం చేశారు. బ్యాంకు రుణాల కోసం నకిలీ ధ్రువీకరణ పత్రాలు సమర్పించడం, ఇతరుల గుర్తింపు వివరాలను దుర్వినియోగం చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారున్నారు. ఆర్థిక ప్రయోజనాల కోసం ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మద్యం సేవించి పాఠశాలకు వచ్చిన హెచ్ఎం సస్పెన్షన్

- సమావేశానికి ముందే వెళ్లిపోయిన మరో హెచ్ఎంపై చర్యలకు కలెక్టర్ ఆదేశాలు



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10(జనంసాక్షి): విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ప్రధానోపాధ్యాయులపై జిల్లా కలెక్టర్ కె.హరిత చర్యలు తీసుకున్నారు. విద్యార్థులకు ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ సస్పెన్షన్ వేటు వేశారు.తిర్యాణి మండలంలోని పీఎం శ్రీ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంబరం శ్రీనివాస్ మద్యం సేవించి పాఠశాలకు వచ్చినట్లు గుర్తించడంతో ఆయనను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కె.హరిత సోమవారం సంతకం చేశారు. ఉపాధ్యాయ వృత్తికి తగిన ప్రవర్తన పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇలాంటి చర్యలు విద్యా వ్యవస్థపై ప్రభావం చూపుతాయని అధికారులు పేర్కొన్నారు. సలుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి విధులకు సంబంధించిన సమావేశం ప్రారంభానికి ముందే వెళ్లిపోవడాన్ని కలెక్టర్ తీవ్రంగా పరిగణించారు. సమావేశానికి హాజరై బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారి ముందుగానే వెళ్లిపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆయనపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేశారు.విద్యా శాఖలో పనిచేసే అధికారులు, ఉపాధ్యాయులు విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేసినట్లు సమాచారం.

హబ్సిగూడలో అగ్నిప్రమాదం

హైదరాబాద్(జనంసాక్షి) : ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హబ్సిగూడ సాయిచిత్ర నగర్ కాలనీలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కాలనీలోని ట్రీట్ నంబర్ 5లో అలంకరణ సామగ్రి నిల్వ ఉంచిన ఓ షెడ్డులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. కాచిగూడలోని బసంత్ కాలనీకి చెందిన ఆదిత్య జైన్ ఈ షెడ్డును అద్దెకు తీసుకుని వినోద కార్యక్రమాలకు సంబంధించిన సామగ్రితో పాటు వివిధ రకాల అలంకరణ వస్తువులను నిల్వ ఉంచారు. ఈ క్రమంలో షెడ్డులో మంటలు చెలరేగడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

నకిలీ వైద్యులపై కఠిన చర్యలు తప్పవు

- మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ నరేష్ కుమార్, కోఆప్ట్ సభ్యులు వెంకటస్వామి



వరంగల్ ఈస్ట్, నవంబర్ 10 (జనం సాక్షి) : నకిలీ వైద్యులపై కఠిన చర్యలు తప్పవని మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ నరేష్ కుమార్, కోఆప్ట్ సభ్యులు వెంకటస్వామి అన్నారు. రాయపర్తి మండలం, కొలనుపల్లి గ్రామంలో అర్హత లేకుండా అల్లోపతి వైద్యం అందిస్తున్నారనే వచ్చిన ఫిర్యాదు మేరకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు తనిఖీలు నిర్వహించారు.ఫిర్యాదు ప్రకారం, మాచర్ల సుధాకర్ అనే వ్యక్తి ఇంటర్మీడియట్‌లో విద్యాభ్యాసం నిలిపివేసి, ఎలాంటి గుర్తింపు పొందిన వైద్య విద్యార్హత లేకుండానే అల్లోపతి వైద్యం చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ తనిఖీలలో పీజీఎంసి సభ్యులు డాక్టర్ నరేష్ కుమార్ మరియు కో-ఆప్ట్ సభ్యులు డాక్టర్ వెంకటస్వామి పాల్గొన్నారు.తనిఖీల సందర్భంగా సంబంధిత కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న వైద్య సేవలకు సంబంధించిన ఆధారాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత లేకుండా అల్లోపతి వైద్యం నిర్వహించడం, అవసరమైన అనుమతులు లేకుండా వైద్య కేంద్రాన్ని నడపడం వంటి ఉల్లంఘనలపై సేకరించిన ఆధారాల ఆధారంగా, తెలంగాణ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 22 ప్రకారం సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేయడానికి చర్యలు చేపడుతోంది. ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న నకిలీ వైద్యం – ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!వైద్య విద్యార్హతలు, సరైన శిక్షణ, వ్యాధి నిర్ధారణ పరిజ్ఞానం లేని వ్యక్తుల వద్ద చికిత్స తీసుకోవడం వల్ల రోగుల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం కలగవచ్చు.ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదు. రాష్ట్రవ్యాప్తంగా నకిలీ వైద్యులు, అనధికార వైద్య కేంద్రాలపై నిరంతర తనిఖీలు నిర్వహిస్తుంది. ప్రజల ఆరోగ్యానికి, ప్రాణాలకు ముప్పు కలిగించే ఇలాంటి అక్రమ వైద్య కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు.ఇకపై నకిలీ వైద్యులకు హెచ్చరిక మాత్రమే కాదు -- చట్టపరమైన చర్యలు తప్పవు! అర్హత లేకుండా అల్లోపతి వైద్యం చేయడం, అనుమతులు లేకుండా వైద్య కేంద్రాలు నిర్వహించడం, విచ్చలవిడిగా స్టెరాయిడ్స్, యాంటీబయాటిక్స్, నొప్పి నివారణ మందులు వినియోగిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు

పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 76 జీవోకు పునరుద్ధరణ

- సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి ఇంటి పట్టాల పంపిణీ
- ఎంపీ గడ్డం వంశీకృష్ణ



బెల్లంపల్లి, నవంబర్ 10, (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తూ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం సమీపంలో రూ.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న డివైడర్ నిర్మాణ పనులకు ఎంపీ, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని 33వ వార్డులో సింగరేణి స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న లబ్ధిదారులకు జీవో 76 ద్వారా మంజూరైన ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న జీవో 76ను కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవతో పునరుద్ధరించారని తెలిపారు. సింగరేణి స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న పేదలకు తిరిగి ఇంటి పట్టాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే పట్టణంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. పట్టణ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూ.45 లక్షలతో డివైడర్ నిర్మాణ పనులను ప్రారంభించామని తెలిపారు. బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి కోసం తన ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ 25 లక్షలు కేటాయించినట్లు ఎంపీ వెల్లడించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రజాప్రతినిధుల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి రమేష్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రత్నం సుకుమారి, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులు..

- భక్తుల సౌకర్యాలే లక్ష్యంగా అభివృద్ధి..
- నూతన ఆలయ నిర్మాణ పనులపై ధర్మకర్తల క్షేత్రస్థాయి పరిశీలన..
- నిర్మాణాల పురోగతిపై ధర్మకర్తల ఆరా..
- నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచనలు..
- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సౌకర్యాల కల్పనపై దృష్టి..





జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి/ కాళేశ్వరం, (జనంసాక్షి): దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించి చేపట్టిన నూతన ఆలయ నిర్మాణ, పునర్నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం కలిగిన ఈ పుణ్యక్షేత్రానికి నిత్యం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆలయ వైభవాన్ని మరింత ఇనుమడింపజేస్తూ, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఆలయ ధర్మకర్తలు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పురోగతిపై సమీక్షించారు.

ఆలయ ధర్మకర్తలు సత్యనారాయణ, సీతయ్య, దొడ్ల అశోక్, కుంభం పద్మ, మంచినీళ్ల దుర్గయ్య నూతన ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న వివిధ విభాగాలను సందర్శించి పనులు ఏ దశలో ఉన్నాయో సంబంధిత అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణాలు, తదుపరి చేపట్టాల్సిన పనుల వివరాలపై ఆరా తీశారు. పనులు వేగవంతంగా కొనసాగుతున్న తీరును పరిశీలిస్తూ, నిర్మాణ ప్రక్రియలో ఎదురవుతున్న అంశాలపై చర్చించారు. ఆలయ అభివృద్ధి పనులు నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని సూచించారు. ఆలయ నిర్మాణం అనేది సాధారణ భవన నిర్మాణం కాదని, క్షేత్ర పవిత్రత, ప్రాశస్త్యానికి అనుగుణంగా ప్రతి నిర్మాణం ఉండాల్సిన అవసరం ఉందని ధర్మకర్తలు పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, తొందరపాటు కారణంగా పనుల నాణ్యత దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉపయోగించే నిర్మాణ సామగ్రి నుంచి పనుల ముగింపు వరకు ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అధికారులకు, సిబ్బందికి తెలిపారు. నిర్మాణాలు దీర్ఘకాలం మన్నికగా ఉండేలా అవసరమైన ప్రమాణాలను పాటించాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఎక్కడైనా లోపాలు గుర్తిస్తే వెంటనే సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాళేశ్వరం క్షేత్రానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఆలయ అభివృద్ధి పనుల్లో భక్తుల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ధర్మకర్తలు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పర్వదినాలు, శివరాత్రి, కార్తీకమాసం వంటి ప్రత్యేక సందర్భాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అలాంటి సమయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం, మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణం అందుబాటులోకి వచ్చేలా నిర్మాణాల రూపకల్పన, పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. తెలంగాణలోనే ప్రత్యేక ఆధ్యాత్మిక గుర్తింపు కలిగిన కాళేశ్వరం క్షేత్రం అభివృద్ధి చెందితే భక్తుల రాకపోకలు మరింత పెరిగే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఆలయ మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ధర్మకర్తలు పేర్కొన్నారు. నూతన ఆలయ నిర్మాణం పూర్తయి అభివృద్ధి పనులు అందుబాటులోకి వస్తే క్షేత్రానికి మరింత వైభవం చేకూరడంతో పాటు భక్తులకు మెరుగైన దర్శన అనుభూతి కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి పనులు కేవలం ప్రారంభానికే పరిమితం కాకుండా పూర్తిస్థాయిలో నాణ్యతతో అందుబాటులోకి వచ్చే వరకు పర్యవేక్షణ కొనసాగించాలని ధర్మకర్తలు సూచించారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తామని తెలిపారు. కాళేశ్వరం క్షేత్ర పవిత్రతను కాపాడుతూ, ఆలయ ప్రాశస్త్యానికి తగిన రీతిలో నిర్మాణాలు పూర్తిచేయడం అందరి బాధ్యతని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు కాళేశ్వరం పుణ్యక్షేత్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ధర్మకర్తలు తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
11 నవంబర్ 2026

పీల్చే గాలి విషమయం చేసి పరమానందంతో మృత్యు హేళ

సంపాదకీయం

జనంసాక్షి

దీపావళి ముగిసింది. పండగ వెలుగులు ఆరిపోయాయి, కానీ దేశరాజధాని ఆకాశాన్ని కమ్మేసిన విషపు పొగ మాత్రం కదలడం లేదు. అక్టోబర్ 9న ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ 483కు చేరింది. పర్యవేక్షణ కేంద్రాల్లో మరో 15 చోట్ల 400 దాటింది. అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలు, సుప్రీంకోర్టు ఆదేశాలు ఏవీ పనిచేయలేదు. ఎందుకు పనిచేస్తాయి? ఆదేశాలను అమలు చేయాల్సిన సమాజమే వాటిని బేఖాతరు చేస్తుంటే కోర్టు తీర్పులైనా, నిషేధాలైనా కాగితాలకే పరిమితమవుతాయి.

ఇది ప్రభుత్వాల వైఫల్యం మాత్రమే కాదు, మన సామూహిక వైఫల్యం. అభివృద్ధి చెందిన దేశాల ప్రజలకు సివిక్స్ సెన్స్ ఉంటుంది, సైంటిఫిక్ టెంపర్ ఉంటుంది. వారు బిలీఫ్ సిస్టం ఉచ్చు నుంచి బయటపడి, దేశ పురోగతికి ఏది అవసరమో అదే చేస్తారు. సెక్యులర్‌గా జీవిస్తారు, మనిషి దైనందిన జీవన విధానం నుంచి మతాన్ని దూరంగా ఉంచుతారు. సమాజం నమ్మకాల చట్రం నుంచి బయటకు రావడం, పర్యావరణాన్ని కాపాడుకోవడం, కాలుష్య రహిత పరిశ్రమలను నెలకొల్పడం రాజనీతి శాస్త్రం చెప్పే దేశాభివృద్ధి చిహ్నాలు. ఈ కొలమానాలతో చూస్తే మనం ఎక్కడ నిలబడి ఉన్నామో అద్దంలో చూసుకున్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది.

సంప్రదాయం పేరుతో టపాసులు పేల్చడం ఆచారమైపోయింది. దేవుడి పేరు చెప్పగానే విజ్ఞానం, విచక్షణ రెండూ పక్కకు తప్పుకుంటాయి. పొగతో నిండిన గాలిలో పిల్లలు దగ్గుతున్నారు, వృద్ధులు ఊపిరి కోసం పోరాడుతున్నారు, ఆస్పత్రుల్లో శ్వాసకోశ రోగుల క్యూలు పెరుగుతున్నాయి. అయినా ఎవరికీ చీమకుట్టినట్టయినా లేదు. తమ పిల్లల ఊపిరితిత్తుల్లోకి తామే విషం నింపుతున్నామనే స్పృహ లేకపోవడం కన్నా పెద్ద విషాదం ఏముంది? ఆనందం ఎంత ఉన్మాదంగా మారిందంటే, శ్వాస తీసుకోవడం కూడా శిక్షగా మారినా వేడుక ఆగడం లేదు.

ఎక్కిన కొమ్మనే నరుక్కున్న కాళిదాసు కథను మనం నవ్వుకుంటూ చెప్పుకుంటాం. కానీ ఆ కాళిదాసు కంటే తెలివితక్కువగా మనం బతుకుతున్నాం. అతను కనీసం తన ఒక్కడి ప్రాణం మీదకే తెచ్చుకున్నాడు. మనం మొత్తం పర్యావరణాన్నే విషంతో నింపి, రాబోయే తరాల భవిష్యత్తునూ నరికేస్తున్నాం. పంటకోతల తర్వాత వ్యర్థాలను తగలబెట్టడం, వాహనాల పొగ, నిర్మాణ ధూళి, కాలుష్యం కక్కే పరిశ్రమలు ఇవన్నీ చాలవన్నట్టు, పండగ పేరుతో విషానికి మరింత ఆజ్యం పోస్తున్నాం.

చట్టాలు చేయడం ఒక్కటే చాలదు. ప్రభుత్వాలు ఆదేశాలు ఇస్తాయి, కోర్టులు హెచ్చరిస్తాయి, కానీ పౌరుల్లో చైతన్యం లేకపోతే ప్రతి ఏటా ఇదే దృశ్యం పునరావృతమవుతుంది. ఇప్పటికైనా నమ్మకాల కన్నా నిజాలకు, ఆచారాల కన్నా ఆరోగ్యానికి, క్షణికానందం కన్నా భావితరాల భవితకు విలువ ఇవ్వడం నేర్చుకోవాలి. లేదంటే రేపటి చరిత్ర మనల్ని ఇలా రాస్తుంది: తమ గాలిని తామే విషం చేసుకుని, పరమానందంతో మృత్యువును హేళన చేసిన తరం అని.

సామ్రాజ్యవాద పతనమే లక్ష్యం.. సోషలిజమే ప్రత్యామ్నాయం!

దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా శ్రమజీవుల ఐక్య పోరాటం అవసరం

ప్రజల ఐక్యతతోనే సమసమాజ నిర్మాణం సాధ్యం



ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద ఆధిపత్యానికి, పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా ప్రతిఘటన బలపడాల్సిన అవసరం ఉందని వ్యాసం పేర్కొంది. సంపదను సృష్టించే కార్మికులు, కర్షకుల శ్రమ ఫలితాలను కొద్దిమంది పెట్టుబడిదారులు అనుభవిస్తున్నారని, ఈ అసమానతలకు వ్యతిరేకంగా శ్రమజీవులు సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉంది...

సామ్రాజ్యవాదం కేవలం ఒక దేశంపై మరో దేశం ఆధిపత్యం చెలాయించడం మాత్రమే కాదని, ప్రపంచ సంపద, సహజ వనరులు, మానవ శ్రమను లాభాపేక్షకు వినియోగించుకునే దోపిడీ వ్యవస్థ అని వివరించింది. మార్కెట్లపై ఆధిపత్యం, ఆర్థిక ఆంక్షలు, సైనిక జోక్యాలు, వాణిజ్య ఒత్తిళ్లు సామ్రాజ్యవాద విధానాల్లో భాగమని పేర్కొంది. యుద్ధాల వల్ల సామాన్య ప్రజలు నిరాశ్రయుల వుతున్నారని, ఆకలి, పేదరికం, అభద్రత పెరుగుతున్నాయి...

ప్రజా సంపదపై కార్పొరేట్ల పెత్తనం

భారత్‌లో ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాల ప్రభావంతో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళ్తున్నాయని విద్య, వైద్యం వ్యాపార వస్తువులుగా మారుతున్నాయి, రైతులకు గిట్టుబాటు ధరలు లభించక, కార్మికులకు ఉద్యోగ భద్రత కొరవడింది నిరుద్యోగం, నిత్యావసరాల ధరల పెరుగుదల సామాన్య కుటుంబాలపై భారంగా మారాయి.. కార్పొరేట్లకు వరాలు ప్రజలకు పన్నుల బారాలతో మోపుతున్నారు... మరోవైపు కొద్దిమంది సంపద పెరుగుతుండగా, కోట్లాది మంది కనీస అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు కుల, మత, ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను అడ్డుకోవాలని, శ్రమజీవుల ఐక్యతను దెబ్బతీస్తున్నారు.

ప్రజా పోరాటాలే చరిత్రకు దిశానిర్దేశం

చరిత్రలో ఏ సామ్రాజ్యమూ శాశ్వతంగా నిలవలేదని, ప్రజా ఉద్యమాలే సమాజంలో మార్పులకు శ్రీకారం చుట్టాయి. రష్యా విప్లవం కార్మికవర్గం అధికారంలోకి రావడం సాధ్యమేనని నిరూపణ అయింది. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు, రైతులు, విద్యార్థులు యువకులు, మహిళలు తమ హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నారు. పాలస్తీనా ప్రజల హక్కుల కోసం అంతర్జాతీయంగా వ్యక్తమవుతున్న సంఘీభావం కూడా ప్రజా చైతన్యానికి నిదర్శనమే కారణం...

విప్లవం అంటే పాలకుల మార్పు మాత్రమే కాదని, సమాజంలోని ఆర్థిక, సామాజిక అసమానతలను తొలగించే వ్యవస్థాగత పరివర్తన . రైతులకు భూమిపై హక్కు, కార్మికులకు శ్రమకు తగిన ప్రతిఫలం, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులో ఉండటమే సమసమాజ లక్ష్యం....

ఐక్య ఉద్యమాలతోనే సమసమాజం

కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు, ప్రజాస్వామిక శక్తులు ఐక్యంగా ముందుకు రావడం మంచి పరిణామం .కుల, మత, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా శ్రమజీవుల ఐక్యతను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. సామ్రాజ్యవాద యుద్ధోన్మాదానికి శాంతి, కార్పొరేట్ దోపిడీకి ప్రజా పోరాటాలు, కుల తత్వానికి అసమానతలకు సామాజిక న్యాయం పరిష్కారం.. ప్రజల ఐక్యత, వర్గ చైతన్యం, సంఘటిత పోరాటాల ద్వారా సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమం, కార్మిక--కర్షక ఐక్యత, ప్రజా విప్లవ చైతన్యం, సోషలిజం వర్ధిల్లాలి. నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి.. నూతన వ్యవసాయక విప్లవం వర్ధిల్లాలి.... ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దే సమయంలో కుల మత ప్రాంతీయ విద్వేషాలు ప్రజల మధ్యన తెచ్చి విభేదాలు సృష్టిస్తున్నారు.. ప్రజలకు రాను రాను ఉద్యోగం ఉపాధి కరువైంది. నేటి సమాజంలో యువతి యువకులు ఉద్యోగం ఉపాధి లేక మద్యం మత్తులో మునిగి తేలుతున్నారు. పాలకవర్గాలు మత్తును నిషేధించకుండా యువకులకు ఉద్యోగాలు ఉపాధి చూపకుండా ఆ ప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతం నుండి వలసలు దినదినంగా పెరిగిపోతున్నాయి. పల్లెలను నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారు. పల్లెల్లో కనీస సదుపాయాలను మెరుగుపరచడంలో పాలకవర్గాలు పూర్తిగా విఫలమైనాయి. వ్యవసాయం పూర్తిగా కార్పొరేట్మరణ గా మారింది.. బియ్యము ధరలు సెంచరీ దాటినాయి. ఎల్ నీ నో పేరు పెట్టి వాటర్ కొరతను సృష్టించి వాటర్ ధరలను ఆమంతరంగా పెంచేసి నారు. త్రాగునీరు కూడు గుడ్డ మానవుడి ప్రాథమిక హక్కులు. ప్రపంచీకరణ యుగంలో ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లింది. ధనవంతుడు మరింత ధనవంతుడైతే. పేదవాడు మరింత పేదవాడుగా మారిపోతున్నాడుశక్తులు విదేశీ స్వదేశీ బహుళ జాతి సమస్యలు గద్దెల్లా వాలి తన్నుకుపోతున్నారు. ఇప్పటికే భారత దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకులు. విద్యార్థులు. రైతులు. కార్మికులు ఆత్మహత్యలు సంఖ్య పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికే తెలంగాణ జిల్లాలలో 231 మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించారు. యుద్ధాల పేరిట నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానికి అందేటట్లుగా పెంచేస్తున్నారు. నగర జీవితం అత్యంత ఖరీదుగా మారిపోయింది. పల్లెల్లో బతుకుతెరువు లేక జనం వలస బాట పడుతున్నారు. వలసలను నివారించలేక పాలకులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ పంటలు వేయవద్దని పాలకులు చెప్పడం వ్యవసాయంపై కుట్రలు జరుగుతున్నాయి నీరు లేవని కుంటి సాకుతో వ్యవసాయాన్ని చేయవద్దని అంటున్నారు. ప్రకృతి వనరులు అన్ని ధ్వంసం అయిపోతున్నాయి. మెట్రో నగరాలలో మురికివాడలో మురికివాడలు గాని మిగిలిపోతున్నాయి. అరకొర వసతులతో తూతూ మంత్రంగా జీవితాలు కొనసాగుతున్నాయి. మురికివాడలో నేరాలు పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తుంది.. పల్లెల నుండి వచ్చిన వలస జనం మురికివాడలోనే అత్యంత దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారు.. రానున్న కాలంలో నీటి కొరత అత్యంత కొట్టచ్చినట్లుగా కనిపిస్తుంది. నీరును బహుళ జాతి సంస్థలు ప్రైవేటీకరణ చేసి వాటిని వ్యాపారంగా మార్చేశారు.. భూమి మీద ఉండే ప్రతి వస్తువు మానవుడికి చెందాల్సిన ప్రాథమిక హక్కు. అమెరికా దేశం ఎక్కడ యుద్ధాలను తలపెట్టిన యుద్ధం పేరిట అధర్మ యుద్ధాలకు దిగుతుంది. యుద్ధాలలో చిన్నారులు అమాయకులు చనిపోతున్నారు. ఆకలి చావులు ఆత్మహత్యలు కూడా జరుగుతున్నాయి. ప్రపంచ దేశాలలో అమెరికా అక్కడ ఉన్నటువంటి ఖనిజ సంపదను తమ గుప్పెట్లో ఉంచుకోవడానికి అమెరికా తహతహలాడుతుంది. మరోవైపు యుద్ధం పేరిట ఆయుధ వ్యాపారానికి తేరలిపోయింది. ఎల్ నీ నో పేరు పెట్టి. యుద్ధాల పేరు చెప్పి. ధరలను ఆమంత్రంగా పెంచడం వల్ల పేద మధ్యతరగతి ప్రజల బతుకులు నాడి సముద్రంలో నావలాగా మారినాయి.. ప్రపంచీకరణ సరళీకరణ నూతన ఆర్థిక విధానాలు .విధానాల వల్ల ప్రజల జీవితాలు అత్యంత దయానియంగా మారినాయి. ప్రైవేటీకరణ సరళీకరణ ప్రపంచీకరణ పేరిట ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు. విదేశీ స్వదేశీ బహుళ జాతి సంస్థలకు కట్టపెట్టేందుకు మన పాలకులు సిద్ధపడుతున్నారు.. ఇప్పటికే మనదేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోయినాయి. సహజ వనరులను వారి దోచుకుంటున్నారు. విద్య వైద్యం పూర్తిగా వ్యాపారం గా మారిపోయింది. దేశ సంపద కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతమైంది. దేశంలో పెరుగుతున్నటువంటి పేదరికం నిరుద్యోగం ఆర్థిక అసమానతలు. విద్యా వైద్యం అత్యంత ఖరీదుగా మారిపోయింది వీటి నుండి దృష్టి మళ్లించేందుకే దళారులు కుల ప్రాంత మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారు. సామ్రాజ్యవాద దేశాలు సంక్షోభాలనులను ఎదుర్కొంటున్నాయి. వాటి సంక్షోభం నుండినుండి బయట పడేందుకు పన్నుల భారాలను మోపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు బలపడుతున్నాయి. ప్రజలు ప్రజాస్వామికవాదులు మేధావులు విద్యార్థులు అందరూ పోరాడుతూనే ఉన్నారు. అమెరికా దేశంలో సోషలిజం కోసం నేటి యువత రోడ్ల మీదకి వచ్చి పోరాడుతున్నారు. సోషలిజం కోసం నినాదాలు ఇస్తున్నారు. యుద్ధాలు వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాలు బలపడుతున్నాయి. వీటిని లెక్కచేయకుండా అమెరికా దేశం యుద్ధాలకు తెగబడుతుంది. యుద్ధాల వల్ల ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా నష్టాలను ఎదుర్కొంటుంది. పకృతి వనరులు పూర్తిగా దెబ్బతింటున్నాయి. ప్రపంచీకరణ సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు ప్రజలు నిరంతరం పోరాడుతూనే ఉన్నారు ప్రపంచ చరిత్రలో ప్రతి మార్పు వెనకాల ప్రజల పోరాటమే ఉన్నది. ప్రజా పోరాటాలే రేపటి నూతన నవ సమాజానికి పునాదులు వేస్తాయి దోపిడీకి అణిచివేతలకు అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రశ్నించే ప్రతి అడుగు సమానత్వం కోసం నూతన నావ సమాజ నిర్మాణానికి బాటలు పడుతున్నాయి... ప్రపంచాన్ని యుద్ధాల నుండి శాంతి వైపు దోపిడి నుండి విముక్తి కల్పించడం. పెట్టుబడిదారు విధానాన్ని వ్యతిరేకించి శ్రామిక శ్రమజీవుల హక్కులను పరిరక్షించాల్సిన అవసరం నేటి మానవ సమాజం పై ఉన్నది.. ప్రజల ఐక్యత ఎంతో అవసరం. కుల మతాల ప్రాంతాల నుండి ప్రజలను చైతన్యం చేయవలసిన అవసరం ఉంది. వర్గ పోరాటాలు వర్ధిల్లాలి... సోషలిస్టు విప్లవం వర్ధిల్లాలి.... ప్రజల ఐక్యత వర్ధిల్లాలి....



దామరపల్లి నర్సింహారెడ్డి
9581358696

ఓరుగల్లు కవి దిగ్గజం కాళోజీ



ప్రజాకవి, సాహితీవేత్త,స్వాతంత్ర్య సమర యోధుడు,ఓరుగల్లు కవితా దిగ్గజం కాళోజీ నారాయణరావు 24 వ వర్ధంతిని ఈరోజు జరుపుకుంటున్నారు. కాళోజి పౌరహక్కుల ఉద్యమాల్లో, తొలి తెలంగాణ ఉద్యమంలో, నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకైన పాత్ర నిర్వహించిన 'పద్మభూషణ్' కాళోజీ నారాయణరావు పూర్తిపేరు రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరావు రాజారాం కాళోజీ. తల్లి రమాబాయమ్మ (కన్నడ), తండ్రి రంగారావు (మహారాష్ట్ర) దంపతులకు 1914 సెప్టెంబర్ 9న కాళోజీ కర్నాటకలోని బీజాపూర్ జిల్లా రట్టహళ్ళిలో జన్మించారు. 1918 నాటికే మడికొండ, హన్మకొండలో వీరి కుటుంబం స్థిరపడింది. స్వేచ్ఛ, సమానత్వం కోసం చివరి దాకా పోరాడిన ప్రజా కలం యోధుడు కాళోజీ.

అహింసావాదిగా, ప్రజాస్వామ్యవాదిగా, పేదల పక్షపాతిగా, అణిచివేత, అసమానతలపై ఎదురొడ్డి పోరాడిన ధీరుడు కాళోజీ.

ప్రజల బాధల్ని "నా గొడవ" (కవితా సంపుటి)లో ప్రతిధ్వనింపజేసారు. అణాకథలు, నా భారతదేశ యాత్ర, జీవనగీత, తుది విజయం, మనది నిజం – పార్థివ న్యాయం – తెలంగాణ ఉద్యమ కవితలు ఆయన రాసిన ప్రముఖ పుస్తకాలు.

తెలుగు,ఉర్దూ, హిందీ, మరాఠీ భాషల్లో కాళోజీ రచనలు చేసారు.

బడి పలుకుల భాష కాదు – పలుకు బడుల భాష కావాలి. ఏ ప్రాంతం వారు ఆ ప్రాంతపు (అమ్మభాష) (మాండలీకంలో) వ్యవహార భాషలోనే రాయాలన్న కాళోజీ ఒక కవితలో ఇలా అన్నారు.

"తెలుగు బిడ్డవురోరి-తెలుగు మాట్లాడుటకు సంకోచపడియెద సంగతేమిటిరా అన్యభాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు సకలించు ఆంధ్రుడా చావ వెందుకురా" అని గర్జించిన కాళోజి.

కాళోజీ విద్యార్థి దశలోనే ఉద్యమాల దారి పట్టాడు. తప్పుని వ్యతిరేకించి, ప్రశ్నించే తత్వం ఆయన సొంతం... నాటి గోల్కొండ పత్రికలో తరచూ కవిత్వం రాసేవాడు.

'రైతే రాజు' అంటూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి కన్నుమూసేదాకా ప్రభుత్వాలపై ధైర్యంగా పోరాటం చేసాడు కాళోజీ.

జయప్రకాశ్ నారాయణ్ మరణం సందర్భంగా "పుట్టుక నీది-చావు నీది-బ్రతుకంతా దేశానిది" అంటూ వారికి నివాళులర్పించారు.

"అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి , అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి.

"అన్యాయాన్నెదిరించినోడు నాకు ఆరాధ్యుడు" అంటాడు.

సమాజ గొడవను తన గొడవగా చేసుకుని "నా గొడవ" పేరుతో అనేక కవితలు రాసి, వాటిని ఎనిమిది సంపుటాలుగా వెలువరించాడు. ప్రాంతీయ దృక్పథం, దేశీయ దృక్పథం, అంతర్జాతీయ దృక్పథం కలిగిన కాళోజి నిజానికి అంతర్జాతీయ కవి. నిరంకుశ రాజ్యాల మీద తన జీవితాంతం కత్తిగట్టి పోరాడినవాడు కాళోజి. అందుకే రాజకీయాలతో, ప్రజా ఉద్యమాలతో మమేకమైన కాళోజీ కవిత్వాన్ని తెలుగు నాట ప్రజలు ఆదరించారు. రజాకార్లపై ఆయన కోపాన్ని పరాకాష్ఠకు చేర్చిన కవిత. "కాటేసి తీరాలె" ఇందులోని కసి తెలంగాణ ప్రజలందరిది.

" మన పిల్లలను చంపి మనల బంధించిన
మానవాధములను మండలాధీశులను
మరచిపోకుండ గురుతుంచుకోవాలె
కసి ఆరిపోకుండ బుసకొట్టుచుండాలె
కాలంబు రాగానె కాటేసి తీరాలె".అని అంటాడు.

1939లో హైదరాబాదులోని న్యాయ కళాశాల నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందాడు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొన్నాడు. ప్రజల భాషలో రాయ బడిన "నా గొడవ" అనే వీరి కవితా సంపుటి 12-1-1953 న తొలిసారి ఆవిష్కరింపబడింది. "ఇదీ నా గొడవ" (1995) అనేది వీరి ఆత్మకథ. కథలు కూడా రాశాడు. "జీవన గీత" (1968) పేరుతో ఖలీల్ జిబ్రాన్ రాసిన "దప్రొఫేట్" ను అనువదించాడు. కాళోజీ 'నాగొడవ' రూపంలో కవిత్వాన్ని నా భావజాల వ్యాప్తికి ఎన్నుకున్న " అని అన్నాడు.

"అన్నపు రాసులు ఒకచోట ఆకలిమంటలు ఒకచోట సంపదలన్ని ఒకచోట గంపెడు బలిగం ఒకచోట "

అన్న ఈసంగతిని ఎంత అల్లగా చెప్తాడంటే

"కమ్మని చకినాలొక చోట గట్టి దవడలు ఇంకొక చోట "

అని తెలంగాణ పోరాటంలో ఆంధ్ర ప్రాంతం వారిని ఉద్దేశించి అన్నారు.

బతుకు తప్పదు బతక్క తప్పదు .. శాస్త్రం తప్పుతుంది . ధర్మం తప్పుతుంది. న్యాయం తప్పుతుంది గాని బతుకు తప్పదు, బ్రతక్క తప్పదు " అన్న కాళోజీ. 'నా గొడవ' కవితా సంపుటిని నేటి తరం తప్పకుండా చదివి తెలుసుకోదగ్గ అపురూప గ్రంధం.

కాళోజీ అహింసావాదిగా, ప్రజాస్వామ్యవాదిగా, పేదల పక్షపాతిగా అణచివేత, అసమాన తలపై పోరాడిన ధీరుడు. కాంగ్రెస్ వాదిగా, పీడిత ప్రజల గొంతుగా, వాడుక భాష ప్రియుడిగా, నిష్కలంక దేశభక్తునిగా, స్వాతంత్ర్య సమరయోధులుగా, ప్రజాకవిగా వెలుగొందిన కాళోజి గొప్ప క్రాంతి దర్శి, తెలంగాణ వైతాళికుడు.

1958 నుండి 60 వరకు శాసనమండలి సభ్యునిగా బాధ్యతలు నిర్వహించాడు. 1992లో పద్మభూషణ్ తో భారత ప్రభుత్వం సత్కరించింది. కాకతీయ విశ్వవిద్యాలయం 1992లో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది.

పౌర హక్కుల ఉద్యమాలలో పాల్గొన్నాడు. అన్యాయాలకు, అక్రమాలకు వ్యతిరేకంగా జీవితాంతం గొంతెత్తి నినదించారు.

కాళోజి 2002 నవంబర్ 13వ తేదీన మరణించారు. తన భౌతిక కాయాన్ని కాకతీయ మెడికల్ కాలేజీకి వరంగల్ వైద్య విద్యార్థుల పరిశోధనల కొరకు దానం చేసిన ప్రాతఃస్మరణీయుడు.

కాళోజి స్మృత్యర్థం తెలంగాణ ప్రభుత్వం వరంగల్లో కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం గత ప్రభుత్వ హయాంలో నెలకొల్పారు. కాళోజి గౌరవార్థం ఆయన జన్మదినాన్ని సెప్టెంబర్ 9న గత కెసిఆర్ ప్రభుత్వం నుండి తెలంగాణ భాషా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ,

రాష్ట్రస్థాయి లో వీరి పేరు మీద "కాళోజీ పురస్కారం" ప్రకటిస్తున్నది. కాళోజి నారాయణరావు స్మృత్యర్థం హనుమకొండలో గత ప్రభుత్వంలో శంకుస్థాపన చేయబడిన అన్ని హంగులతో కూడిన కళాభవనంలికాళోజి కళా ప్రాంగణములి లిహైదరాబాదులోని రవీంద్ర భారతికి ధీటుగాలి 2025 లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారు.

కాళోజీ! వర్ధంతి సందర్భంగా వారికి అక్షర నివాళులు!

నీతి, నిజాయితీగా ఉంటూ, నిక్కచ్చిగా, ధైర్యంగా ఉంటూ నిరాడంబర జీవితాన్ని గడిపిన కాళోజి ఈతరం యువతకు ఆదర్శం. కాళోజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజంలో ఉన్న అవినీతి, అక్రమాలను, అన్యాయాలను ఎదిరించి నప్పుడే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి.



కందుకూరి దేవదాసు.
స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్
తెలంగాణ హన్మకొండ ఎన్.టి.ఓ. జనరల్
సెక్రెటరీ
సెల్ నంబర్. 9949937745

బిస్మిల్లాఖాన్ ఇల్లు కూల్చివేత.. సాంస్కృతిక వారసత్వానికి అవమానం!



భారతీయ సంగీత ప్రపంచంలో షెహనాయికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన మహోన్నత కళాకారుడు, భారతరత్న ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ పేరు వినగానే ప్రతి భారతీయుడి మనసులో మధురమైన సంగీత స్వరాలు ప్రతిధ్వనిస్తాయి. మతాలకతీతంగా సంగీతాన్ని ఆరాధించిన ఆయన జీవితం భారత దేశంలోని భిన్నత్వంలో ఏకత్వానికి నిలువెత్తు నిదర్శనం. అటువంటి మహానుభావుడు తన జీవితంలో ఎక్కువకాలం గడిపిన వారణాసిలోని పూర్వీకుల ఇంటిలో కొంతభాగం తాజాగా కూల్చివేయడం తీవ్ర చర్చకు దారితీసింది. ఈ ఘటనపై ప్రముఖుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు కుటుంబ ఆస్తి హక్కులు, మరోవైపు జాతీయ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ అనే రెండు అంశాలు ఈ వివాదంలో ఎదురెదురుగా నిలిచాయి. ఒక గొప్ప కళాకారుడికి భారతరత్న పురస్కారం అందించి గౌరవించిన దేశం, ఆయన జీవించిన ఇంటిని కూడా కాపాడుకోలేని పరిస్థితి రావడం మన సాంస్కృతిక విధానాల వైఫల్యాన్ని ప్రశ్నిస్తోంది.

1916 మార్చి 21న బీహార్‌లోని దుమ్రావ్‌లో సంగీత కుటుంబంలో జన్మించిన బిస్మిల్లాఖాన్ ఆరేళ్ల వయసులో వారణాసికి వచ్చారు. మేనమామ అలీ బక్ష్ వద్ద షెహనాయి వాయిద్యంలో శిక్షణ పొందారు. అప్పటివరకు ప్రధానంగా శుభకార్యాలు, వివాహాలు, ఆలయ ఉత్సవాలకే పరిమితమైన షెహనాయిని హిందుస్థానీ శాస్త్రీయ సంగీత వేదికలపై గౌరవప్రదమైన స్థానానికి చేర్చడంలో ఆయన కృషి అసాధారణమైనది. 1937లో కలకత్తాలో జరిగిన అఖిల భారత సంగీత సమ్మేళనంలో ఆయన ప్రదర్శన దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చింది. 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య భారతదేశ తొలి వేడుకల సందర్భంగా ఎర్రకోటపై నుంచి ఆయన పలికించిన షెహనాయి స్వరాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. 1950లో తొలి గణతంత్ర దినోత్సవం సందర్భంగా కూడా ఆయన ప్రదర్శన ఇచ్చారు.

పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ పురస్కారాలతో పాటు 2001లో దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను అందుకున్నారు. దేశవిదేశాల్లో అనేక సంగీత ప్రదర్శనలు ఇచ్చి భారతీయ శాస్త్రీయ సంగీత కీర్తిని ప్రపంచానికి చాటారు. అయితే ఆయన గొప్పతనం పురస్కారాల్లోనో, ప్రదర్శనల్లోనో మాత్రమే లేదు. మతం, కులం, ప్రాంతం అనే గోడలకు అతీతంగా మనిషిని, సంగీతాన్ని ప్రేమించిన విశాల హృదయం ఆయనది. వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయంతో ఆయనకు ఉన్న సంగీత సంబంధం, గంగానదిపై ఆయనకున్న అపారమైన అభిమానం భారతీయ సమ్మిళిత సంస్కృతికి ప్రతీకలుగా నిలిచాయి. అమెరికాలో స్థిరపడే అవకాశం వచ్చినప్పటికీ గంగానదిని, వారణాసిని వదిలి వెళ్లడానికి ఆయన ఇష్టపడలేదని ప్రసిద్ధి. 2006 ఆగస్టు 21న ఆయన కన్నుమూశారు. ఆయన మరణంతో షెహనాయి ప్రపంచం ఒక మహా శిఖరాన్ని కోల్పోయింది.

ఇప్పుడు వివాదానికి కారణమైన ఆయన వారణాసిలోని హడ్డా సరాయ్ ప్రాంతంలోని పూర్వీకుల ఇల్లు దాదాపు తొమ్మిది దశాబ్దాల చరిత్ర కలిగినది. అది కేవలం నివాస భవనం కాదు. ఆయన సంగీత సాధన చేసిన గది, ఉపయోగించిన షెహనాయిలు, పురస్కారాలు, జ్ఞాపకాలు ముడిపడిన ప్రదేశం. ఈ ఇంటి పరిరక్షణపై వివాదాలు కొత్తవి కావు. 2014లోనే ఆయన షెహనాయి ఒకటి కనిపించకుండా పోవడం, కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి వివాదాలు తలెత్తడం వంటి పరిణామాలు వెలుగులోకి వచ్చాయి. 2020 ఆగస్టులో ఆయన సాధన చేసిన పై అంతస్తు గదిలో కొంతభాగాన్ని వాణిజ్య సముదాయం నిర్మించాలనే ఉద్దేశంతో కూల్చివేయడంతో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అప్పట్లో వారణాసి అభివృద్ధి సంస్థ జోక్యం చేసుకుని కూల్చివేత పనులను నిలిపివేసింది. ఆయన కుటుంబ సభ్యులు, ముఖ్యంగా చిన్న కుమారుడు నాజిమ్ హుస్సేన్, దత్తపుత్రిక, గాయని సోమా ఘోష్ ఈ వారసత్వాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రముఖ షెహనాయి విద్వాంసుడు హరిప్రసాద్ చౌరాసియా ఆ ఇంటిని ఒక పుణ్యస్థలంగా చూడాలని అభిప్రాయపడ్డారు. మరో ప్రముఖ సంగీత విద్వాంసుడు పండిట్ రాజన్ మిశ్రా ఆ ఇంటిని మ్యూజియంగా మార్చి పరిరక్షించాలని సూచించారు. కళాకారుల ఆందోళన వెనుక ఉన్నది కేవలం ఒక పాత భవనంపై మమకారం కాదు; ఒక జాతీయ కళా వారసత్వం కనుమరుగవుతుందనే ఆవేదన. తాజా పరిణామాల్లోనూ కుటుంబ ఆస్తి వివాదం ప్రధానంగా కనిపిస్తోంది. నవంబర్ 2026లో వెలుగులోకి వచ్చిన సమాచారం ప్రకారం, సుమారు

డిసెంబర్ 15 నుంచి ఆశాల నిరవధిక సమ్మె

- రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలి
- పీఎఫ్, ఈఎస్ఐతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలి
- ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఆశా వర్కర్ల వినతి



కాప్రా, నవంబర్ 10 (జనంసాక్షి): ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఎం.రేవతి కళ్యాణి డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే 2026 డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతామని ప్రకటించారు. ఈ మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి సమస్యలను వివరించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.

జిల్లావ్యాప్తంగా సుమారు 1,200 మంది ఆశా వర్కర్లు 20 ఏళ్లుగా ప్రజారోగ్య సేవలందిస్తున్నారని తెలిపారు. గర్భిణులకు వైద్య సేవలు, ఆసుపత్రుల్లో ప్రసవాలు, తల్లిబిడ్డల ఆరోగ్య పరిరక్షణ, టీకాల కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణతోపాటు డెంగ్యూ, మలేరియా, కరోనా వంటి అంటువ్యాధుల నివారణలో కీలకంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆశాల సమస్యలను పరిష్కరిస్తామని, వేతనాలు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. 2024 ఫిబ్రవరి 9, జూలై 30, డిసెంబర్ 10 తేదీల్లో కోఠిలోని కమిషనర్ కార్యాలయం వద్ద జరిగిన ఆందోళనల సందర్భంగా రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం, ఇతర సౌకర్యాలపై ఉన్నతాధికారులు హామీ ఇచ్చినా అమలు కాలేదని విమర్శించారు.

ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రూ.50 లక్షల బీమా, అంత్యక్రియల ఖర్చులకు రూ.50 వేలు, పదవీ విరమణ ప్రయోజనాల కింద రూ.5 లక్షలు చెల్లించాలని కోరారు. పారితోషికంలో సగాన్ని పెన్షన్‌గా నిర్ణయించాలని, ఆదివారాలు, పండుగలతోపాటు ఏడాదికి 20 రోజుల సాధారణ సెలవులు, ఆరు నెలల వేతనంతో కూడిన వైద్య సెలవులు, ప్రసూతి సెలవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఏఎన్ఎం, జీఎన్ఎం శిక్షణ పొందిన వారికి పదోన్నతులు కల్పించాలని, లక్ష్యాల పేరుతో అదనపు పనులు, కఫం నమూనాల దబ్బాలు మోసే బాధ్యతలను తొలగించాలని కోరారు. రెండో పీఆర్సీలో కనీస వేతనం రూ.30 వేలు నిర్ణయించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన రెండు డీఏలను ఆశాలకూ వర్తింపజేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమ్మెకు దారితీసే పరిస్థితులను నివారించాలని, ఆశా వర్కర్లంతా ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి కే.ఉన్నికృష్ణన్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు లత, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ పరిధిలో 63 మంది ఉద్యోగులకు పదోన్నతులు

పదోన్నతి పొందిన వారిలో తొమ్మిది మంది మహిళా ఉద్యోగులు

కరీంనగర్ టౌన్, నవంబర్ 10, (జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ రీజియన్ పరిధిలో పనిచేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లకు పదోన్నతులు కల్పించారు. అసిస్టెంట్ డిపో క్లర్క్ (ఏడీసీ)లుగా మొత్తం 63 మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ సంస్థ నిర్ణయం తీసుకుంది. వీరిలో తొమ్మిది మంది మహిళా ఉద్యోగులు ఉన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్. భూపతిరెడ్డి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్) పి. మల్లేశం, పర్సనల్ ఆఫీసర్ ఎం. సంపత్ కుమార్ నూతనంగా పదోన్నతులు పొందిన ఉద్యోగులను అభినందించారు. ఉద్యోగులు మరింత బాధ్యతతో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



మహిళలు, చిన్నారులకు భరోసా కల్పించడమే లక్ష్యం

- సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో భరోసా కేంద్రం ప్రారంభం
- బాధితులకు ఒకే చోట కౌన్సెలింగ్, వైద్య, న్యాయ సహాయం
- దేశానికే ఆదర్శంగా భరోసా కేంద్రాలు: డీజీపీ సీవీ ఆనంద్
- ప్రత్యేక నిపుణులతో బాధితులకు మానసిక ధైర్యం

శేరిలింగంపల్లి, నవంబర్ 10 (జనంసాక్షి): మహిళలు, చిన్నారుల రక్షణకు మరింత భరోసా కల్పించే లక్ష్యంతో గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ అరికెపూడి గాంధీ మంగళవారం ప్రారంభించారు. రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ రమేష్, జీహెచ్ఎంసీ కమిషనర్ జి.సృజనతో కలిసి ఆయన ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల రక్షణకు భరోసా కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతోపాటు బాధితులకు న్యాయం అందించడంలో పోలీసుల సేవలు కీలకమన్నారు. ముఖ్యంగా మైనర్ బాలికలు సాధారణ పోలీస్‌స్టేషన్లు, బహిరంగ కోర్టు ప్రాంగణాలకు వెళ్లినప్పుడు భయంతో తమ సమస్యలను చెప్పుకోలేకపోతారని, అలాంటి వారికి ప్రత్యేక నిపుణుల ద్వారా కౌన్సెలింగ్, వైద్య పరీక్షలు, న్యాయ సహాయం ఒకే చోట అందించడం వల్ల మానసిక ధైర్యం కలుగుతుందని పేర్కొన్నారు.

ఉరి కేసులో పోలీసుల అత్యుత్సాహం!

- మృతుడి ఇంటి గదిలో వృద్ధుడిని బంధించి దాడి?
- గోడకేసి కొట్టి చిత్రహింసలు పెట్టారంటూ బాధితుడి ఆవేదన



మర్రిగూడ/గట్టుప్పల, నవంబర్ 10(జనం సాక్షి) : నల్లగొండ జిల్లా గట్టుప్పల మండలం అంతంపేట గ్రామంలో ఉరి వేసుకుని మృతి చెందిన వ్యక్తి కేసులో నర్ర యాదగిరి (60)పై పోలీసులు దాడి చేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం ఉదయం పల్లపు వెంకటయ్య (55) ఇంటి వరండాలో ఉరి వేసుకుని మృతి చెందాడు. గ్రామస్తుల సమక్షంలో కుల పెద్ద నర్ర యాదగిరి, మరికొందరు కలిసి మృతదేహాన్ని కిందకు దించారు. ఈ క్రమంలో తనను మృతుడి ఇంటిలోని ఒక గదిలో బంధించి సుమారు రెండు గంటలపాటు తీవ్రంగా కొట్టారని యాదగిరి ఆరోపించాడు. గోడకేసి కొట్టి, చేతులు విడిచి ఎముకలు విరిగేలా హింసించారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి కుటుంబ సభ్యులు కానీ, గ్రామస్తులు కానీ తనపై ఎలాంటి అనుమానాలు వ్యక్తం చేయలేదని పేర్కొన్నాడు.

తనకు ఘటనతో సంబంధం లేకున్నా పోలీసులు ఎందుకు కొట్టారని బాధితుడు ప్రశ్నిస్తున్నాడు. గట్టుప్పల ఎస్సై సంపత్ కుమార్ తీరుపై ఆరోపణలు చేస్తూ తనపై మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు. విచారణ పేరుతో వృద్ధుడిని గదిలో బంధించి దాడి చేయడం ఏమిటని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులపై వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి బాధితుడికి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ ఘటనపై గట్టుప్పల ఎస్సై సంపత్ కుమార్ ని వివరణ కోరగా, మృతుడి ఇంటి వద్దనే కొంతమందిని విచారించామని తెలిపారు. ఎవరినీ కొట్టలేదని, బలవంతం చేయలేదని స్పష్టం చేశారు. కేసు దర్యాప్తు లో భాగంగా ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకోవడానికి కొంతమందిని విచారించామని తెలిపారు.

ఉప్పల్, రామంతాపూర్ అభివృద్ధికి రూ.3.89 కోట్లు

- కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు
- సీసీ రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం
- ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపడతాం
- నిధుల మంజూరు పత్రాలు అందజేసిన పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్, నవంబర్ 10 (జనంసాక్షి): ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీని సమగ్రంగా అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఉప్పల్, రామంతాపూర్ డివిజన్ల పరిధిలో పలు అభివృద్ధి పనులకు రూ.3.89 కోట్ల నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. మంగళవారం ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తోందన్నారు. అభివృద్ధి పనులు హామీలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు కనిపించేలా చేపట్టడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. స్థానికుల సూచనలు, సలహాల మేరకు పెండింగ్ పనులను పూర్తి చేయడంతోపాటు కొత్త పనులకు నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంజూరైన నిధులతో ఉప్పల్ 28వ వార్డు పరిధిలోని రామంతాపూర్ శ్రీరామనగర్ కాలనీలో రెండు ప్రాంతాల్లో రూ.18 లక్షలతో, శ్రీ సాయి కాలనీలో 4, 5, 6వ రోడ్లలో రూ.58 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించనున్నారు. లక్ష్మీనారాయణ కాలనీలో దెబ్బతిన్న సీసీ రోడ్ల పునర్నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయించారు. రామంతాపూర్ 26వ వార్డు గాంధీనగర్‌లో రూ.65 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మించనున్నారు. శాంతినగర్‌లో మనస్వి మెడికల్ హాల్ నుంచి ఆరో వీధి వరకు రూ.1.98 లక్షలతో బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టనున్నారు.



కార్యక్రమంలో కందికంటి అశోక్‌గౌడ్, సందీప్, రఫీక్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, గాంధీనగర్ కాలనీ అధ్యక్షుడు లఘుసాని శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి వడ్ల సిద్ధిరాములు, కోశాధికారి బిక్షపతి, ఉపాధ్యక్షులు అజీజ్‌ఖాన్, నరసింహగౌడ్, నరేష్, లింగం యాదవ్, జహంగీర్ భాయ్, శాంతినగర్ కాలనీ అధ్యక్షుడు రాజుతోపాటు పలువురు కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి చేయూత

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు నవంబర్ 10(జనంసాక్షి): జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు చేయూత నందిస్తూ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తన బాధ్యతను చాటుకున్నారు. మంగళవారం వికారాబాద్ పట్టణంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వికారాబాద్ జిల్లా తృతీయ మహాసభకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిలతో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎంఆర్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయం. జర్నలిస్టుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. అనంతరం జర్నలిస్టుల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ, తన సొంత డబ్బులతో 300 మంది జర్నలిస్టులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డిలతో కలిసి లగేజ్ టూర్ బ్యాగులను బహుమతిగా అందజేశారు.

రామగుండంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

ప్రజలు సహకరించాలి : గుర్రం శ్రీనివాస్ గౌడ్



గోదావరిఖని, జనంసాక్షి : జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పిఎల్ఎఫ్ఎస్-2026)లో భాగంగా రామగుండం పట్టణంలో సర్వే నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీని కలిసి సర్వే కరపత్రాలను అందజేసి, సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు. దేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలపై విశ్వసనీయ గణాంకాల సేకరణే ఈ సర్వే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఎంపిక చేసిన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెలా సందర్శించి, మొబైల్ ట్యాబ్ ద్వారా వివరాలు సేకరిస్తామని తెలిపారు. సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు సర్వే సిబ్బందికి సరైన సమాచారం అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నేలకంటి రాము, వార్డు అధికారి సాయి కృష్ణ,, మెప్మా సిబ్బంది ఆర్పీలు ఆవు నూరి స్వరూప, సూర్య కుమారి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



అర్హులైన ఓటర్లు ఈ నెల 21లోగా ఫారాలు సమర్పించాలి

- ముసాయిదా జాబితాలో పేరు లేనివారికి మరో అవకాశం
- తుది ఓటర్ల జాబితాలో చోటు కల్పించేందుకు చర్యలు
- విక్టర్, అదనపు జిల్లా ఎన్నికల అధికారి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (జనంసాక్షి): ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు తుది జాబితాలో చోటు కల్పించేందుకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని అదనపు జిల్లా ఎన్నికల అధికారి వి.విక్టర్ తెలిపారు. అర్హులు ఈ నెల 21వ తేదీలోగా ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారాలు జారీ చేసినప్పటికీ గైర్హాజరు కావడం, నివాసం మారడం తదితర కారణాలతో ముసాయిదా జాబితాలో పేర్లు నమోదు కాని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ఓటర్లు సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏఈఆర్ఓలు), ఎన్నికల నమోదు అధికారులను (ఈఆర్ఓలు) సంప్రదించి నిర్దేశిత విధానంలో ఫారాలు సమర్పించాలని సూచించారు.

రైతులకు గిట్టుబాటు ధరకే కొనుగోలు కేంద్రాలు


- కోరెం సింగిల్ విండో చైర్మన్ మమత రమణారెడ్డి
- దుండ్రపల్లి, మల్కాపూర్, కోరెంలో ధాన్యం సేకరణ కేంద్రాల ప్రారంభం



బోయినపల్లి, నవంబర్ 10 (జనం సాక్షి) : రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వారి సంక్షేమమే ధ్యేయంగా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కోరెం సింగిల్ విండో చైర్మన్ వన్నెల మమత రమణారెడ్డి పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోరెం సొసైటీ పరిధిలోని దుండ్రపల్లి, మల్కాపూర్, కోరెం గ్రామాల్లో మంగళ వారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సమావేశాల్లో మమత రమణారెడ్డి మాట్లాడుతూ... రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలనే వినియోగించుకోవాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల శ్రేయస్సు కోసమే పనిచేస్తోందన్నారు. ఈ సీజన్‌లో వరి ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తూ, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మనబోయిన సువిన్ యాదవ్, సర్పంచులు జంగం అంజయ్య, మడ్లపల్లి తులసి గంగయ్య, జంపక మాధవి ఆనంద్, ఉప సర్పంచులు ఎర్రగడ్డం సామిరెడ్డి, గంగారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు ముడుపు మల్లారెడ్డి, ఒగ్గు లచ్చయ్య, సాయిళ్ళ రమేష్, కోరిపు శంకరయ్య, మర్లపల్లి సతీష్, పెద్ది అంజయ్య, ఉమెంతుల లత, జంగం పల్లవి, గోగురి అనంతరెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, ధనుంజయ్, వెంకటేష్, ఎండీ బాబు, నాగుల వంశీ, అమరిశెట్టి భూమిరెడ్డి, జయంత్, సీతవోలు దిలీప్, బాలరాజు, సిబ్బంది అనిల్, పవన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.





జనవరిలో అందుబాటులోకి అల్వాల్ టిమ్స్

- న్యూరాలజీ చికిత్సలకు రాష్ట్రస్థాయి కేంద్రంగా అభివృద్ధి
- వైద్య కళాశాలలో 250, నర్సింగ్ కళాశాలలో 240 సీట్లు
- అదనపు నిధులు, అనుమతులకు ప్రభుత్వం సిద్ధం
- నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి దామోదర, ఎమ్మెల్యే శ్రీగణేష్

అల్వాల్, నవంబరు 10 (జనంసాక్షి): అల్వాల్‌లో నిర్మాణంలో ఉన్న తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (టిమ్స్) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 2027 జనవరి నుంచి వైద్య సేవలు ప్రారంభించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. మంగళవారం వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్. చోంగ్తూ, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో కలిసి ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఇంజినీరింగ్, వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు.

మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

నిర్మాణంలో ఉన్న మౌలిక వసతుల లోటుపాట్లను సరిదిద్ది, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వైద్య కళాశాలలో ఏటా 50 చొప్పున ఐదేళ్లలో 250 మందికి, నర్సింగ్ కళాశాలలో ఏటా 60 చొప్పున నాలుగేళ్లలో 240 మందికి శిక్షణ అందించనున్నట్లు వివరించారు. విద్యార్థుల కోసం వసతి గృహాలు, పరిపాలనా భవనం, తరగతి గదులు, సమావేశ మందిరాలు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.

నరాల చికిత్సలకు రాష్ట్రస్థాయి కేంద్రం

రాష్ట్రంలో నరాల సంబంధిత వ్యాధులకు చికిత్స అందించే ప్రధాన కేంద్రంగా అల్వాల్ టిమ్స్‌ను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. గుండె సంబంధిత చికిత్సలకు నిమ్స్, సనత్‌నగర్ ఆసుపత్రులను ప్రధాన కేంద్రాలుగా తీర్చిదిద్దే ప్రణాళిక ఉందన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో సాధారణ, ప్రత్యేక వైద్య విభాగాల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు.

నాలుగు ఆసుపత్రులకు అదనపు నిధులు

అల్వాల్, సనత్‌నగర్, ఎల్బీనగర్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మార్పులు, చేర్పులతో పాటు అదనపు నిధులు, అనుమతులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఉత్తర హైదరాబాద్ ప్రజలకు మెరుగైన వైద్యం

టిమ్స్ అందుబాటులోకి వస్తే ఉత్తర హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు చేరువవుతాయని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం, అత్యవసర చికిత్సలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

భూవివాదంపై ఆరా

- దండుమైలారంలో జేసీ కిరణ్మయి పర్యటన
- 4.20 ఎకరాల భూములపై క్షేత్రస్థాయి విచారణ
- 1954 నాటి రికార్డులను పరిశీలించాలి
- 2021 పత్రాలను 1991 నాటివిగా చూపినట్లు ఆరోపణలు



రంగారెడ్డి, నవంబర్ 10 (జనం సాక్షి): ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామంలో 4.20 ఎకరాల భూముల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ భూముల రికార్డులపై వస్తున్న వరుస ఆరోపణల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు కదిలారు. గత కొంత కాలంగా ఆందోళనలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆ సందర్భంగా అధికారులు క్షేత్రస్థాయి పరిశ్రమల ఏసి రిపోర్ట్ అందజేస్తామని హామీ ఇచ్చారు. నెలలు గడుస్తున్నా హామీ నెరవేరకపోవడంతో మత వారం రోజుల క్రితం మళ్లీ జిల్లా కలెక్టర్ రెడ్డి కార్యాలయం ఎదుట గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, డీపీవో సురేష్ మోహన్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. సదరు వివాదాస్పద భూములను పరిశీలించారు. పాత రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి, భూముల అసలు హక్కులు, సరిహద్దులపై పూర్తి స్థాయి స్పష్టత తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

పాత రికార్డులను పరిశీలించాలి : అదనపు కలెక్టర్ కిరణ్మయి

గ్రామాన్ని సంపత్సర అధికారులతో సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. 1954 నాటి పహణీ, పైసల్ పట్టీ రికార్డులను తక్షణమే పరిశీలించాలని అధికారులకు సూచించారు. డాక్యుమెంట్ నంబర్ 585/1973ను నిర్ధారించడంతో పాటు, దానికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్లను సమగ్రంగా తనిఖీ చేయాలని ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ సునీత రెడ్డిలను ఆదేశించారు. సర్వేయర్ పాండురంగారెడ్డితో సమగ్ర విచారణ జరిపించి, గ్రామకంఠం భూముల అసలు హద్దులను తక్షణమే తేల్చాలని స్పష్టం చేశారు.

రికార్డుల ట్యాంపరింగ్ జరిగిందా..

ఈ భూముల వ్యవహారంలో రికార్డుల ట్యాంపరింగ్ జరిగిందంటూ గ్రామస్థులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. 2021లో రూపొందించిన కొన్ని పత్రాలను 1991లోనే తయారైనట్లుగా సృష్టించేందుకు ప్రయత్నించారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఇందుకోసం భూ ఆక్రమణదారుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న తాడూరి జనార్దన్ రెడ్డి, అప్పటి పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, గ్రామానికి చెందిన కారోబార్‌పై ఒత్తిడి తెచ్చారని ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? రికార్డుల్లో మార్పులు జరిగాయా? లేక పత్రాల ప్రామాణికత ఏంటన్నది అధికారుల నివేదికలోనే తేలాల్సి ఉంది.

తేలనున్న అసలు హక్కుదారులు..

1954 నాటి రెవెన్యూ రికార్డుల నుంచి 1973 డాక్యుమెంట్, దాని లింక్ పత్రాలు, తదుపరి నమోదైన వివరాల వరకు అన్నింటినీ సరిపోల్చితేనే భూముల అసలు హక్కుదారులపై స్పష్టత వస్తుంది. ఉన్నతాధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతున్న ఈ విచారణతో దండుమైలారం గ్రామకంఠం భూముల వివాదానికి తెరపడుతుందో లేదో చూడాలి. అధికారుల సమగ్ర విచారణ నివేదిక కోసం గ్రామస్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
11 నవంబర్ 2026

కొడంగల్‌కు వరాలు..సంగారెడ్డికి మొండిచేయి

- **కోహిర్ మండలంలోనూ సమస్యల పరంపర!**
- **రోడ్లు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్య రంగాలకు నిధులెప్పుడు..?**



కోహిర్, నవంబర్ 9 (జనం సాక్షి) : ఒకవైపు ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కొడంగల్ అభివృద్ధికి వేల కోట్ల రూపాయలతో భారీ ప్రణాళికలు సిద్ధమవుతుంటే.. మరోవైపు పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన సంగారెడ్డి జిల్లా అభివృద్ధి విషయంలో ఆశించిన స్థాయిలో ముందుకు సాగుతోందా..? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. కొడంగల్ నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం భారీ ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతుండటం అభినందనీయమే అయినప్పటికీ, రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు కూడా అదే స్థాయిలో అభివృద్ధి అవకాశాలు కల్పించాలనే డిమాండ్ వినిపిస్తోంది. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలు ఇంకా ప్రజలను వెంటాడుతున్నాయి. అభివృద్ధి హామీలు, ప్రకటనలు, శంకుస్థాపనలు కనిపిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రజల జీవితాల్లో మార్పు ఎప్పుడు వస్తుందన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

కొడంగల్‌పై ప్రత్యేక దృష్టి.. వేల కోట్ల ప్రణాళికలు

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతోంది. 2024 ఫిబ్రవరిలోనే రూ.4,369 కోట్లకు పైగా అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టగా, తాజాగా నవంబర్ 7 నుంచి 9 వరకు మూడు రోజుల పర్యటనలో మరో రూ.9,053.48 కోట్ల అంచనా వ్యయంతో 13 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టే కార్యక్రమాన్ని ప్రకటించింది. ఈ భారీ ప్రణాళికలో రూ.5,060 కోట్లతో రేడియల్ రోడ్డు-2, రూ.1,410 కోట్లతో 223 కొత్త, అసంపూర్తి బీటీ రోడ్ల పనులు, రూ.2,100 కోట్లతో ఎత్తిపోతల పథకం రెండో దశ, రూ.123 కోట్లతో వ్యవసాయ కళాశాల, రూ.118.80 కోట్లతో పది తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు వంటి కీలక ప్రాజెక్టులు ఉన్నాయి. వీటితో పాటు ఆధునిక బస్టాండ్లు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, పారిశ్రామిక ప్రాజెక్టులకు ప్రణాళికలు రూపొందించారు. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చితే కొడంగల్ ప్రాంత రూపురేఖలు మారే అవకాశం ఉందని భావిస్తున్నారు.

సంగారెడ్డి జిల్లాకు అలాంటి ప్రణాళికలు ఏవీ..?

కొడంగల్ తరహాలోనే సంగారెడ్డి జిల్లాకు కూడా సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. జిల్లాలో పారిశ్రామిక సంస్థలు, వ్యవసాయ భూములు, జాతీయ రహదారులు, రవాణా మార్గాలు ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కొరత కనిపిస్తోందని విమర్శలు ఉన్నాయి. జిల్లా కేంద్రంతో పాటు జహీరాబాద్, అందోల్, పటాన్‌చెరు, నారాయణఖేడ్, సంగారెడ్డి ప్రాంతాల్లో స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది.

కోహిర్ మండలంలోనూ సమస్యల పరంపర!

సంగారెడ్డి జిల్లాలోని కోహిర్ మండలాన్ని పరిశీలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఇంకా అనేక పనులు చేపట్టాల్సిన అవసరం కనిపిస్తోంది. మారుమూల గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం, చెరువులు, కుంటల అభివృద్ధి ద్వారా సాగునీటి వసతులను మెరుగుపరచడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

శంకుస్థాపనలు కాదు..పూర్తయిన పనులే అభివృద్ధికి కొలమానం!

అభివృద్ధి అంటే భారీ బడ్జెట్లు ప్రకటించడం, శిలాఫలకాలు ఆవిష్కరించడం, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం మాత్రమే కాదు. ప్రకటించిన ప్రాజెక్టులు ఎప్పుడు ప్రారంభమవుతాయి? పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయి? వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు ఎప్పుడు అందుతాయి? అన్నదే అసలైన ప్రశ్న. కొడంగల్‌లో ప్రకటించిన వేల కోట్ల ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో ఎంత వేగంగా అమలవుతాయో భవిష్యత్తులో తేలనుంది. అదే విధంగా సంగారెడ్డి జిల్లాలో ఇప్పటికే ప్రారంభమైన పనులను సైతం నిర్దేశిత గడువులో పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

కొడంగల్‌కు ప్రకటించిన అభివృద్ధి ప్రణాళికల తరహాలో సంగారెడ్డి జిల్లాకు కూడా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ప్రకటిస్తారా? కోహిర్ వంటి గ్రామీణ మండలాల్లోని సమస్యలకు ప్రాధాన్యత ఇస్తారా? పెండింగ్ పనులను పూర్తి చేసి కొత్త ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తారా? అన్న ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- **డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధం**
- **సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు**



నర్సాపూర్, నవంబర్ 10 (జనం సాక్షి) : ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో నాయకులు, ఆశా వర్కర్లు ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలులో నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ వారికి తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని, రెండో పీఆర్సీ ప్రకారం కనీస వేతనం రూ.30 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలతో పాటు రూ.50 లక్షల జీవిత బీమా, అంత్యక్రియల ఖర్చుల కింద రూ.50 వేలు, రూ.5 లక్షల రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించాలని కోరారు. పారితోషికంలో సగం పెన్షన్‌గా చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో రెండు డీఏలు వర్తింపజేయాలని అన్నారు.ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు, ఏడాదికి 20 రోజుల క్యాజువల్ లీవులు, ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలని కోరారు. ఏఎన్ఎం, జీఎన్ఎం శిక్షణ పొందిన ఆశా వర్కర్లకు ప్రమోషన్లు కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వారికి వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే స్పందించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంజుల, రేణుక, గోపమ్మ, సంతోష ,సంధ్య, మమత, కవిత, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారుజ

చెత్త డంపింగ్ యార్డ్‌ను తరలిస్తాం



జడ్చర్ల, నవంబర్ 10 (జనంసాక్షి) : జయప్రకాష్ నగర్‌లో ఉన్న చెత్త డంపింగ్ యార్డ్‌ను అక్కడి నుండి తరలిస్తామని మున్సిపల్ కమిషనర్ గిరీష్ రైతులకు హామీ ఇచ్చారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు జయప్రకాష్ నగర్‌లో ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ గిరీష్ మంగళవారం సందర్శించి స్థానిక రైతులతో మాట్లాడారు. చెత్త డంపింగ్ యార్డ్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యలు విన్న ఆయన, రాబోయే 3 నుండి 5 నెలల్లో చెత్త డంపింగ్ యార్డ్‌ను తరలించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. తక్షణ చర్యల్లో భాగంగా భారీ యంత్రాలతో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి శుభ్రపరుస్తామన్నారు. వ్యర్థాల నుంచి వెలువడుతున్న పొగ, మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక శాఖ సహాయం తీసుకుంటామని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడతామని చెప్పారు. కిష్టంపల్లి వద్ద ప్రతిపాదించిన శాశ్వత వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటు ఫైల్ ప్రస్తుతం పరిశీలనలో ఉందని తెలిపారు. ఎమ్మెల్యే, కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అధికారులతో సమన్వయం చేసుకుంటూ శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. గత 8 ఏళ్లుగా హామీలు నెరవేరలేదని రైతులు తెలపగా, విశ్వాసం నిలబెట్టేలా లిఖితపూర్వక హామీ ఇస్తామని మున్సిపల్ కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణ, శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణకు మున్సిపాలిటీ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ పాలనపై అవగాహన పెంపొందించుకోవాలి

- **కలెక్టర్ ప్రియాంక**

నారాయణపేటజిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (జనం సాక్షి) : డిజిటల్ పాలనపై అవగాహన పెంపొందిం చుకునిఈ-హెచ్ఆర్ఎంఎస్, ఆన్‌లైన్ సేవలను ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు.ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు రికార్డులు, వ్యక్తి గత వివరాలు, సేవా సంబంధిత కార్యకలాపా లను మరింత సమర్థవం తంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతనఈ-హెచ్ఆర్ఎంఎస్ విధానంపై మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ..శిక్షణకు హాజరైన ప్రతి ఒక్కరూ డిజిటల్ పాలన ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ సేవలన్నీ డిజిటల్ విధానంలోకి మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ-



హెచ్ఆర్ఎంఎస్) ద్వారా ఉద్యోగులకు సంబంధించిన సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకువస్తున్నాం అని తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు అటెండెన్స్ నమోదు ప్రక్రియను పర్యవేక్షిస్తామని, ఈ నెల 22, 23 తేదీల్లో ఆన్‌లైన్ అటెండెన్స్ వివరాలను పరిశీలిస్తాం అన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి జీతాల బిల్లుల అప్‌లోడింగ్ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో, జీతాల బిల్లులు సమర్పించే ముందు సంబంధిత శాఖల నుంచి ఆన్‌లైన్ అటెండెన్స్ వివరాలు సక్రమంగా నమోదయ్యాయా లేదా అన్నది పరిశీలిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న హెచ్ఆర్ఎంఎస్) విధానం స్థానంలో ప్రవేశపెడుతున్న నూతన ఈ-హెచ్ఆర్ఎంఎస్ విధానానికి మార్పు, సాఫ్ట్‌వేర్‌లో ఉద్యోగుల వ్యక్తిగత, సర్వీసు వివరాల నమోదు, వివిధ పరిపాలనా ప్రక్రియలు, సాఫ్ట్‌వేర్ వినియోగ విధానం, అందుబాటులో ఉండే సదుపాయాలపై అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి డి టి ఓ రాజ్ గోపాల్ చారీ నాయకత్వం వహించి, నూతన విధానం అమలుకు సంబంధించిన అంశాలను వివరించారు.శిక్షణ కార్యక్రమంలో పీ ఏ వో దేవ్ సింగ్, జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులు (డీడీఓలు), వారి కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

క్రైస్తవులపై దాడులకు అడ్డుకట్ట వేయాలి

- **మత స్వేచ్ఛకు భంగం కలిగిస్తే సహించేది లేదు**
- **జహీరాబాద్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్**



కోహీర్, నవంబర్ 10 (జనం సాక్షి) : క్రైస్తవులపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టి, మత స్వేచ్ఛకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రంగారెడ్డి జిల్లా అల్మాస్‌గూడలో మత ప్రచారం పేరుతో ఇద్దరు దళిత క్రైస్తవ మహిళలపై జరిగిన దాడి ఘటనను అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సంఘ నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ కె. రమేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణతో పాటు తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తన మతాన్ని విశ్వసించే, ఆచరించే హక్కును కల్పించిందని గుర్తుచేశారు.

న్యాయం జరిగే వరకు పోరాటం

క్రైస్తవులపై దాడులు కొనసాగితే హక్కుల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని సంఘ నాయకులు హెచ్చరించారు. మత విశ్వాసాలు వేరైనా అందరూ సమాన హక్కులతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అల్మాస్‌గూడ ఘటనలో బాధిత మహిళలకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని పలువురు పాస్టర్లు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొని ఘటనను ఖండిస్తూ బాధిత మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కరువు రైతులకు రూ.25 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి

- **సింగూరు ప్రాజెక్టు మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి**
- **సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ నర్సింహా డిమాండ్**

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 10 (జనం సాక్షి) : ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి కరువు పరిస్థితులు ఏర్పడటంతో తీవ్రంగా నష్టపోయిన తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే రూ.25 వేల కోట్ల ప్రత్యేక కరువు సహాయ ప్యాకేజీ ప్రకటించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ నర్సింహా డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తిదారులు, పేద కుటుంబాలను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ.. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో సకాలంలో వర్షాలు కురవక పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించడంతో పాటు ఉపాధి కోల్పోయిన వ్యవసాయ, భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ ఆర్. పాండుకు వినతిపత్రం అందజేశారు. ప్రజల కష్టాలను ప్రభుత్వాలు పట్టించుకోకపోతే ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ప్రకాశ్‌రావు, జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేర్లకంటి శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి రెహమాన్, నాయకులు కే. నరసింహులు, సయ్యద్ తాజుద్దీన్, షఫీ అహ్మద్, శంకర్, తిలక్, వరలత, బిపాషా, రజియా బేగం, సాధకలి, ముస్తఫా, పూలమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కీర్తికుమార్, డీహెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం కిరణ్‌కుమార్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేటను కరువు జిల్లాగా ప్రకటించాలి

- **జిల్లాలో చుట్టూ రిజర్వాయర్లు ఉన్న అందని సాగు, త్రాగునీరు**
- **ఈనెల 20న పాదయాత్ర**
- **సిపిఎం, ప్రజా సంఘాల డిమాండ్**



కొండపాక, నవంబర్ 10 (జనం సాక్షి) : సిద్దిపేట జిల్లాలో కేవలం 8 మండలాలను మాత్రమే ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిందని జిల్లాలోనీ 26 మండలాలలో పంటలు ఎండిపోయి, భూగర్భ జలాలు అడుగంటిపోయి తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రభుత్వం వెంటనే సిద్దిపేట జిల్లాను పూర్తిగా కరువు జిల్లాగా ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ డిమాండ్ చేశారు. ఉమ్మడి కొండపాక మండలాన్ని, మరియు సిద్దిపేట జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఈ నెల(నవంబర్) 20వ తేదీన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సిద్దిపేట నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తామని తెలిపారు.మంగళవారం రోజున ప్రజా సంఘాల ఉమ్మడి కొండపాక మండల కమిటీ సమావేశం వెలికట్ట చౌరస్తా వద్ద మూడోజు కనకాచారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాళ్ల బండి శశిధర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోనీ ఉమ్మడి కొండపాక మండలంతో పాటు 26 మండలాలలో ఎల్ నినో వర్షాభావ పరిస్థితులు సాగు రంగంపై రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని ఇప్పటికే రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెడితే వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరువు యాత్ర నిర్వహిస్తామని జిల్లా వ్యాప్తంగా సమస్యలను వెలికి తీసి ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మడి కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య, సిఐటియు మండల నాయకులు వర్మ కొమురయ్య జాలిగామ ప్రభాకర్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాటోజు రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై టౌన్ పోలీసుల దాడి

- **నలుగురు పట్టివేత, కేసు నమోదు**



నారాయణపేట, నవంబర్ 10 (జనం సాక్షి) : నారాయణపేట పట్ట ణంలోని పేరపల్ల రోడ్డులో ఉన్న నిర్మానుష్య ప్రదేశంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో మంగళవారం పోలీసులు దాడి నిర్వహిం చారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకోగా, మరో ఐదుగురు అక్కడి నుంచి పరారయ్యా రు.పట్టుబడిన వారి వద్ద నుంచి పేకాటకు సంబంధిం చిన రూ.5,025 నగదు, 4 సెల్‌ఫోన్లు, 6 ద్విచక్ర వాహ నాలను పోలీసులు స్వాధీ నం చేసుకున్నారు.ఈ ఘటనపై టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లుమాట్లాడుతూపేకాట ఆడుతూ పట్టుబడి న నలుగురిపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు తెలిపారు. పరారైన వారి వివరాలను సేకరించి తదుపరి చర్యలు తీసుకుం టామని తెలిపారు.జిల్లాలో చట్టవిరుద్ధ కార్యకలాపాల కు పాల్పడితే ఉపేక్షించేది లేదని, పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలా పాలకు దూరంగా ఉండాల ని ఎస్ఐ సూచించారు.

కేజీబీవీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి

- **విద్యార్థినులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మెరుగైన వసతులు అందించాలి**
- **ఇంటర్మీడియట్‌లో 100 శాతం ప్రవేశాలు నమోదు చేయాలి**
- **జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

అచ్చంపేట రూరల్, నవంబర్ 10 (జనం సాక్షి) : కేజీబీవీల్లో చదువుకుంటున్న విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశించారు. విద్యార్థినులకు మెరుగైన విద్యా ప్రమాణాలు, సౌకర్యవంతమైన వసతి, నాణ్యమైన భోజనం అందించడంతో పాటు వారి విద్యా ప్రగతికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళవారం అచ్చంపేట మండల పరిధిలోని నడింపల్లి గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో



అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలు, బోధన, భోజన ఏర్పాట్లు, ఇంటర్మీడియట్ కోర్సుల నిర్వహణ, విద్యార్థుల ప్రవేశాల నమోదు తదితర అంశాలను పాఠశాల పరిసరాలను పరిశీలించి పాఠశాల ప్రత్యేక అధికారిని కుసుమ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

160 మంది విద్యార్థులకు గాను 95 మంది విద్యార్థులు ఉన్నారని తెలుపగా, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలు 100 శాతం నమోదయ్యేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని పాఠశాల ప్రత్యేక అధికారి కుసుమ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుత కాలానికి అనుగుణంగా సాంకేతిక విద్యకు ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సులో నల్లమల్ల అటవీ ప్రాంతంలోని విద్యార్థినిలకు ఏఐ ఆధారిత విద్యను అందించేలా విద్యార్థినుల ప్రవేశాలు మరింత పెరిగేలా విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారి సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. కేజీబీవీలో విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థినుల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ వెంట నడింపల్లి గ్రామ సర్పంచ్ గోపి పద్మ, మండల విద్యాధికారి శ్రీనివాస మూర్తి, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

కృత్రిమ కరువుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

- కరువు మండలాల ప్రకటనలో భూపాలపల్లికి తీవ్ర అన్యాయం..
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కృత్రిమ కరువు పరిస్థితులు నెలకొనడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

భూపాలపల్లి జిల్లాలో పంటలు ఎండిపోతూ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ కరువు మండలాల ప్రకటనలో నియోజకవర్గానికి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం వ్యవహరించడం రైతాంగాన్ని నిర్లక్ష్యం చేయడమేనన్నారు. గణపురం చెరువును పూర్తిస్థాయిలో నింపి సాగు, తాగునీరు అందించాలని, చలివాగు ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని నిరంతరాయంగా నడిపించాలని కోరారు. రైతులను పంటలు సాగు చేయకుండా కేసుల పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం హామీలను ఏమి చేశారని ప్రశ్నించారు. మూడేళ్లు గడుస్తున్నా కొత్త పింఛన్లు మంజూరు చేయకపోవడం, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకపోవడం, జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను సైతం చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు.

రైతులు, ప్రజల సమస్యలు పట్టవా?

వరి ధాన్యానికి మద్దతు ధర అందక రైతులు రైస్ మిల్లుల వద్ద ఇబ్బందులు పడుతున్నారని, రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ సక్రమంగా జరగడం లేదని అన్నారు. ఆర్టీసీ బస్సుల కొరత, రహదారుల దుస్థితి, విద్యుత్ కోతలతో ప్రజలు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రస్తుత ప్రభుత్వంలో నిర్వీర్యమయ్యాయని ఆరోపించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం, నాయకులను ముందస్తు అరెస్టులతో అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేసి, రైతులు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గండ్ర హరీష్ రెడ్డి, బుర్ర సదానందం, సెగ్గం సిద్దు, కటకం జనార్ధన్, మాడి హరీష్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎన్ని నిధులైనా వెచ్చిస్తాం

- సోమనపల్లిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం
- ఎంపీ వంశీకృష్ణ



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 10 (జనంసాక్షి) : చెన్నూరు నియోజకవర్గంలో మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో విద్యాభివృద్ధికి సోమనపల్లిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కొనసాగుతుందని ,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చిస్తుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం నాడు మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 320 మంది విద్యార్థులకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి విద్యాభ్యాసం, సమస్యలు, భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. చెన్నూరు నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవతో రూ.10 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.సోమనపల్లి గ్రామంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఈ పాఠశాల అందుబాటులోకి వస్తే చెన్నూరు నియోజకవర్గ విద్యార్థులకు ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.

వరి విత్తనాల మోసంపై కేవీకే శాస్త్రవేత్తల విచారణ!

- ఎంచగూడలో 'మంగళ డబ్ల్యూ ఆర్ ఎల్-44 సిద్ధి' వరి పొలాల పరిశీలన తనిఖీ చేసిన కేవీకే ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డా. దిలీప్ కుమార్
- శాస్త్రవేత్తల నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేసిన ఏడీఏ శ్రీనివాస్



కొత్తగూడ, నవంబర్ 10 (జనంసాక్షి) : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎంచగూడ గ్రామంలో మంగళ కంపెనీకి చెందిన డబ్ల్యూ ఆర్ ఎల్-44 సిద్ధి వరి విత్తనాల రకానికి సంబంధించి రైతుల నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పంట పొలాలను సందర్శించి విచారణ చేపట్టింది.మల్యాల కేవీకే ప్రిన్సిపాల్ ప్రధాన శాస్త్రవేత్త డా. దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ఈ పరిశీలన కార్యక్రమం జరిగింది.నష్టపోయిన రైతులు బండి రంజిత్,గజ్జి అశోక్, శెట్టి పరుశురాములు, బయల కవిత తదితరుల పంట పొలాలను అధికారులు, శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఏడీఏ శ్రీనివాస్ మాట్లాడుతూ.. శాస్త్రవేత్తలు అందించే నివేదిక ఆధారంగా తదుపరి వివరాలను వెల్లడించి, బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్, ఏఈఓ యశ్వంత్, రైతులు పుల్సాం నారాయణ, జట్టబోయిన యాకయ్య, సుంకరబోయిన వెంకన్న, సుంకరబోయిన లిల్లీష్, బండి రంజిత్, అశోక్, ముడిక వెంకన్న పాల్గొన్నారు.

నీరుకుళ్ల చెరువులో నీటి అక్రమ వాడకం

- భూగర్భ జలాలు అడుగంటుతున్న వైనం
- పట్టించుకోని ఆత్మకూరు, నల్లబెల్లి, దుగ్గొండి మండలాల అధికారులు



ఆత్మకూర్, నవంబర్ 11 (జనం సాక్షి): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ల చెరువులోని నీటిని అక్రమ వాడకం చేయడంతో చెరువులోని నీరు తగ్గిపోయి ఎండిపోతున్నదని నీరుకుళ్ల, పెంచికల్ పేట తదితర గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల గ్రామ పెద్ద చెరువు నీరుకుళ్ల, గ్రామం తో పాటు నల్లబెల్లి మండలం రేలకుంట, నందిగామ దుగ్గొండి మండలాలకు సైతం విస్తరించి ఉన్నది. ఎలినో పరిస్థితుల మధ్య భూగర్భ జలాలు అడుగంటి పోకుండా చెరువు నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని ప్రభుత్వం చెబుతున్న తరుణంలో అధికారులు కూడా రైతులను అవగాహన కల్పించారు. ఇదిలా ఉండగా చెరువు నీటిలో అక్రమ వాడకాన్ని కొంతమంది కొనసాగిస్తున్నారు నల్లబెల్లి మండలం రేలకుంట, నందిగామ పరిధిలోని వ్యవసాయ భూముల్లో అక్రమంగా మొక్కజొన్న వేరుశనగ వంటి పంటలు వేసి పదుల సంఖ్యలో చైనా మోటార్ల తో 24 గంటలపాటు నీరుకుళ్ల చెరువులోని నీటిని తోడి ఆ పంటలకు ఉపయోగిస్తున్నారని నీరుకుళ్ల గ్రామ రైతులు ఆరోపించారు. వందలాది ఎకరాల్లో పంటలకు ఈ వ్యవసాయ పంటలకు చెరువు నీటిని ఎగువ భాగానికి తోడి వేస్తుండడం పట్ల చెరువు నీరు ఎండిపోయి భూగర్భ జలాలు అడగండి పోయే ప్రమాదం ఉన్నదని నీరుకుళ్ల గ్రామస్తులు రైతులు ఆందోళన వెలి బుచ్చారు. అలాగే ప్రతి సంవత్సరం వేసవిలో నీరుకుళ్ల చెరువు నీరుకుళ్ల, కటాక్షపూరు, పెంచికల్ పేట తదితర గ్రామాల నుండి పశువులకు గొర్రెలకు మేకలకు తాగునీరు అందిస్తున్నది. ఈ సంవత్సరం ఎలినో పరిస్థితుల మధ్య చెరువు నీరు అంతంతమాత్రంగా ఉన్నదని గ్రామస్తులు వివరించారు. అక్రమంగా మోటర్లు పెట్టి 24 గంటలు చెరువు నీటిని తోడేస్తున్నా కూడా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని నీరుకుళ్ల గ్రామ రైతులు ఆరోపిస్తున్నారు. అక్రమ వాడకాన్ని అరికట్టేందుకు అధికారులు స్పందించాలి నల్లబెల్లి మండలం రేలకుంట, నందిగామ గ్రామాల పరిసరాలలో అక్రమంగా వేసిన మొక్కజొన్న వేరుశనగ తదితర పంటలకు అనధికారికంగా వందలాది మోటార్లతో చెరువు నీటిని అక్రమంగా వాడకాన్ని అరికట్టాలని నీరుకుళ్ల గ్రామ రైతులు ఆత్మకూరు, నల్లబెల్లి మండలాల తహసిల్దారులను కోరారు. పంటలు వేయవద్దని ప్రభుత్వము అధికారులు చెప్పిన వినకుండా పంటలు వేసే వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. చెరువు ఎగువ ప్రాంతాలను ఆత్మకూరు నల్లబెల్లి రెవెన్యూ అధికారులు సందర్శించి చెరువులోని నీటి అక్రమ వాడకం అరికట్టాలని వారు కోరారు. చెరువులోనీ అక్రమ నీటి వాడకాన్ని అరికట్టకపోతే వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లను సంప్రదించి పరిస్థితిని వివరిస్తామని నీరుకుళ్ల గ్రామ రైతులు వివరించారు.

నేర నియంత్రణకు పటిష్ట చర్యలు

- పెండింగ్ కేసుల పరిష్కారంలో వేగం పెంచాలి
- ఎస్పీ సంకీర్త్..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బాధితుల ఫిర్యాదుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ నివారణకు రాత్రి గస్తీ ముమ్మరం చేయాలని, పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, గంజాయి, జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పోక్సో కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని, షీ టీమ్స్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాలపై 1930కు ఫిర్యాదు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ప్రమాద బాధితులకు పీఎం రాహత్ కింద రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్యం, ప్రాణాలు కాపాడిన వారికి రహవీర్ పథకం కింద రూ.25 వేల ప్రోత్సాహకం అందుతుందని వివరించారు. అత్యవసర సమయంలో 112కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ, డీఎస్పీలు సంపత్ రావు, సూర్యనారాయణ, రెహమాన్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

రూ.6 కోట్లతో 2 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ కె. హరిత



రెబ్బెన, నవంబర్ 10 (జనంసాక్షి): మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లాలోని రెబ్బెన మండలం నంబాల గ్రామంలో ఇంద్ర మహిళా శక్తి సమాఖ్య ఆధ్వర్యంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన 2 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా ప్రతిరోజూ సుమారు 10 వేల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి విక్రయించడం ద్వారా యూనిట్‌కు 3.31 రూపాయల చొప్పున ఆదాయం సమకూరుతుందని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో భారీ సామర్థ్యం కలిగిన సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం మహిళల ఆర్థిక స్వావలంబనకు, సంఘాల ఆర్థిక బలోపేతానికి దోహదపడుతుందని తెలిపారు. సోలార్ ప్యానెళ్లపై దుమ్ము, ధూళి పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చని, ప్యానెళ్ల శుభ్రతకు నిరంతరంగా నీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా ప్లాంట్ పరిసరాలలో రెండు బోర్లు వేయించాలని తెలిపారు. ప్లాంట్‌కు విద్యుత్ పరికరాలు, నిర్వహణ సామగ్రి, వాహనాలు సులభంగా చేరుకునే విధంగా రహదారికి అవసరమైన మరమ్మతులు చేపట్టి రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దాలని సూచించారు. నిర్దేశిత సామర్థ్యానికి అనుగుణంగా నిరంతర విద్యుత్ ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ప్లాంట్ నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని, మహిళా సమాఖ్యకు నిరంతర ఆదాయం సమకూరే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహిళా సంఘాలు సంప్రదాయ పొదుపు, రుణ కార్యకలాపాలకే పరిమితం కాకుండా సౌర విద్యుత్ ఉత్పత్తి వంటి ఆదాయాన్ని సమకూర్చే భారీ ప్రాజెక్టులను చేపట్టడం అభినందనీయమని, ఇటువంటి ప్రాజెక్టుల ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావడంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో పునరుత్పాదక ఇంధన వినియోగం పెంపొందుతుందని తెలిపారు. సోలార్ ప్యానెళ్లను, విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థను, ప్లాంట్ నిర్వహణకు సంబంధించిన ఇతర సదుపాయాలను పరిశీలించారు. ప్లాంట్‌కు వెళ్లే రహదారి దెబ్బతిని వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండటాన్ని గమనించి, ప్లాంట్ నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఉత్తమ్ జాడే, ఇంద్ర, గౌతమి, జంగుబాయి, తిర్యాణి, ఆసిఫాబాద్ మండల సమాఖ్యలకు చెందిన మహిళా శక్తి సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గుడుంబా స్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం

మంగపేట , నవంబర్ 10(జనంసాక్షి) : మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామంలో మంగళవారం ఉదయం గుడుంబా స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులు ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. సూర్య ప్రకాష్ స్థానిక సబ్‌ఇన్‌స్పెక్టర్లు మధుకర్, శ్రీకాంత్ ల నేతృత్వంలో పోలీసు సిబ్బంది తో కలిసి గ్రామంలోని అనుమానిత ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో అక్రమంగా నిల్వ ఉంచిన పెద్ద మొత్తంలో గుడుంబాను పోలీసులు స్వాధీనం చేసుకోగా, తయారీకి ఉపయోగించే లీటర్ల కొద్దీ బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. గుడుంబా తయారీ, గుడుంబ విక్రయాలకు పాల్పడుతున్న 7 వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

డిసెంబర్ 15 నుంచి ఆశావర్కర్ల నిరవధిక సమ్మె



బెల్లంపల్లి, నవంబర్ 10, (జనంసాక్షి) : తెలంగాణ ఆశా వర్కర్ల రాష్ట్ర యూనియన్ సమస్యల సాధన కమిటీ పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పీఏ రామకృష్ణకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు చల్లూరి దేవదాస్, దాగం రాజారాం, ఆశా వర్కర్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు సోమిడ్డి సమ్మక్క మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 25 వేల మంది ఆశా వర్కర్లు 20 ఏళ్లుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజారోగ్య రక్షణ కోసం అవిశ్రాంతంగా సేవలందిస్తున్నారని తెలిపారు. గర్భిణుల సంరక్షణ, ప్రసవాలు, సీజనల్ వ్యాధుల నివారణ, సర్వేలు, పల్స్ పోలియో, వ్యాక్సినేషన్ డ్యూటీలు మొదలుకొని కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలకు తెగించి పనిచేశారన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు వెట్టిచాకిరీ చేస్తున్నప్పటికీ, నేటికీ వీరికి ఫిక్స్డ్ వేతనం అమలు చేయడం లేదని, కేవలం 9,900 రూపాయల నామమాత్రపు పారితోషికం మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎన్ఎం, జీఎన్ఎం శిక్షణ పూర్తి చేసుకున్న ఆశా వర్కర్లకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఆదివారాలు, పండుగ సెలవులతో పాటు ఏడాదికి 20 రోజుల క్యాజువల్ సెలవులు, 6 నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. ఈ సమస్యలను పరిష్కరించకపోతే డిసెంబర్ 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్లనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాగం శ్రీకాంత్, ఆశా కార్యకర్తలు భాగ్యలక్ష్మి, సుజాత, అమల, మమత, లావణ్య, రాజేశ్వరి, రజిత, మాణిక్యం, కమల, లత తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో 225 కోట్లతో రోడ్డు విస్తరణ, బ్రిడ్జి నిర్మాణ పనులు

- భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 10 (జనంసాక్షి) : మంచిర్యాల నగరంలో ఆరు వరసల రహదారి, అలాగే కాజ్ వే బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసి మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తానని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు పేర్కొన్నారు. మంచిర్యాల పట్టణంలోని మంచిర్యాల రాళ్లపేట మధ్యలో ఉన్న రాళ్ల వాగుపై 23 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ తో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల, రాళ్లపేట మధ్యగల రాళ్లవాగుపై 23 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే మేయర్ ధర్ని మధుకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచిర్యాల నగరంలో సుమారు 225 కోట్లతో బ్రిడ్జి, నూతన రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని ఆయన అన్నారు. లక్ష్మి నగర్ నుండి రంగపేట, క్వారీ రోడ్డు నుండి అండాలమ్మ కాలనీ వరకు నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం అక్కడి నుండి పాత మంచిర్యాల వరకు 6 లైన్ ల రోడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం తో రోడ్డు ప్రమాదాలను నివారిస్తున్నామని అన్నారు. సంవత్సరంలోపు ఈ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సౌకర్యార్థమే పనిచేస్తుందని ఇందులో భాగంగానే మంచిర్యాల పట్టణంలో సుందరీ కారణమైన రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని తెలిపారు. నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర రోడ్లు ఉభవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల నగర మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , కార్పొరేటర్ తూముల నరేష్ , మంచిర్యాల జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు పుదారి తిరుపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆర్‌డబి, మున్సిపల్ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, రంగపేట ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
11 నవంబర్ 2026

మాడుగులపల్లిలో ఎరువుల వ్యాపారుల బ్లాక్ దందా

- రైతులకు చుక్కలు చూపిస్తున్న ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులు
- ఎమ్మార్పీ కంటే రూ.1000 అదనంగా వసూలు!
- మందులు కొంటేనే వడ్ల విత్తనాలు..
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు..
- వెనుక దాగున్న మర్మమేంటి?
- ఆవేదనలో అన్నదాతలు..
- ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

మాడుగులపల్లి, నవంబర్ 10 (జనం సాక్షి) : నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకుల ఆగడాలు అంతులేకుండా పోతున్నాయి. సమయం, అదును చూసి రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారు ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాల ప్రణాళికల సూచనలతో నాట్లు పెట్టొద్దని చెబుతున్నా, క్షేత్రస్థాయి పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది సరిగ్గా వరి నార్లు పోసుకుని నాట్ల కోసం ఎదురుచూస్తున్న సమయాన్ని ఆసరాగా చేసుకుని ఎరువులు, విత్తనాల షాపుల నిర్వాహకులు బ్లాక్ మార్కెట్ దందాకు తెరలేపారు.



ఎమ్మార్పీ కంటే వెయ్యి రూపాయలు అదనం!

ఒక్కో బస్తా విత్తనాలు లేదా ఎరువులపై అధికారికంగా ఉండాల్సిన ఎమ్మార్పీ ధరకు మించి ఏకంగా రూ.1000 అదనంగా వసూలు చేస్తున్నారని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, షాపుల్లో కేవలం వడ్ల విత్తనాలు మాత్రమే కావాలంటే ఇవ్వడం లేదని, తమ వద్దే పురుగు మందులు, ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన వారికి లేదా పాత ఖాతాదారులకు మాత్రమే వడ్ల విత్తనాలు విక్రయిస్తామని షరతులు పెడుతుండటం గమనార్హం.

అధికారుల మౌనం వెనుక దాగున్న కథేంటి?

షాపుల నిర్వాహకులు బహిరంగంగానే దోపిడీకి పాల్పడుతున్నారని క్షేత్రస్థాయిలో రైతులకు స్పష్టంగా కనిపిస్తున్నా, వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వ్యాపారు అక్రమ విక్రయాలు అధికారులకు తెలిసినా చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక అసలు దాగి ఉన్న మర్మమేంటని రైతాంగం ప్రశ్నిస్తోంది.

షాపుల యజమానులతో అధికారులకు ఏమైనా మామూళ్ల సంబంధాలు ఉన్నాయా? అందుకే అక్రమార్కులపై చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారా? అని స్థానిక రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

తక్షణమే తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలి!

ప్రస్తుతం విత్తనాలు, ఎరువులు లభించక, మరోవైపు అదనపు భారంతో నష్టపోతున్నామని మాడుగులపల్లి మండల రైతాంగం కన్నీటి పర్యంతమవుతోంది ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, మాడుగులపల్లి మండలంలోని ఫర్టిలైజర్ షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లైసెన్సులు రద్దు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు మాడుగులపల్లి ఫర్టిలైజర్ షాపుల్లో జరుగుతున్న ఇతర అక్రమాలపై మరింత సమాచారంతో జనం సాక్షి లో మరో ప్రత్యేక కథనం త్వరలో...

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్



ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 10 (జనం సాక్షి) : ఖమ్మం జిల్లాలో వివిధ దశల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన రెండు పడక గదుల ఇళ్ల ను యథాస్థితిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అందజేతకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం క్షేత్రస్థాయిలో పలు మండలాల్లోని రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో 30, సింగిరెడ్డిపాలెం గ్రామంలో 48, శంకరగిరి తండా గ్రామంలో 30, కూసుమంచి మండలం మల్లెపల్లి గ్రామంలో 16, ఖమ్మం అర్బన్ మండలం దంసలాపురంలో 192 అసంపూర్తిగా ఉన్న రెండు పడక గదుల ఇళ్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇళ్ల నిర్మాణాలను ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో అదే స్థాయి నుంచి పూర్తి చేసుకునేందుకు అంగీకారంతో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి వారికి కేటాయించవలసిందిగా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్ లు రాంప్రసాద్, సైదులు, విజయేందర్ రెడ్డి, జయచంద్ర, హౌజింగ్ డీఈ కె. జగ్రామ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేలతీరు, నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలి

- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



హాలియా, నవంబర్ 10 (జనం సాక్షి) : రైతులు తమ భూముల స్వభావం, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటలు సాగు చేయాలని, మార్కెట్లో గిరాకీ ఉన్న పంటలను ఎంచుకోవడం ద్వారా మెరుగైన ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు, రవాణా వాహనాలు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం అనుముల మండలం పులిమామిడి గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కొనుగోళ్ల తీరును పరిశీలించారు. సంఘబంధం సభ్యులు, హమాలీలతో మాట్లాడి గన్నీ సంచుల లభ్యత, కొనుగోళ్లకు సంబంధించిన రికార్డులు, వరుస సంఖ్యల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 64 మంది రైతులు ధాన్యం తీసుకొచ్చినట్లు నిర్వాహకులు వివరించగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వరుస సంఖ్యల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, మద్దతు ధర వివరాలతో కూడిన ప్రకటన ఫలకాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ధాన్యం తీసుకొచ్చిన రైతు గంగయ్యను పలకరించి ఎన్ని రోజులుగా కేంద్రంలో ధాన్యం ఉందని, తనకు వచ్చిన వరుస సంఖ్య ఎంతని అడిగి తెలుసుకున్నారు. తనకు 13వ వరుస సంఖ్య కేటాయించినట్లు రైతు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, ఇన్‌చార్జి ఉప తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, సర్పంచ్ అరుణ, సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్, గ్రామపంచాయతీ అధికారి స్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

- ఎమ్మెల్సీ సత్యం

చండూరు, నవంబర్ 10 (జనంసాక్షి) : ఎల్‌నినో కరువు పరిస్థితులను జాతీయ విపత్తుగా పరిగణించి తక్షణమే కరువు నివారణ చర్యలు చేపట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సి.పి.ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. ప్రజలు రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. మంగళవారం చండూరు తాసిల్దార్ కార్యాలయం ముందు సి.పి.ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో రైతులు వేసిన పంటలు ఎండిపోయాయని గ్రామాలలో సాగునీరు త్రాగునీరు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులపై ఉన్న పంట రుణాలను తక్షణమే రీ షెడ్యూల్ చేయాలని, రుణాలపై వడ్డీని పూర్తిస్థాయిలో మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరువు నివారణ



చర్యలు చేపట్టడంతో పాటు నష్టపోయిన రైతులకు ఎకరాకు పత్తి పంటకు 50వేలు, వరి 30వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం కింద పని దినాలను 200 రోజులకు పెంచాలని కరువు కోరల్లో చిక్కుకున్న ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాలను కోరారు. సాగునీరు లేక ఎడారి ప్రాంతంగా ఉన్న మునుగోడు నియోజకవర్గానికి తాగునీరు అందించే డిండి ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకూ సి.పి.ఐ పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, పార్టీ జిల్లా సమితి సభ్యులు తిప్పర్తి రాములు, సి.పి.ఐ మండల సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య బొడ్డు వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు బరిగల వెంకటేష్,దోటి వెంకన్న,జెల్ల శ్రీను, బండమీది వెంకన్నసి హెచ్ ఉష్కయ్య,గంట రమేష్, ఇరిగి సంజీవ, ఏఐ వైఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం నవీన్,కస్తాల సర్పంచ్ లేదన్న సత్యం, కురుపాటి పరమేష్,,గంట నగేష్,పల్లె శంకరయ్య శివర్ల లింగస్వామి, చీకటిమాడి యాదయ్య, జోగు రమేష్, జగన్, నరహరి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్



మణుగూరు, నవంబర్ 10 (జనం సాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల, సరిహద్దు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మణుగూరు మండలం చిన్నరాయిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సరిహద్దుల నిర్ధారణ, అటవీ భూముల సరిహద్దులు, భూముల విస్తీర్ణం, సర్వే పురోగతిపై సర్వేయర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. చిన్నరాయిగూడెం గ్రామానికి సంబంధించి మొత్తం 1,395 ఎకరాల విస్తీర్ణం ఉండగా, అటవీ శాఖ రికార్డుల ప్రకారం 554 ఎకరాలు అటవీ భూమిగా ఉన్నట్లు అధికారులు వివరించారు. సర్వేలో భాగంగా గ్రామ బాహ్య సరిహద్దులు, అటవీ భూముల సరిహద్దుల నిర్ధారణకు చేపట్టిన చర్యలను కలెక్టర్ పరిశీలించారు.

రైతులు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

గ్రామానికి చెందిన పలువురు రైతులు తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలు, సర్వే నంబర్లు, రెవెన్యూ రికార్డులు, అటవీ శాఖ అభ్యంతరాల కారణంగా ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70 కాడస్ట్రల్ గ్రామాలతో పాటు, మ్యాప్‌లు (నక్షాలు) లేని 7 నాన్ కాడస్ట్రల్ గ్రామాల్లో రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సుమారు రెండు నెలల క్రితం ప్రారంభించిన ఈ ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ మృనాల్వ్ శ్రేష్ఠ, తహసీల్దార్ నరేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, సర్వేయర్లు, రెవిన్యూ సిబ్బంది అటవీ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో ధాన్యం ధరలపై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ

మిర్యాలగూడ, నవంబర్ 10 (జనంసాక్షి) : ధాన్యం ధరలపై స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని రైస్ మిల్లర్ల తో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. గిట్టుబాటు ధర లభించక దిగాలు పడ్డ రైతుల కు ఊపిరి పోసాయి. గత వారం పది రోజులుగా మిర్యాలగూడ రైస్ మిల్లర్లు ధాన్యం ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారు.ఈ వారం రోజుల లోనే క్వింటా ఒక్కంటికి సుమారు 700 నుండి 1000 రూపాయల ధర తగ్గించడం జరిగింది. ఇట్టివిషయం జనంసాక్షి పత్రిక ధాన్యం ధర డామాల్ – రైతు గుండె గుబేల్ అనే కధనం తో అటు అధికారుల దృష్టికి, ఇటు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనిపైమండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండు నరేందర్ ఆదివారం నాడు రైతుల తో కలిసి రోడ్లపై బైటాయించి ధర్నా నిర్వహించడం జరిగింది. గత రెండు రోజులు గా తగ్గుతున్న ధాన్యం ధర, రైతులు చేస్తున్న ధర్నాల విషయాలపై దృష్టి సారించిన ఎమ్మెల్యే బత్తుల సోమవారం నాడు తన క్యాంపు కార్యాలయం లో మిల్లర్ల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాల్సిందే అని మిల్లర్లకు సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో క్వింటాల్‌కు రూ.3,500కు తగ్గకుండా ధర చెల్లించాలని స్పష్టం చేశారు. అనంతరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రతి రైస్ మిల్లులో ధాన్యం క్వింటాల్‌కు రూ.3,500 తగ్గకుండా కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ధాన్యం నాణ్యత బాగుంటే అంతకంటే ఎక్కువ ధర కూడా చెల్లిస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రైతుల సమస్యపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి రైస్ మిల్లర్లతో చర్చలు జరిపి కనీస ధరపై హామీ ఇప్పించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



క్షేత్రస్థాయి భూమే రీ-సర్వేకు ప్రామాణికం

- కలెక్టర్ దివాకర టీఎస్



ఖమ్మం రూరల్, నవంబర్ 10 (జనం సాక్షి) : భూ రికార్డుల్లో ఉన్న వివరాల కంటే క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులే భూ రీ-సర్వేకు ప్రామాణికమని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు. రైతులకు భూ హక్కులపై స్పష్టత కల్పించి, భవిష్యత్‌లో భూ వివాదాలకు తావులేకుండా రీ-సర్వేను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి రెవెన్యూ గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పొలాల మధ్య కాల్వగట్లపై ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ సర్వే జరుగుతున్న తీరును తనిఖీ చేశారు. రోవర్, ట్యాబ్ వంటి ఆధునిక పరికరాలతో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే ప్రక్రియను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్.. పట్టాదారు పాస్‌బుక్‌లలో నమోదైన విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూమికి తేడాలుంటే చుట్టుపక్కల రైతుల సమక్షంలో కొలతలు చేపట్టి వాస్తవాలను నిర్ధారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ తహసీల్దార్ వినయేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, సర్వే సిబ్బంది, రైతులు, భూ యజమానులు పాల్గొన్నారు.

రూ.6 కోట్లు అవినీతి ఆరోపణలు అవాస్తవం

- మంత్రి ఉత్తమ్ సహకారంతో ఆదర్శ
- మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం
- మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

హుజూర్‌నగర్, నవంబర్ 10 (జనంసాక్షి) : మున్సిపాలిటీ ద్వారా సమాచారం అడిగిన విషయంలో పారదర్శకతను పక్కదోవ పట్టిస్తూ సోషల్ మీడియాలో జరిగినటువంటి విష ప్రచారం గురించి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పత్రికా సమావేశం ఏర్పాటు చేసి మున్సిపల్ బడ్జెట్ పై శ్వేత పత్రాన్ని విడుదల చేశారు. కొంతమంది వ్యక్తులు ప్రతిపక్ష పార్టీలతో జతకట్టి లోపాయకారి ఒప్పందాలతో మున్సిపల్ ప్రతిష్టని దెబ్బతీసే ప్రయత్నం చేస్తే సహించేదేలేదని, అవినీతికి తావివ్వకుండా పరిపాలన చేస్తున్నామని, పాలకవర్గం ఏర్పడి సుమారు 8 నెలల సమయంలో పారిశుద్ధ్య విషయంలో, మంచినీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తో పరిపాలన సాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో ప్రతి వార్డులో రూ.5 లక్షల రూపాయలతో శాశ్వత సీసీ రోడ్ల నిర్మాణాలపై ఇప్పటికే ప్రతిపాదనలు పంపడం జరిగిందని, త్వరలోనే శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభిస్తామని



తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా, నిష్పక్షపాతంగా రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు జరుగుతున్నట్లు, అలాగే పట్టణ పరిధిలో విద్య, మౌలిక వసతులు, రవాణా మెరుగుదల పై కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులు దీనికి నిదర్శనమని కౌన్సిలర్లతో కలిసి శ్వేత పత్రం విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ సతీష్ మాట్లాడుతూ వివిధ మార్గాల ద్వారా సంవత్సరానికి సుమారు రూ.3 కోట్ల 30 లక్షల ఆదాయం సమకూరుతుందని, తెలిపారు. ఇందులో ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికుల జీతాలు, వాహనాల అద్దెలు, ట్రాక్టర్లు, జేసీబీల డీజిల్ ఖర్చులు, కౌన్సిలర్ల గౌరవ వేతనాలు తదితర నిర్వహణ ఖర్చుల కోసం నెలకు సుమారు రూ.24 లక్షలకు పైగా వ్యయం అవుతుందని వివరించారు. ఈ ఖర్చులన్నీ కలిపి ఆదాయంలో సుమారు రూ.3 కోట్ల వరకు వినియోగమవుతాయని, మిగిలిన నిధులను పట్టణంలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. మున్సిపాలిటీలో రూ.6 కోట్లకు పైగా అవినీతి జరిగిందంటూ కొందరు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని, కావాలనే తమపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఖండించారు. పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద నిర్మించిన ఆసుపత్రి, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సుమారు రూ.3 కోట్ల నిధులు మున్సిపాలిటీ ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులు ఆ నిధులను మున్సిపాలిటీ నుంచి తీసుకున్నారని వివరించారు. కౌన్సిల్ సమావేశంలో మొత్తం 28 మంది కౌన్సిలర్లు ఉండగా 22 మంది కౌన్సిలర్లు ఆమోదం తెలిపారని, మిగిలిన ఆరుగురు కౌన్సిలర్లు వ్యతిరేకించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ నిధుల విషయంలో ప్రజలకు అన్ని వివరాలు తెలియచేయటానికి సిద్ధంగా ఉన్నామని, ఎటువంటి ఆరోపణలు, అవాస్తవాలు, నమ్మొద్దని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

హాలియా ఆసుపత్రి పనులు త్వరగా పూర్తి చేయాలి

- వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు సమకూర్చాలి
- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

హాలియా, నవంబరు 10 (జనం సాక్షి) : హాలియాలో నూతనంగా నిర్మించిన 30 పడకల సామర్థ్యం గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో మిగిలిపోయిన పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిని త్వరగా ప్రారంభించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.



మంగళవారం అనుముల మండలం హాలియాలో నూతనంగా నిర్మించిన ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ వివిధ విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రి పర్యవేక్షకురాలు డాక్టర్ అనితారాణిని ప్రారంభానికి సంబంధించిన పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వైద్య పరికరాలు, ఫర్నిచర్‌ను వెంటనే సమకూర్చుకొని ఆసుపత్రిని ప్రారంభించాలని సూచించారు. పరికరాలు అందుబాటులోకి వచ్చిన వెంటనే బహిరంగ రోగుల విభాగం సేవలు ప్రారంభిస్తామని ఆసుపత్రి పర్యవేక్షకురాలు వివరించారు. ఈ పర్యటనలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి భానుప్రసాద్, హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, ఆసుపత్రి పర్యవేక్షకురాలు డాక్టర్ అనితారాణి, ఉప తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, వైద్యులు డాక్టర్ స్వాతి, డాక్టర్ నవీన్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మళ్లీ నిఫ్టీ పైపైకి

ముడి చమురు ధరల దిద్దుబాటు

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 6.60	₹ 6.62

బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

₹ 1,50,891	₹ 1,64,607
(22 క్యారెట్లు)	(24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹ 2,20,000


అమ్మకాలు అంతమాత్రమే..

పండగల సీజన్‌లో గృహోపకరణాలపై ధరల ప్రభావం

న్యూఢిల్లీ(జనంసాక్షి):
తాజా పండగల సీజన్‌లో దేశీయ గృహోపకరణాల పరిశ్రమలో భిన్న ధోరణులు కనిపించాయి. ముడిసరకుల వ్యయాలు పెరగడంతో కంపెనీలు ధరల పెంపు చేపట్టాయి. వినియోగదారులు ప్రీమియం ఉత్పత్తుల వైపు మొగ్గుచూపడంతో కంపెనీల ఆదాయాలు పెరిగినప్పటికీ.. అమ్మకాల పరిమాణం మాత్రం అసమానంగా నమోదైంది. ముఖ్యంగా ధరల ప్రభావం ఎక్కువగా ఉండే ప్రారంభ స్థాయి విభాగంలో గిరాకీపై ఒత్తిడి పడిందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. సాధారణంగా ఓనం, దసరా, దీపావళి వరకు సాగే పండగల సీజన్.. గృహోపకరణాల తయారీ సంస్థల వార్షిక అమ్మకాల్లో 30–40% వాటాను కలిగి ఉంటుంది. అక్టోబరులో శీతల ఉత్పత్తులు, ఉపకరణాల ధరలను 8% వరకు కంపెనీలు పెంచడం కొనుగోలుదార్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. పండగ ఆఫర్లు, రాయితీలు ఉన్నప్పటికీ ప్రారంభ స్థాయి కొనుగోలుదారులు తమ కొనుగోళ్లను వాయిదా వేసుకున్నారు. థామ్సన్, కొడాక్, బ్లాపంక్ట్ బ్రాండ్‌ను విక్రయించే ఎస్‌పీపీఎల్.. ఈ నవరాత్రి, ధనత్రయోదశి సమయంలో టీవీల అమ్మకాల్లో 15–20% క్షీణతను నమోదుచేసింది. 32 అంగుళాల టీవీల అమ్మకాలు రెండంకెల స్థాయిలో క్షీణించగా, 4కే టీవీల అమ్మకాలు భారీగా పెరిగాయి. అక్టోబరు 9 నుంచి నవంబరు 6 మధ్య పరిశ్రమ సగటున 20–25% వృద్ధిని నమోదుచేయగా, గోద్రేజ్ 50 శాతానికి పైగా ఆదాయ వృద్ధిని సాధించింది. ఏసీలు, ఫ్రిడ్జ్‌లు ఇందుకు దోహదపడ్డాయి. రూమ్ ఏసీల విభాగంలో బ్లూస్టార్ వార్షిక ప్రాతిపదికన పరిమాణం, విలువ రెండింటిలోనూ 35 శాతానికి పైగా వృద్ధిని నమోదుచేసింది. డీలర్లు పండగ సీజన్ కోసం ముందుగానే నిల్వలను సిద్ధం చేసుకున్నట్లు బ్లూస్టార్ ఎండీ బి.త్యాగరాజన్ తెలిపారు.

- బ్లూ–చిప్ బ్యాంకుల షేర్లలో కొనుగోళ్లు
- ఎఫ్ఐఐ కొనుగోళ్లు: రూ.7,212.22 కోట్లు
- డీఐఐ విక్రయాలు: రూ.7,172.53 కోట్లు


హైదరాబాద్(జనంసాక్షి):
ముడి చమురు ధరల్లో దిద్దుబాటు, బ్లూ–చిప్ బ్యాంకులు–ఆర్థిక షేర్లలో కొనుగోళ్ల నేపథ్యంలో సూచీలు సోమవారం లాభాల్లో ముగిశాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ 21 పైసలు పెరిగి 93.77 వద్ద ముగిసింది. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు 3.38 శాతం తగ్గి 95.06 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో జపాన్, షాంఘై సూచీలు లాభపడ్డాయి. దక్షిణ కొరియా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. ఐరోపా మార్కెట్లు సానుకూల ధోరణిలో కదలాడాయి. బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.506.41 లక్షల కోట్ల (5.4 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది.
సెన్సెక్స్ ఉదయం 81,327.29 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,999.40 పాయింట్లు) సానుకూలంగా ప్రారంభమైంది. రోజంతా ఒడుదొడుకుల మధ్య కొనసాగిన సూచీ ఇంట్రాడేలో 81,339.41 పాయింట్ల గరిష్ఠాన్ని, 80,519.31 పాయింట్ల కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 107.25 పాయింట్ల లాభంతో 81,106.65 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సైతం 58.25 పాయింట్లు లాభపడి 25,044.65 పాయింట్ల వద్ద స్థిరపడింది.
సెన్సెక్స్ 30 షేర్లలో 12 లాభపడ్డాయి. ఎస్‌బీఐ 2.43%, ట్రెంట్ 2.13%, ఎల్ అండ్ టీ 1.96%,



ఎన్‌టీపీసీ 1.59%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.52%, ఐసీఐసీఐ బ్యాంక్ 1.21% పెరిగాయి. హెచ్‌సీఎల్ టెక్ 2.49%, టాటా స్టీల్ 2.43%, అల్ట్రాటెక్ సిమెంట్ 2%, బజాజ్ ఫైనాన్స్ 1.83%, టెక్ మహీంద్రా 1.75%, ఐటీసీ 1.66%, ఇన్ఫోసిస్ 1.54%, ఏషియన్ పెయింట్స్ 1.3%, పవర్‌గ్రిడ్ 1.26%, బజాజ్ ఫిన్‌సర్వ్ 1.03% తగ్గాయి.
రంగాల వారీ సూచీలకొస్తే పీఎస్‌యూ బ్యాంక్, బ్యాంకెక్స్, టాప్ 10 బ్యాంక్స్, ఆరోగ్య సంరక్షణ రంగాలు రాణించాయి. టెలికాం, ఐటీ, ఫోకస్డ్ ఐటీ, లోహ, కమొడిటీస్, ఎఫ్ఎంసీజీ రంగాలు డీలా పడ్డాయి. ప్రైవేటు ఈక్విటీ సంస్థ పీఏజీ నేతృత్వంలోని ప్రస్తుత వాటాదార్ల నుంచి ఏక్మే ఫార్ములేషన్ ప్రైవేట్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థల ఓరల్ సాలిడ్ ఫార్ములేషన్స్ వ్యాపారంలో నియంత్రణ వాటాను కొనుగోలు చేస్తున్నట్లు ఔషధ తయారీ సంస్థ బీడీఆర్ ఫార్మాస్యూటికల్స్ సోమవారం వెల్లడించింది. అయితే ఈ లావాదేవీకి సంబంధించిన ఆర్థిక వివరాలను మాత్రం కంపెనీలు వెల్లడించలేదు. నోయిడా మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి రూ.1,000–2,500 కోట్ల విలువైన ఆర్డరును దక్కించుకున్నట్లు ఎల్ అండ్ టీ సోమవారం ప్రకటించింది. నాస్‌డాక్‌లో నమోదైన ట్రావెల్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ మేక్‌మైట్రిప్ భారత అనుబంధ సంస్థ ఐపీఓకు వచ్చేందుకు మార్కెట్ల నియంత్రణాధికార సంస్థ సెబీ నుంచి ఆమోదం పొందింది. కొత్త సంవత్ 2083ను పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన ప్రత్యేక మూరత్ ట్రేడింగ్‌లో సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. మధ్యాహ్నం 2:20 నుంచి 3:30 గంటల వరకు నిర్వహించిన ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 29 పాయింట్లు, నిఫ్టీ 44 పాయింట్లు నష్టపోయాయి. మూరత్ ట్రేడింగ్‌లో సూచీలు నష్టపోవడం 8 ఏళ్ల తర్వాత ఇప్పుడే. 2016, 2017లో వరుసగా రెండేళ్లు సూచీలు నష్టపోయాయి. 2018 నుంచి లాభపడుతూ వస్తున్నాయి.


5% ఉద్యోగులను తొలగించనున్న బోయింగ్ కమర్షియల్

వాషింగ్టన్(జనంసాక్షి):
అమెరికాకు చెందిన ప్రముఖ విమాన తయారీ సంస్థ బోయింగ్ లేఆఫ్‌లు ప్రకటించింది తమ వాణిజ్య విమానాల సిబ్బందిని సుమారు 5శాతం మేర తగ్గించనున్నట్లు తెలిపింది. సంస్థ తయారు చేస్తున్న బీ737 మ్యాక్స్ విమానాల ఉత్పత్తిని పెంచడంలో ఊహించిన దానికంటే తక్కువ పురోగతి ఉండడం, ఇతర సవాళ్ల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోయింగ్ వాణిజ్య విమానాల విభాగాధిపతి స్టెఫానీ పోప్ వెల్లడించారు. ప్రస్తుత తగ్గింపులో కొందరు పదవీ విరమణ ద్వారా బయటకు వెళ్లనుండగా.. మరికొందరికి లేఆఫ్‌లు ఇవ్వనున్నట్లు స్టెఫానీ స్పష్టం చేశారు. ఈ మేరకు సిబ్బందికి అంతర్గత మెమో పంపారు. 'విమానాల ఉత్పత్తి షెడ్యూళ్లను సర్దుబాటు చేయడం, ఉత్పత్తిని తగ్గించడం వల్ల మా వద్ద అవసరానికి మించిన సిబ్బంది ఉన్నారు. సవరించిన వ్యాపార ప్రణాళికకు అనుగుణంగా సిబ్బందిని సర్దుబాటు చేయాల్సి వచ్చింది. దీంతో సుమారు 5శాతం ఉద్యోగులను తగ్గించడానికి చర్యలు తీసుకోనున్నాం. దీనికి సంబంధించిన నోటిఫికేషన్లు డిసెంబర్‌లో ఉద్యోగులకు అందుతాయి'విమానాల ఉత్పత్తి షెడ్యూళ్లను సర్దుబాటు చేయడం, ఉత్పత్తిని తగ్గించడం వల్ల మా వద్ద అవసరానికి మించిన సిబ్బంది ఉన్నారు. సవరించిన వ్యాపార ప్రణాళికకు అనుగుణంగా సిబ్బందిని సర్దుబాటు చేయాల్సి వచ్చింది. దీంతో సుమారు 5శాతం ఉద్యోగులను తగ్గించడానికి చర్యలు తీసుకోనున్నాం. దీనికి సంబంధించిన నోటిఫికేషన్లు డిసెంబర్‌లో ఉద్యోగులకు అందుతాయి' అని అందులో పేర్కొన్నారు. 2027 ద్వితీయార్ధం వరకు ఉత్పత్తిని పెంచే అవకాశం లేదని బోయింగ్ సీఈఓ కెల్లీ ఓర్ట్‌బర్గ్ గత నెలలో పెట్టుబడిదారులకు తెలిపారు. విమాన రెక్కల తయారీలో జాప్యం కారణంగా విమానాల తయారీ నెమ్మదిగా సాగుతోందన్నారు. ప్రస్తుతం కంపెనీ నెలకు సుమారు 47 విమానాలను తయారు చేయడానికి ప్రయత్నిస్తోంది. 2027 ద్వితీయార్ధంలో నెలకు 52 విమానాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆస్ట్రేలియా జాతీయ విమానయాన సంస్థ క్వాంటాస్ ఎయిర్‌వేస్ 850 మంది ఉద్యోగులను తొలగించనుంది. టెక్ రంగంలో పెరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగానికి అనుగుణంగా తమ కార్యకలాపాలను క్రమబద్ధీకరించుకోవడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు కంపెనీ సీఈవో వెనిస్సా హడ్సన్ వెల్లడించారు. మరికొందరు ఉద్యోగులను కన్సల్టింగ్ సంస్థ యాక్సెంచర్‌కు అవుట్‌సోర్స్ చేయాలని యోచిస్తున్నట్లు ప్రకటించారు. మొదటి విడతలో ఫైనాన్స్, ప్రొక్యూర్‌మెంట్, హ్యూమన్ రిసోర్సెస్, మార్కెటింగ్ విభాగాలలోని సిబ్బందిని తొలగిస్తారు. కొన్ని పదవులను యాక్సెంచర్‌కు బదిలీ చేస్తారు. అయితే వాటిలో ప్రధానంగా భారత్‌కు చెందిన ఉద్యోగుల బృందాలు ఉండే అవకాశం ఉంది. ఈ కోతల్లో మొదటి విడత 2027 మధ్య ఉంటుందని హడ్సన్ పేర్కొన్నారు.



కొంపముంచిన 'ప్రేమ'..

30 నిమిషాల్లో రూ.70 వేల కోట్లు మటాష్..!





వాషింగ్టన్(జనంసాక్షి):
రిలేషన్‌షిప్, గూఢచర్యం వార్తలు ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ కొంపముంచాయి. ఆయన వ్యక్తిగత సంపద భారీగా క్షీణించింది. ట్రేడింగ్ ప్రారంభమైన 30 నిమిషాల్లోనే రూ.70 వేల కోట్లు కోల్పోవడంతో బిలియనీర్ల జాబితాలో పదో స్థానానికి పడిపోయారు. ఎన్విడియా సంస్థ ఏఐ రంగంలో అగ్రగామిగా ఉంది. ఆ సంస్థలో జెన్సన్ హువాంగ్ 3.5 శాతం వాటా ఉంది. కంపెనీలో ఆయనే అతిపెద్దవాటాదారు. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం ట్రేడింగ్ ప్రారంభమైన 30 నిమిషాల వ్యవధిలోనే ఆయన నికర ఆస్తి విలువ 7.4 బిలియన్ డాలర్లు (రూ.దాదాపు 70వేలకోట్లు) తగ్గి.. 154.7 బిలియన్ డాలర్లకు పడిపోయిందని ఫోర్బ్స్ గణాంకాలు వెల్లడించాయి. దాంతో ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో ఇంతకాలం 8వ స్థానంలో ఉన్న జెన్సన్.. 10వ స్థానానికి పడిపోయారు. బెర్క్‌షైర్ హాత్‌వే మాజీ సీఈఓ వారెన్ బఫెట్, ఒరాకిల్ సహ వ్యవస్థాపకుడు లారీ ఎలిసన్ ఆయన్నుదాటి ముందుకు వెళ్లిపోయారు. అమెరికా ఎన్నికల ప్రభావం, డేటా సెంటర్ల నిర్మాణంలో జాప్యం జరగొచ్చన్న భయాలు, మదుపర్ల లాభాల స్వీకరణతో ఎన్విడియా షేర్లు ఇప్పటికే క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి సమయంలో చైనా స్పై అలిస్ హువాంగ్ (ంశ్రీఱఃవ ష్ట్రబీజీనిణ)తో సీఈఓ రిలేషన్‌ను అంగీకరించడం, బోర్డు అంతర్గత విచారణకు ఆదేశించడం, గూఢచర్యం ఆరోపణలు జెన్సన్ భవితవ్యంపై ప్రశ్నలు మదుపర్లను కలవరానికి గురిచేశాయి. అమెరికా మార్కెట్లు ముగిసే సమయానికి కంపెనీ షేరు ధర నాలుగు శాతానికి పైగా నష్టపోయింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువతో పాటు హువాంగ్ వ్యక్తిగత సంపదా కరిగిపోయింది.

భార్య విడాకుల కేసు వేస్తే..
తన రిలేషన్‌షిప్‌పై భార్య లోరి హువాంగ్‌కు జెన్సన్ బహిరంగ క్షమాపణలు చెప్పారు ఇప్పుడు లోరి విడాకుల కేసు ఫైల్ చేస్తే.. ఆయనకు మరిన్ని చిక్కులు ఎదురుకానున్నాయి. కాలిఫోర్నియా చట్టాల ప్రకారం.. దంపతులు విడిపోతున్న సమయంలో వారు వివాహం తర్వాత సంపాదించిన ఆస్తిని ఇద్దరికీ సమానంగా పంచాల్సి ఉంటుంది. ఆ లెక్కన 70 బిలియన్ డాలర్లకుపైగా ఆమెకు అందొచ్చు. 1985లో వివాహం చేసుకున్న జెన్సన్, లోరి.. ప్రస్తుతం విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఎలాంటి సమాచారం లేదు.

జెన్సన్ భవితవ్యంపై ఊహాగానాలు..
ఎన్విడియా సీఈఓ భవితవ్యంపై విదేశీ మీడియాలో పలు ఊహాగానాలు వచ్చాయి. జెన్సన్ హువాంగ్ గూఢచర్యం ఉచ్చులో పడినప్పటికీ.. ఆయన ఉద్దేశపూర్వకంగా ఎలాంటి రహస్యాలు లీక్ చేయలేదని తేలితే ఆయన భవిష్యత్‌పై ఎలాంటి ఊగిసలాట ఉండదు. కానీ కంపెనీ నిబంధనలను కఠినతరం చేయొచ్చని తెలుస్తోంది. బయట నుంచి విమర్శలను తట్టుకునేందుకు ఆయన్ను పదవిలో కొనసాగించొచ్చు కానీ.. సున్నితమైన సమాచార మార్పిడి విషయంలో నిఘా పెరుగుతుందనే అంచనాలున్నాయి. కంపెనీ బోర్డుకు కీలక సమాచారం చెప్పకుండా జెన్సన్ దాచిపెట్టారని, విరుద్ధ ప్రయోజనాలకు పాల్పడ్డారని తేలితే ఆయన పదవి నుంచి వైదొలగాల్సిన పరిస్థితి రావొచ్చు. ఇలాగాకుండా ఎగుమతి నిబంధనలకు విరుద్ధంగా చైనాకు అధునాతన ఏఐ చిప్‌ల సాంకేతికత లీకైనట్లు తేలితే మాత్రం జెన్సన్‌కు అది క్లిష్ట పరిస్థితే అవుతుంది. ఆయన క్రిమినల్ విచారణను ఎదుర్కోవాల్సి రావొచ్చు. ప్రభుత్వం, క్లయింట్లు, పెట్టుబడిదారుల నుంచి ఒత్తిడి పెరిగితే ఎన్విడియా భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ఆయనే స్వచ్ఛందంగా రాజీనామా చేసే అవకాశం ఉంటుంది.

రూ.3 లక్షల కోట్లకు 'దివీస్'

హైదరాబాద్: ఔషధ రంగంలోని హైదరాబాద్ సంస్థ దివీస్ లేబొరేటరీస్ మరో ఘనత సాధించింది. కంపెనీ మార్కెట్ విలువ తొలిసారిగా రూ.3 లక్షల కోట్ల మైలురాయిని అధిగమించింది. రెండో త్రైమాసిక ఫలితాల అనంతరం షేరులో భారీగా కొనుగోళ్లు జరగడంతో సోమవారం ఈ స్థాయికి చేరింది. బీఎస్ఈలో ఇంట్రాడేలో షేరు 7 శాతం పెరిగి, రూ.11,818 జీవిత కాల గరిష్ఠాన్ని తాకింది. దీంతో కంపెనీ విలువ రూ.3.09 లక్షల కోట్లకు చేరింది. దేశంలోని అత్యంత విలువైన కంపెనీల్లో 30వ స్థానంలో, ఔషధ రంగంలో సన్ ఫార్మా తర్వాత రెండో స్థానంలో నిలిచింది. ఓఎన్‌జీసీ, భారత్ ఎలక్ట్రానిక్స్, బజాజ్ ఆటో, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి సంస్థలను అధిగమించింది. సోమవారం మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్ఈలో దివీస్ షేరు రూ.11,570 వద్ద స్థిరపడింది. కంపెనీ విలువ రూ.3,07,147.15 కోట్లుగా ఉంది.

రూ.8వేల కోట్ల నుంచి..
దివీస్ మార్కెట్ విలువ ప్రయాణం ఎంతో ఆసక్తికరమనే చెప్పొచ్చు. 2010లో సుమారు రూ.8వేల కోట్లుగా ఉన్న మార్కెట్ విలువ... 2020 డిసెంబరు 17న తొలిసారిగా రూ.లక్ష కోట్ల మైలురాయిని అధిగమించింది. అంతర్జాతీయ ఔషధ కంపెనీలకు ఏపీఐలు, ఔషధ ఇంటర్మీడియెట్ ఉత్పత్తుల సరఫరాలో సంస్థకు పెరిగిన గుర్తింపు, ఎగుమతుల విస్తరణ ఈ వృద్ధికి తోడ్పడ్డాయి. తర్వాతి దశలో మార్కెట్ విలువలో హెచ్చుతగ్గులు ఎదురైనా కంపెనీ మళ్లీ వృద్ధి బాట పట్టింది. 2026 జులై 29న షేరు ధర రూ.7,818.50కి చేరి, కంపెనీ విలువ రూ.2.07 లక్షల కోట్ల స్థాయిని మించింది. ఆరేళ్లలో రూ.లక్ష కోట్ల నుంచి రూ.2 లక్షల కోట్లకు చేరుకోగా, ఇప్పుడు కేవలం 71 ట్రేడింగ్ రోజుల్లోనే మరో రూ.లక్ష కోట్ల మార్కెట్ విలువను జోడించుకొని, రూ.3 లక్షల కోట్ల క్లబ్‌లో స్థానం సంపాదించింది. ఏప్రిల్ 2న నమోదైన 52 వారాల కనిష్ఠ ధర రూ.5,648 నుంచి 109.2 శాతం పెరిగి నవంబరు 9 నాటి గరిష్ఠ ధర రూ.11,818కు చేరడం గమనార్హం. కంపెనీ వృద్ధిలో కస్టమ్ సింథసిస్ (సీఎస్), సీడీఎంఓ



(ఒప్పంద అభివృద్ధి, తయారీ) వ్యాపారాలు కీలకంగా మారాయి. అంతర్జాతీయ ఔషధ సంస్థల కోసం కొత్త ఔషధాల అభివృద్ధి నుంచి వాణిజ్య స్థాయి తయారీ వరకూ సేవలు అందిస్తోంది. రెండో త్రైమాసికంలో కంపెనీ రూ.3,770 కోట్ల ఆదాయంపై రూ.1,127 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది.

కాకినాడ యూనిట్ కీలకం..
ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ తయారీ కేంద్రం కంపెనీ విస్తరణలో కీలకంగా మారుతోంది. ఇక్కడి నుంచి ముడి పదార్థాల లభ్యత, తయారీ సామర్థ్యం, వ్యయ నియంత్రణ మెరుగుపడుతున్నాయి. పెప్టైడ్స్, సీఎస్, న్యూట్రాస్యూటికల్స్ విభాగాల్లో మరిన్ని అవకాశాలను అందిపుచ్చుకునేందుకు పెట్టుబడులు పెడుతోంది. వార్షిక మూలధన వ్యయాన్ని సుమారు రూ.2,000 కోట్ల స్థాయిలో కొనసాగించాలని యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకొంది. ప్రపంచ ఔషధ సరఫరా వ్యవస్థలో చైనా వెలుపల ప్రత్యామ్నాయ తయారీ సంస్థల కోసం కంపెనీలు చూస్తుండటమూ దివీస్‌కు అనుకూలంగా మారుతోంది. అంతర్జాతీయ వినియోగదారులతో దీర్ఘకాలిక సంబంధాలు, కొత్త ఔషధాల తయారీ ప్రాజెక్టులు, పెప్టైడ్స్ సామర్థ్య విస్తరణ భవిష్యత్తు వృద్ధికి తోడ్పడనున్నాయి.

విదేశీ పెట్టుబడులు పెరిగినా రూపాయి పుంజుకోకపోవచ్చు

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ నివేదిక అంచనాలు

ముంబై(జనంసాక్షి): విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్ల (ఎఫ్‌పీఐలు) పెట్టుబడులు పుంజుకున్నప్పటికీ డాలర్‌తో పోలిస్తే రూపాయి పుంజుకోవడం కష్టమేనని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఎకనామిక్ రీసెర్చ్ నివేదిక వెల్లడించింది. ఫార్వర్డ్ మార్కెట్‌లో ఆర్‌బీఐ భారీ నెట్ షార్ట్ పొజిషన్ ఇందుకు కారణమని తెలిపింది. 2026 సెప్టెంబరుకు ఆర్‌బీఐ ఫార్వర్డ్ బుక్‌లో నికర డాలర్ షార్ట్ పొజిషన్ 239 బిలియన్ డాలర్లకు చేరింది. బై–సెల్ స్వాప్స్ మెచ్యూర్ అయినప్పుడు మార్కెట్‌కు తిరిగి డాలర్లను చెల్లించాల్సి ఉంటుంది. దీని వల్ల మార్కెట్‌లోకి వచ్చే పెట్టుబడుల నుంచి ఆర్‌బీఐ డాలర్లను సమీకరించాల్సి రావడంతో, డాలర్/రూపాయి మారకపు విలువ గణనీయంగా పుంజుకోవడానికి ఆస్కారం ఉండదని విశ్లేషించింది. ఈ 239 బిలియన్ డాలర్లలో ఏడాదిలోపు కాలవ్యవధి పూర్తయ్యే మొత్తం 40 బిలియన్ డాలర్లుగా ఉంది. 1–3 ఏళ్ల కాలపరిమితిలో 56 బి.డాలర్లు, 3–5 ఏళ్లలో 143 బిలియన్ డాలర్లు తిరిగి చెల్లించాలి. అమెరికా ట్రెజరీ రాబడులు అధికంగా ఉండటం, అంతర్జాతీయ పెట్టుబడుల కోసం అమెరికా నుంచి పోటీ నేపథ్యంలో రూపాయిపై మధ్యకాలంలో ఒత్తిడి కొనసాగనుంది.

సీఈఓ సంబంధంపై విచారణ.. ఎన్విడియా విలువ రూ.18 లక్షల కోట్లు ఆవిరి

వాషింగ్టన్(జనంసాక్షి):
ఓ కంపెనీ సీఈఓ చేసిన ఒక్క అనైతికపనితో ఇన్వెస్టర్లకు బిలియన్ల కొద్దీ నష్టం వాటిల్లింది. ఎన్విడియా సీఈఓ వివాహేతర సంబంధం, గూఢచర్యం ఆరోపణల్లో చిక్కుకోవడం ఇప్పుడు టెక్ రంగాన్ని కుదిపేస్తోంది. వీటిపై ఎన్విడియా బోర్డు అంతర్గత విచారణ మొదలుపెట్టింది. జాతీయ భద్రత లేక కంపెనీకి సంబంధించి రహస్యాలేవీ లీక్ అవ్వలేదని బోర్డు భరోసా ఇచ్చింది. అయినా ఫలితం లేకపోయింది. ఈ మాటలేవి మదుపర్ల ఆందోళనను తగ్గించలేదు. దాంతో సంస్థ షేర్లు భారీ పతనాన్ని చవిచూశాయి. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం అమెరికా మార్కెట్లు ముగిసే సమయానికి షేరు ధర 4.27 శాతం పతనమై, 178.67 వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో కొంత సేపు దాదాపు 8 శాతానికి పైగా పడింది. ఈ క్షీణతతో ఎన్విడియా మార్కెట్ విలువలో రూ.18 లక్షల కోట్లకు పైగా సంపద ఆవిరైంది. జెన్సన్ హువాంగ్ ఎన్విడియా సీఈఓ మాత్రమే గాకుండా.. ఏఐ విప్లవంలో కీలక వ్యక్తిగా పరిగణిస్తుంటారు. ఒకవేళ ఆయనపై విచారణ తీవ్రమై పదవికి ముప్పు వస్తే కంపెనీ భవిష్యత్తు ఏంటనే భయం షేర్ల అమ్మకాలకు కారణమైంది. అంతర్గత, ప్రభుత్వ విచారణలతో పాటు ఏఐ పెట్టుబడులపై సందేహాలు కూడా ఎన్విడియా షేర్ల పతనానికి దారితీసింది. డెమోక్రాట్ల విజయంలో డేటా సెంటర్ల నిర్మాణం, విద్యుత్తు వినియోగంపై కొత్త నిబంధనలు రావొచ్చనే భయాలు తోడయ్యాయి. ఏఐపై భారీ పెట్టుబడులు సమీపకాలంలో లాభాలను ఇస్తాయా..? అనే అనుమానం ఎలాగూ ఉంది. అంతర్గత, ప్రభుత్వ విచారణలతో పాటు ఏఐ పెట్టుబడులపై సందేహాలు కూడా ఎన్విడియా షేర్ల పతనానికి దారితీసింది. డెమోక్రాట్ల విజయంలో డేటా సెంటర్ల నిర్మాణం, విద్యుత్తు వినియోగంపై కొత్త నిబంధనలు రావొచ్చనే భయాలు తోడయ్యాయి. ఏఐపై భారీ పెట్టుబడులు సమీపకాలంలో లాభాలను ఇస్తాయా..? అనే అనుమానం ఎలాగూ ఉంది.

సీఈఓకు ఆమె స్పై అని తెలియదు: ట్రంప్

అంతర్గత విచారణ నేపథ్యంలో సీఈఓ జెన్సన్ భవితవ్యంపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ చర్చ హాస్యాస్పదమని టెక్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా హువాంగ్‌కు మద్దతుగా నిలిచారు. చైనా స్పై, సీఈఓకు మధ్య ఉన్న సంబంధంపై ఎఫ్‌బీఐ దర్యాప్తు చేస్తోందని చెప్పారు. తాను హువాంగ్‌తో మాట్లాడానని మీడియాకు వెల్లడించారు. "నేను ఆయన్ను ఒక ప్రశ్న అడిగాను. ఆమె గూఢచారి అని నీకు ఏమైనా తెలుసా..? అని ప్రశ్నించాను. నాకు ఆ విషయం అసలు తెలియదని సీఈఓ సమాధానమిచ్చారు. ఆ మాటలను నేను నమ్ముతున్నాను" అని ట్రంప్ పేర్కొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
11 నవంబర్ 2026



168 మంది లబ్ధిదారులకు రూ.39.59 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కరీంనగర్ టౌన్, నవంబర్ 10, (జనంసాక్షి) : పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ నియోజక వర్గానికి చెందిన 168 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.39 లక్షల 59 వేల విలువైన చెక్కులను అందజేశారు. అనారోగ్య సమస్యలతో వైద్య చికిత్సలు చేయించుకుంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించి నందుకు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

త్వరలో కరీంనగర్‌లో లక్ష మందితో 'మహా పాదయాత్ర"

- మహా పాదయాత్రకు హాజరు కానున్న బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్
- దేశవ్యాప్తంగా చర్చ జరిగేలా అంగరంగ వైభవంగా పాదయాత్రకు ఏర్పాట్లు
- సర్ పేరిట రాజ్యాంగ సంస్థల పై విపక్షాల కుట్రలను తిప్పికొట్టాల్సిందే
- కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కోర్ కమిటీతో కేంద్ర మంత్రి బండి సంజయ్ భేటీ



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 10 (జనంసాక్షి) : భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నితిన్ నబిన్ అతి త్వరలో కరీంనగర్ కు రానున్నారు. 'సర్' పేరిట రాజ్యాంగ సంస్థల పై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు నిర్వహించే పాదయాత్రకు హాజరై ప్రసంగించనున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ తొలిసారి కరీంనగర్ రానున్న నేపథ్యంలో కనీవినీ ఎరగని రీతిలో "మహా పాదయాత్ర'ను సక్సెస్ చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయించారు. అందులో భాగంగా కనీసం లక్ష మందితో కరీంనగర్ లో "మహా పాదయాత్ర" చేసేందుకు సిద్ధమయ్యారు. గాంధీ సర్కిల్, వైశ్యా భవన్ నుండి టవర్ సర్కిల్ మీదుగా కమాన్ దాకా నిర్వహించే ఈ "మహా పాదయాత్ర"లో లక్ష మందితో కలిసి నితిన్ నబిన్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, బండి సంజయ్ అడుగులో అడుగు వేయనున్నారు. ఈ నేపథ్యంలో "మహా పాదయాత్ర" ఏర్పాట్లపై చర్చించేందుకు మంగళవారం రోజు ఎంపీ కార్యాలయంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కోర్ కమిటీ నేతలతో కేంద్ర మంత్రి బండి సంజయ్ సమావేశమయ్యారు. కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు సాయిని మల్లేశం, రెడ్డబోయిన గోపీ, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, గంగాడి క్రిష్ణారెడ్డి, సీనియర్ నేతలు కోమల అంజనేయులు, నల్లాల ఓదేలు, మోహన్ రెడ్డి, బోయినిపల్లి ప్రవీణ్ రావు, గుజ్జ శ్రీను, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కోహెడ వెంకన్న, తిరుపతిరెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ... నితిన్ నబిన్ తొలిసారి కరీంనగర్ రానున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా కరీంనగర్ పేరు మారుమోగేలా "మహా పాదయాత్ర"ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 'సర్' పై కాంగ్రెస్, ఇండీ కూటమి పేరుతో విపక్షాలు లేనిపోని దుష్ప్రచారం చేస్తూ ఎన్నికల సంఘాన్ని నీరుగార్చే కుట్రలతో రాజ్యాంగ సంస్థలపై దాడి చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకే నితిన్ నబిన్ కరీంనగర్ వస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న "మహా పాదయాత్ర" ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని కనీసం లక్ష మంది ఈ యాత్రకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో పోలింగ్ బూత్ కేంద్రాల నుండి శక్తి కేంద్రాలు, మండలాల వారీగా సమావేశాలు నిర్వహించాలని కోరారు. మీడియా, సోషల్ మీడియా ద్వారా మహా పాదయాత్రపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.

పిఎన్‌బి మెట్‌లైఫ్ కంపెనీలో ఉద్యోగాల భర్తీకి ఈ నెల 13న జాబ్ మేళా

- జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్



పెద్దపల్లి, నవంబర్ 10 (జనంసాక్షి) : జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు పిఎన్ బి మెట్ లైఫ్ (పి ఎన్ బి మెట్ లైఫ్) కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 13వ తేదీ శుక్రవారం రోజున జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం,తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సమన్వయంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు లిజిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్‌లి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పిఎన్బి మెట్ లైఫ్ సంస్థలో మొత్తం 700 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఇందులో లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ 150, చీఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ 100,డిస్ట్రిబ్యూషన్ మేనేజర్ 150,లైఫ్ పోర్టు పోలియో మేనేజర్ 300 ఉద్యోగాలు ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ ,పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హత కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు వయస్సు 25 నుండి 60 సంవత్సరాల మధ్య ఉన్నవారు ఈ ఉద్యోగాలకు అర్హులని, ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరానికి రూ. 1.5 లక్షల నుండి రూ. 3.6 లక్షల వరకు వేతనంతో పాటు ఇన్సెంటివ్‌లు అందజేయనున్నట్లు, పెద్దపల్లి, రామగుండం, గోదావరిఖని, మంథని, మంచిర్యాల, కరీంనగర్ ప్రాంతాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు నవంబర్ 13న ఉదయం 10:00 గంటలకు తమ అప్‌డేటెడ్ బయోడేటా/రెజ్యూమే విద్యార్హతల సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు అనుభవం ఉంటే ఎక్స్‌పీరియన్స్ లెటర్‌తో పెద్దపల్లి టాస్క్ రీజినల్ సెంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) లో తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441, 9182117078 ఫోన్ సంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అభివృద్ధి పనుల పేరుతో పర్యావరణ విధ్వంసం

- కాలుష్య నియంత్రణ మండలికి విద్యార్థుల ఫిర్యాదు
- శాతవాహన యూనివర్సిటీలో తవ్వకాలు, చెట్ల నరికివేతపై విచారణ జరపాలి

కరీంనగర్ టౌన్, నవంబర్ 10, (జనం సాక్షి) : శాతవాహన విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అభివృద్ధి పనుల పేరుతో జరుగుతున్న భారీ తవ్వకాలు, మట్టి తరలింపు, చెట్ల నరికివేతపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. క్యాంపస్‌లో పర్యావరణానికి జరుగుతున్న నష్టంపై తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేశారు. విశ్వవిద్యాలయంలో గ్యాలరీ, న్యాయ కళాశాల, సింథటిక్ ట్రాక్ నిర్మాణ పనుల పేరుతో సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో భారీగా తవ్వకాలు చేపట్టి విలువైన మట్టిని తరలిస్తున్నారని, ఎన్నో ఏళ్ల నాటి వృక్షాలను నరికివేస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. దీనివల్ల దుమ్ము, శబ్ద కాలుష్యంతో పాటు సహజ పర్యావరణం, జీవవైవిధ్యం దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో క్యాంపస్‌లో నెమళ్లతో పాటు వివిధ రకాల పక్షులు, వన్యప్రాణులు కనిపించేవని, ప్రస్తుతం వాటి సహజ ఆవాసాలు కనుమరుగవుతున్నాయని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు విశ్వవిద్యాలయాన్ని సందర్శించి తవ్వకాలు, మట్టి తరలింపు, చెట్ల నరికివేత వల్ల కలుగుతున్న పర్యావరణ నష్టాన్ని పరిశీలించాలని కోరారు. నిర్మాణ పనులకు సంబంధించిన అనుమతులు, పర్యావరణ నిబంధనల అమలుపై విచారణ జరిపి ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనుల పేరుతో ప్రకృతిని నాశనం చేయకుండా విశ్వవిద్యాలయ పచ్చదనాన్ని, జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌యూ జేఏసీ చైర్మన్ కరికే మహేష్, ఎస్‌యూ అధ్యక్షుడు కేశవ్, ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ శివాజీ, లక్ష్మణ్ సాయి, ఎస్‌యూ ఉపాధ్యక్షుడు శ్రీధర్, లైబ్రరీ ఇన్‌చార్జ్ శంకర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను
రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం
- 7 గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

చిగురుమామిడి నవంబర్ 10 (జనంసాక్షి): రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్ స్పష్టం చేశారు.మంగళవారం మండలంలోని సీతారాంపూర్, రేకొండ, బొమ్మనపల్లి, నవాబుపేట, ఉల్లంపల్లి, రామంచ, ముల్కనూర్ తదితర గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారికంగా వారు ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కేంద్రాల వద్ద తాగునీరు, నీడ, తార్పాలిన్లు వంటి అవసరమైన అన్ని వసతులను కల్పించినట్లు పేర్కొన్నారు.బొమ్మనపల్లి,ఉల్లంపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాల్లో సర్పంచులు గోగూరి లక్ష్మి మురహరి రెడ్డి, కొంకట మౌనిక,గూళ్ళ రజిత రాజు, ఒంటెల కిషన్ రెడ్డి,అలువాల శంకర్,సాంబారి భారతమ్మ కొమురయ్య,ఐకెపి ఎపిఎం రజిత,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి,సాంబారి బాబు,ఉపసర్పంచులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,కాసర్ల హరీష్, బిల్లా సంతోష్ రెడ్డి,శ్రీనివాస్, పైడిపల్లి వెంకటేష్ గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్లు పోటు మల్లారెడ్డి, కుతాటి తిరుపతి,పిల్లి కొమరయ్య,చాడ మహిపాల్ రెడ్డి,మర్రి శ్రీనివాస్,రేకొండ డీసీఎంఎస్ నిర్వాకుడు దొడ్ల తిరుపతిరెడ్డిలతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఆయా గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిన్నారుల పోషణ.. పంట మార్పిడిపై కలెక్టర్ దిశానిర్దేశం

- సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- అంగన్వాడీ పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- పంట మార్పిడితో రాజేశ్వరరావు కాలనీ ఆదర్శంగా నిలవాలి
- విజయవంతమైన రైతులకు సన్మానం చేస్తా: కలెక్టర్



గంభీరావుపేట, నవంబర్ 10 (జనంసాక్షి): చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారంతో పాటు వ్యవసాయంలో పంట మార్పిడికి ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. గంభీరావుపేట మండలం గజసింగవరం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన 'ప్రతి మంగళవారం 10 నిమిషాలు' కార్యక్రమంలో ఆమె పాల్గొని చిన్నారుల ఎత్తు, బరువు పరిశీలించారు. వైద్య శిబిరాన్ని సందర్శించి గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. పోషకాహార పదార్థాల ప్రదర్శనను తిలకించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎదుగుదల లోపించిన చిన్నారులకు బాల భరోసా, ఆర్‌బీఎస్‌కే ద్వారా వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. అనంతరం రాజేశ్వరరావు కాలనీ రైతు వేదికలో నిర్వహించిన పంట మార్పిడి కార్యక్రమంలో పాల్గొన్నారు. గతంలో మండలంలోనే తొలిసారిగా సమైక్య భవనం నిర్మించుకున్న ఈ కాలనీ వ్యవసాయంలోనూ ఆదర్శంగా నిలవాలని కోరారు. పంట మార్పిడిని విజయవంతంగా ఆచరించే రైతులను శాలువాలతో సన్మానిస్తానని ప్రకటించారు. అనంతరం వరి పొలాలను పరిశీలించి రైతులతో సాగు వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి హనుమంతు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మారుతిరెడ్డి, ఎంపీడీవో రాజేందర్, సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల తదితరులు పాల్గొన్నారు.

వెరిఫికేషన్‌లో జాప్యం వద్దు.. వేగం పెంచాలి!

స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీపీ

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 10 (జనంసాక్షి): వివిధ రకాల పోలీస్ వెరిఫికేషన్ ప్రక్రియలను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించి పనితీరును తెలుసుకున్నారు. పాస్‌పోర్టు వెరిఫికేషన్, ఉద్యోగ ధ్రువీకరణ, పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి ధ్రువపత్రాలు జారీ చేయాలన్నారు. సోషల్ మీడియా విభాగం పనితీరు, క్షేత్రస్థాయి అధికారుల కార్యాచరణను సమీక్షించారు. క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సమాచార సేకరణను వేగవంతం చేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులపై సత్వరమే స్పందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ అనిల్, డీవీవో విరాజ్, ఎస్సైలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్‌లో తెలంగాణ మహిళల ఎమర్జింగ్ స్టార్స్ టీ-20 టోర్నమెంట్

ఈ నెల 11 నుంచి 21 వరకు పోటీలు.. 120 మంది క్రీడాకారిణుల పాల్గొనడం

కరీంనగర్ టౌన్, (జనంసాక్షి) : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ (కేడీసీఏ) నిర్వహణలో తెలంగాణ మహిళల ఎమర్జింగ్ స్టార్స్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 11 నుంచి 21 వరకు జరగనుంది. ఈ విషయాన్ని కేడీసీఏ అధ్యక్షుడు వి. ఆగంరావు, ప్రధాన కార్యదర్శి పి. మనోహర్‌రావు తెలిపారు.ఈ టోర్నమెంట్‌లో తెలంగాణలోని పాత జిల్లాల నుంచి సుమారు 120 మంది మహిళా క్రీడాకారిణులు పాల్గొననున్నారు. యువ క్రీడాకారిణుల్లోని ప్రతిభను వెలికితీసి, వారికి రాష్ట్రస్థాయిలో మెరుగైన అవకాశాలు కల్పించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతిరోజూ కరీంనగర్‌లోని అలుగునూరు విజేఆర్ గ్రౌండ్‌లో ఉదయం రెండు మ్యాచ్‌లు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సిద్ధిపేటలో మరో రెండు మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో మహిళా క్రికెట్ అభివృద్ధికి ఈ టోర్నమెంట్ దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

విద్యాభివృద్ధికి.. ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

- విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ
- పాఠశాల సమస్యల పరిష్కారానికి హామీ
- సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులు
- అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎంపీ వంశీకృష్ణ





పెద్దపల్లి, నవంబర్ 10 (జనంసాక్షి): విద్యార్థుల విద్యాభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. మంగళవారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. విద్యార్థులతో ముచ్చటించి చదువులు, పాఠశాల సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య, ఉపాధ్యాయుల కొరతను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయన దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా స్థాయి తెలుగు వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని సాయి విజ్ఞతకు సైకిల్ బహుమతిగా అందజేస్తానని ప్రకటించారు. పాఠశాల సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నిధులు కేటాయించడంతో పాటు వాటర్ ప్లాంట్, అదనపు తరగతి గదుల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. కాకా గ్రోత్ ఫండ్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు.

అనంతరం ఎలిగేడు మండల కేంద్రంలో రూ.5 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని గతంలో కాలనీవాసులు తన దృష్టికి తీసుకురావడంతో నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పనులకు శంకుస్థాపన చేయడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

బైక్‌ల దొంగతనానికి పాల్పడిన అంతర్ జిల్లా దొంగను అరెస్టు చేసిన ధర్మారం పోలీసులు

వివరాలు వెల్లడించిన పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ

పెద్దపల్లి,నవంబర్ 10(జనంసాక్షి) : పలు ప్రాంతాల్లో హైవే రోడ్డుకు పార్కు చేసిన బైక్ లనే ఎంచుకొని దొంగతనానికి పాల్పడిన అంతర్ జిల్లా వ్యక్తిని ధర్మారం పోలీసులు గుర్తించి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మంగళవారం పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ మీడియా సమావేశంలో వెల్లడించారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన కండ్లే బాపన్న అనే వ్యక్తి కూలి పని చేస్తూ భార్య పిల్లలతో జీవించేవాడని కూలి పని డబ్బులు సరిపోక పోవడంతో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది అని తెలిపారు. ఇటీవల ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన రాజయ్య అనే వ్యక్తి తన బైక్ దొంగతనానికి గురి అయిందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దపల్లి సిఐ కే. ప్రవీణ్ కుమార్ ధర్మారం ఎస్ ఐ శ్రీకాంత్ తో పాటు పలువురు పోలీస్ బృందం అప్రమత్తమై చోరీ చేదించడంపై దృష్టి పెట్టారు.మంగళవారం మండల కేంద్రంలోని జక్కన్న పల్లి వద్ద పోలీసులు తన కీలు నిర్వహిస్తున్న సమయంలో బాపన్న అనే వ్యక్తి బైక్ ను చోరీ చేస్తుండగా రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నట్లు ఎసిపి తెలిపారు.విచారణలో తాను చేసిన దొంగతనాలకు అంగీకరించినట్లు తెలిపారు. హైవే రోడ్డు ఎంచుకొని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది అన్నారు. నిందితుడి నుండి10 పది బైకులు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు పంపినట్లు తెలిపారు.పెద్దపల్లి సిఐ కే ప్రవీణ్ కుమార్ ను ధర్మారం.ఎస్ ఐ శ్రీకాంత్ ను అభినందించారు.చాకచక్యంగా వ్యవహరించి కేసు ను చేదించిన సిబ్బందికి రీవార్డులు అందించి అభినందించారు.

రోడ్డు భద్రత.. వైద్యం.. బియ్యం ధరలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

- ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి
- బియ్యం కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు
- 50 దుకాణాల్లో తనిఖీలు.. 9 కేసులు నమోదు



పెద్దపల్లి, నవంబర్ 10 (జనంసాక్షి): జిల్లాలో ప్రజా భద్రత, వైద్య సేవలు, నిత్యావసర సరుకుల ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించాలని, బియ్యం వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని స్పష్టం చేశారు.

సమీకృత కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి రోడ్డు భద్రతపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని జంక్షన్ల వద్ద ఆక్రమణలు తొలగించి, ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా రోడ్ల విస్తరణ చేపట్టాలని సూచించారు. వీధి వ్యాపారులతో సమన్వయం చేసుకోవాలని, డివైడర్లు, యూటర్న్‌లను పరిశీలించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల వద్ద స్కూల్‌జోన్ బోర్డులు, రహదారులపై రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని, రామగుండంలో అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు అమర్చేందుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. రోడ్లపై పశువులను వదిలే వారికి రూ.10 వేల జరిమానా విధించి గోశాలలకు తరలించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ లేకుండా ప్రయాణించడం, మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం, త్రిబుల్ రైడింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హిట్ అండ్ రన్ బాధితులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అనంతరం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఓపీ వార్డులు, లేబర్ రూమ్, క్యాజువాలిటీ, ఆపరేషన్ థియేటర్, ఐసీయూ విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందులు, పరికరాల లభ్యతపై ఆరా తీశారు. ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్యం అందించాలని, పేదలకు ప్రభుత్వ వైద్య పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాలని ఆదేశించారు. రోగులకు అందించే ఆహారం నాణ్యంగా ఉండాలని, వంటశాల, వార్డులు, మరుగుదొడ్లు, ఆసుపత్రి పరిసరాల్లో పారిశుద్ధ్యం పక్కాగా నిర్వహించాలని సూచించారు. రోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వైద్యులు, సిబ్బందికి తెలిపారు.మరోవైపు జిల్లాలో బియ్యం కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. బీపీటీ/కేఎన్ఎం రకం బియ్యం మిల్లు వద్ద కిలో రూ.62, హోల్‌సేల్ రూ.64, రిటైల్ రూ.66గా నిర్ణయించినట్లు తెలిపారు. ఆర్ఎన్ఆర్/తెలంగాణ సోనా రకం ధరలు వరుసగా రూ.70, రూ.72, రూ.74గా, హెచ్ఎంటీ/జైశ్రీరామ్ రకం ధరలు రూ.75, రూ.77, రూ.79గా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ధరలకు మించి విక్రయించరాదని స్పష్టం చేశారు. ప్రతి దుకాణం ఎదుట ధరలు, రోజువారీ నిల్వల వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలని, కొనుగోళ్లు, అమ్మకాల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. 26 కిలోల బస్తా పేరుతో తక్కువ బరువు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నవంబర్ 4 నాటికి జిల్లా వ్యాప్తంగా 50 దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనలపై 9 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, అక్రమ నిల్వలు, తూకాల్లో మోసాలు, అధిక ధరల విక్రయాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశ

యాదవుల సంస్కృతికి దర్పణం 'సదర్' సంబరం!

- అల్వాల్‌లో ఘనంగా దున్నపోతుల ప్రదర్శన
- ఉత్తమ జీవాలకు బహుమతులు.. నిర్వాహకులకు సన్మానం
- హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



అల్వాల్, నవంబర్ 10 (జనంసాక్షి) : యాదవుల ఆత్మగౌరవం, పశుపోషణ వైభవానికి ప్రతీకగా నిలిచే 'సదర్' ఉత్సవాలు అల్వాల్‌లో మంగళవారం కన్నులపండువగా సాగాయి. దీపావళి మరుసటి రోజు సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా పెంచిన భారీ దున్నపోతులను రంగురంగుల పూలదండలు, గజ్జెల పట్టీలు, నెమలి పించాలతో ముస్తాబు చేసి ప్రదర్శించారు. డప్పుచప్పుళ్లు, తీన్‌మార్ దరువుల నడుమ యువత చేసిన నృత్యాలు, దున్నపోతుల విన్యాసాలు స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పశుసంపదపై అనుబంధాన్ని, సామాజిక ఐక్యతను చాటిచెప్పేలా వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అతిథిగా విచ్చేసి సందడి చేశారు. నిర్వాహకులు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ దున్నపోతుల యజమానులకు బహుమతులు అందజేశారు. సంప్రదాయ వారసత్వాన్ని కాపాడుతూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన యాదవ సంఘం ప్రతినిధులను, నిర్వాహక కమిటీ సభ్యులను మచ్చబొల్లారం మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్‌నాథ్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, యాదవ సంఘం నాయకులు, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మహిళా ప్రొఫెసర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నేతల నిరసన

- కార్తిక్ రెడ్డి సహా పలువురి అరెస్టు

రాజేంద్రనగర్, నవంబర్ 10 (జనంసాక్షి) : రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మహిళా ప్రొఫెసర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మంగళవారం యూనివర్సిటీలో నిరసనలో పాల్గొని బాధిత మహిళా ప్రొఫెసర్‌ను పరామర్శించారు. నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు. మహిళా ప్రొఫెసర్లకు న్యాయం చేయాలని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వీసీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మహిళా నాయకులు, కార్యకర్తలు యూనివర్సిటీకి వెళ్లారు. యూనివర్సిటీలో అసలేం జరుగుతోంది, ఫ్యాకల్టీ సభ్యుల అభిప్రాయాలు ఏమిటనే విషయాలను తెలుసుకునేందుకు వెళ్లిన



తమను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని కార్తిక్ రెడ్డి తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. యూనివర్సిటీలో పరిస్థితులను తెలుసుకునేందుకు వెళ్లిన తమను నిరసనకారులుగా చిత్రీకరించి అరెస్టు చేయడం అన్యాయమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు, ఆందోళనలు తెలిపే హక్కును కూడా అడ్డుకుంటోందని విమర్శించారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లే ప్రతిపక్ష నాయకులను పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు.

ఇదే ఆందోళనలో తెలంగాణ రాష్ట్ర సేన నాయకులు సైతం పాల్గొనగా పోలీసులు వారిని కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు వీసీ అల్దాస్ జానయ్యకు మద్దతుగా నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు స్పందించారు. బదిలీ వ్యవహారంలో భాగంగానే వీసీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొంటూ వ్యవసాయ కళాశాలలో అధ్యాపకులు, ఉద్యోగులు సమావేశమయ్యారు. వీసీపై వచ్చిన ఆరోపణలను వారు ఖండించారు. దీంతో యూనివర్సిటీలో ఒకవైపు మహిళా ప్రొఫెసర్‌కు న్యాయం చేయాలని నిరసనలు, మరోవైపు వీసీకి మద్దతుగా ఉద్యోగ సంఘాల సమావేశాలు జరగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాగా, మహిళా ప్రొఫెసర్ చేసిన ఫిర్యాదుపై స్పందించిన రాష్ట్ర మహిళా కమిషన్ వీసీకి నోటీసులు జారీ చేసి నవంబర్ 12న మధ్యాహ్నం విచారణకు హాజరుకావాలని దీంతో మహిళా ప్రొఫెసర్ ఫిర్యాదు, వీసీపై చర్యల డిమాండ్, యూనివర్సిటీలో కొనసాగుతున్న నిరసనలు చర్చనీయాంశంగా మారాయి. ఈ నిరసనల్లో బీఆర్ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, రాఘవేందర్ యాదవ్, యాదయ్య, దుర్గేష్, రాము యాదవ్, నవీన్ కుమార్, గౌతమ్ తదితర బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో భారీ అగ్నిప్రమాదం..

- అలంకరణ సామగ్రి షెడ్డు దగ్ధం
- సాయిచిత్ర నగర్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు..
- లక్షలాది రూపాయల ఆస్తి నష్టం
- హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది

ఉప్పల్, నవంబర్ 10 (జనం సాక్షి) : ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయిచిత్ర నగర్ కాలనీలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కాలనీలోని స్ట్రీట్ నంబర్ 5లో అలంకరణ సామగ్రి నిల్వ ఉంచిన ఓ షెడ్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగి కొద్దిసేపట్లోనే తీవ్రంగా వ్యాపించాయి. ఈ ప్రమాదంతో కాలనీవాసులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. షెడ్డులో పెద్ద మొత్తంలో అలంకరణ వస్తువులు, వినోద కార్యక్రమాలకు ఉపయోగించే సామగ్రి నిల్వ ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. కాచిగూడ బసంత్ కాలనీకి చెందిన ఆదిత్య జైన్ సాయిచిత్ర నగర్ కాలనీలోని స్ట్రీట్ నంబర్ 5లో ఓ షెడ్డును అద్దెకు తీసుకున్నారు. అందులో వివిధ వినోద కార్యక్రమాలు, శుభకార్యాలు, ఇతర వేడుకలకు సంబంధించిన సామగ్రితో పాటు వివిధ రకాల అలంకరణ వస్తువులను నిల్వ ఉంచారు. ఈ క్రమంలో అనూహ్యంగా షెడ్డులో మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతాల్లో పొగ దట్టంగా అలుముకుంది. మంటలు ఒక్కసారిగా ఎగిసిపడటంతో స్థానికులు అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు చర్యలు చేపట్టారు. కొంతసేపు శ్రమించిన అనంతరం మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదం మరింత విస్తరించకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పరిసర ప్రాంతాలకు మంటలు వ్యాపించే ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో షెడ్డులో నిల్వ ఉంచిన అలంకరణ సామగ్రి, వినోద కార్యక్రమాలకు ఉపయోగించే



వస్తువులు భారీగా దగ్ధమైనట్లు తెలుస్తోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం లక్ష రూపాయలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. అయితే పూర్తిస్థాయి నష్టం ఎంతమేర జరిగిందనే విషయం ఇంకా తెలియాల్సి ఉంది. మరోవైపు టపాసులు కాల్చడం వల్లే షెడ్డులో మంటలు చెలరేగి ఉంటాయనే అనుమానాలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రమాదానికి గల అసలు కారణాలు ఇంకా నిర్ధారణ కాలేదు. అగ్నిప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై సంబంధిత అధికారులు విచారణ చేపడితే పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు.

డిసెంబర్ 15 నుంచి ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె



తాండూరు, నవంబర్ 10 (జనంసాక్షి) : ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనం రూ.18,000 చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ 2026 డిసెంబర్ 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెలో పాల్గొననున్నట్లు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు బి ఆర్ టి యు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు వికారాబాద్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశా వర్కర్లతో ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకుంటూ కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఆశా వర్కర్లు ప్రజలకు నిరంతరం వైద్య ఆరోగ్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నప్పటికీ వారికి తగిన గుర్తింపు, గౌరవం, వేతనాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆశా వర్కర్లకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, డిసెంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే నిరవధిక సమ్మెలో జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్లందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆశా వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేయాలి.ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి అనూష సిఐటియు తాండూర్ డివిజన్ ఆశ వర్కర్స్ అరుణ యాదమ్మ రేణుక తుల్జమ్మ విమల మంజుల ఇందిరా పుష్ప ప్రమీల నాగమణి నరసమ్మ రాధా మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరికరాల కొనుగోలు ప్రతిపాదనలు సమర్పించాలి

- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా ఆదేశం



హైదరాబాద్ సిటీ, నవంబర్ 10 (జనం సాక్షి) : ఆసుపత్రుల్లో వైద్య పరికరాల కొనుగోలుకు సంబంధించిన ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో, పూర్తి వివరాలతో సిద్ధం చేసి సమర్పించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా సంబంధిత ఆసుపత్రుల పర్యవేక్షకులను ఆదేశించారు. వైద్య పరికరాల కొనుగోలు, ప్రతిపాదనలు, అనుమతుల ప్రక్రియపై ఆమె సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య పరికరాల కొనుగోలు ప్రక్రియ తెలంగాణ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టిజిఎంఎస్ఐడిసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని సూచించారు. నిర్దేశించిన నియమ నిబంధనలు, ఆమోదిత ప్రామాణిక ధరలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. టిజిఎంఎస్ఐడిసీ నిర్దేశించిన ప్రామాణిక ధరలతో పాటు, ఆసుపత్రుల వారీగా అవసరమైన వైద్య పరికరాల పూర్తి వివరాలను పొందుపరుస్తూ, పరికరాల వారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ హాస్పిటల్ సర్వీసెస్, ప్రోగ్రామ్ ఆఫీసర్ హాస్పిటల్ సర్వీసెస్ అండ్ ఇన్‌స్పెక్షన్స్ డాక్టర్ మజర్ ఉల్లా, మలక్‌పేట ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్, నాంపల్లి ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రారెడ్డి, షా అలీ బండ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుభాన్, గోల్కొండ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

వలస ఆదివాసులకు ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

ముషీరాబాద్, నవంబర్ 10 (జనం సాక్షి) : వలస ఆదివాసులకు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని, ఆదివాసి గ్రామాలలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, రోడ్డు సౌకర్యం వంటి మౌలిక వసతులు వెంటనే కల్పించాలని సిపిఐ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్దగల ధర్నా చౌక్ లో సిపిఐఎం ఆధ్వర్యంలో సాంబశివుడు అధ్యక్షతన ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద గల సిపిఐ ఎం కార్యాలయం నుండి ధర్నా చౌక్ వరకు ఆదివాసులు సాంప్రదాయపూర్వక ప్రదర్శనలు ప్రదర్శిస్తూ మహా ప్రదర్శనగా బయలుదేరి ఆదివాసి గర్జన మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మాజీ ఎంపీ మిడియం బాబురావు, చెరుపల్లి సీతారామయ్య, పాలడుగు భాస్కర్, ఎస్ కృష్ణారెడ్డి వీరయ్య అరుణ జ్యోతి లు హాజరై మద్దతు తెలుపుతూ మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి నేటికీ 78 సంవత్సరాలు గడిచినప్పటికీ ఆదివాసీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని, కొన్ని వందల సంవత్సరాలుగా సమాజానికి దూరంగా అడవులు, కొండలలో, కోణల్లో జీవనం సాగిస్తున్న ఆదివాసులు చత్తీస్గడ్ ప్రాంతంలో పోలీసులు నక్సలైట్ల మధ్య నలిగిపోయారని సర్వస్వం కోల్పోయి బ్రతుకు జీవుడా అంటూ దశాబ్దాల క్రితం పొట్ట చేత పట్టుకొని తెలంగాణ సరిహద్దు అటవీ ప్రాంతాల్లో నివాసం ఏర్పరచుకున్నారని, వీరందరికీ తెలంగాణ ప్రభుత్వం ఆధార్ కార్డు రేషన్ కార్డులు ఓటర్ కార్డు ఉపాధి హామీ కార్డులు ఇచ్చాయని తెలిపారు, వారు నివసిస్తున్న ప్రాంతాల్లో వారికి మౌలిక వసతులు కల్పించలేదని, ఒకే



సంస్కృతి భాషా కలిగి ఉన్న నిజమైన ఆదివాసుల అయినప్పటికీ తెలంగాణ ప్రాంతంలో ఎస్టీలుగా గుర్తించకపోవడం వల్ల వీరి పిల్లలు ఉన్నత చదువులకు కొనసాగించలేని పరిస్థితిలో నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారు సాగు చేసుకుంటున్నా భూమిపట్ల ఫారెస్ట్ అధికారులు అత్యంత కర్కశంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆదివాసి అభివృద్ధి సంక్షేమం, పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని వీడి వలస ఆదివాసీల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. వలస ఆదివాసులకు ఎస్టీ ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని, వారిపై ఫారెస్ట్ అధికారుల జరిపే దాడులను నిలిపేయాలని, వారి సాగులో ఉన్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓటర్ జాబితా సమగ్ర సవరణలో ఆదివాసులు ఓట్లను తొలగించకూడదని, ఆదివాసులందరికీ ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నింటికి వర్తింపజేయాలని కోరారు. ఈ ధర్నా లో వలస ఆదివాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో రూ.2.37 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రాజేంద్రనగర్, నవంబర్ 10 (జనంసాక్షి) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ ఆధ్వర్యంలో రూ.2.37 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. బండ్లగూడ వార్డులోని గోల్డెన్ హైట్స్ కాలనీలో నూతన వాటర్ పైప్‌లైన్, బుద్వేల్‌లోని బక్క డాక్టర్ గల్లీలో సీవరేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల్లో



తాగునీరు, మురుగునీటి సమస్యలు పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, పాపాయ్య యాదవ్, పడమటి శ్రీధర్, సాయి మాలిక్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే అభివృద్ధి పనులు చేపట్టాలి

ఉప్పల్, నవంబర్ 10 (జనం సాక్షి) : చిల్కానగర్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ అధికారులను కోరారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తాను కలిసి డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యంగా చిల్కానగర్ డివిజన్ పరిధిలోని స్మశానవాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులపై రాజేష్ ముదిరాజ్ జోనల్ కమిషనర్‌కు వివరించారు. పనుల పేరుతో అక్కడ ఉన్న కొన్ని పాత సమాధులను సంబంధిత కాంట్రాక్టర్ ధ్వంసం చేస్తున్నారని, దీనివల్ల ఆయా కుటుంబాల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. అభివృద్ధి పనులు చేపట్టే క్రమంలో పాత సమాధులకు ఎలాంటి నష్టం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన జోనల్ కమిషనర్ రాధిక గుప్తా సంబంధిత అధికారులతో మాట్లాడి, స్మశానవాటికలో జరుగుతున్న పనులను నిబంధనల ప్రకారం చేపట్టాలని, పాత సమాధులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌కు, అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. అనంతరం డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకోవాలని రాజేష్ ముదిరాజ్ కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిబంధనలకు అనుగుణంగా పూర్తిచేయాలని ఆయన అధికారులను విజ్ఞప్తి చేశారు.



నల్లచెరువు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

ఉప్పల్, నవంబర్ 10 (జనం సాక్షి) : ఉప్పల్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున కాలనీ, శేషసాయినగర్ నుంచి నల్లచెరువు వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులను కోరారు. ఆయా ప్రాంతాల ప్రజలకు వరద ముప్పు నుంచి శాశ్వత రక్షణ కల్పించాలనే లక్ష్యంతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. తన ప్రత్యేక చొరవతో నిధుల మంజూరు సాధ్యమైందని పేర్కొన్నారు. నిర్మాణ పనులు పూర్తయితే వర్షాకాలంలో నల్లచెరువు నుంచి వచ్చే వరద నీటి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే ప్రాంతాలకు రక్షణ లభించడంతో పాటు కాలనీల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. రెండు నెలల క్రితమే రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ, నిర్మాణ ప్రాంతంలో ఉన్న విద్యుత్ స్తంభాలు పనులకు అడ్డంకిగా మారడంతో ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు. ఈ విషయాన్ని స్థానికుల ద్వారా



తెలుసుకున్న పరమేశ్వర్ రెడ్డి మంగళవారం మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులతో కలిసి మల్లికార్జున కాలనీ, శేషసాయినగర్ నుంచి నల్లచెరువు వరకు నిర్మాణం చేపట్టాల్సిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు, విద్యుత్ స్తంభాల కారణంగా పనులు నిలిచిపోవడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రతకు, కాలనీల రక్షణకు సంబంధించిన అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం, జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. నిధులు మంజూరైన తర్వాత కూడా చిన్నచిన్న సమస్యల కారణంగా పనులు నిలిచిపోవడం సరైంది కాదని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో సమస్యలను పరిష్కరించి నిర్మాణ పనులకు మార్గం సుగమం చేయాలని సూచించారు. ఈ పర్యటనలో జీజీఎస్‌పీడీసీఎల్ డీఈ రవీందర్, ఏఈ నిఖిల్, డీఈ వెనీల్ గౌడ్, ఏఈ రాజ్ కుమార్, మోదుగు మోహన్ రెడ్డి, రంగనాథ్ గౌడ్, శేషసాయినగర్ కాలనీ అధ్యక్షుడు అచ్చన శ్రీనివాస్, రాకేష్ నాయక్, సల్లా ప్రభాకర్ రెడ్డి, నర్సయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, పూజారి హనుమంతు, పవన్ కుమార్, సురేష్, నరసింహారెడ్డి, విప్లవ్ రెడ్డి, ప్రశాంత్, వేణుగోపాల్ రెడ్డి, హనుమంతు, అనిల్ రెడ్డి, శివశంకర్, చారి, సోమిరెడ్డి, జగన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పి.సి. రావు, శ్యామ్, సందీప్, సత్తిరెడ్డి, గాలయ్య, నాగేష్, ఓబుల్ రెడ్డి, నారాయణ రెడ్డి, సమ్మయ్య, కొండల్ రెడ్డి, కృష్ణంరాజు, దీపక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో మహిళా సంక్షేమ భవనాన్ని ప్రారంభించిన డిజిపి

శేరిలింగంపల్లి, నవంబర్ 10 (జనంసాక్షి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలిలో మహిళా మరియు సంక్షేమ శాఖ నూతన భవనాన్ని మంగళవారం రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. బహుళంతస్తుల భవనంగా తీర్చిదిద్దిన ఈ భవనంలో సైబరాబాద్ పోలీస్ మహిళా విభాగం, బాలల భద్రత విభాగం, శిశు సంక్షేమానికి సంబంధించిన ప్రత్యేకమైన



విభాగాలు నాలుగు కలిపి ఒకే చోట ఏర్పాటు చేయడం విశేషం. మహిళలకు సంబంధించి షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్(ఏహెచ్‌టియు), భరోసా, సెంటర్ ఫర్ డెవలప్మెంట్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ వంటి విభాగాలు ఈ ఆధునిక భవనంలో సమగ్రంగా పని చేయనున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ బాస్ డాక్టర్ ఎం. రమేష్, ట్రాఫిక్ విభాగం జాయింట్ సిపి సన్ ప్రీత్ సింగ్, రాష్ట్ర ప్రజాపతుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ, కూకట్పల్లి డిసిపి రితిరాజ్, కుత్బుల్లాపూర్ జోన్ డిసిపి కొల్లిరెడ్డి, శేరిలింగంపల్లి జోన్ డిసిపి సిహెచ్ వై శ్రీనివాస్, ట్రాఫిక్ విభాగం డిసిపి శేషాద్రిని, అడ్మిన్ విభాగం డిసిపి టి. అన్నపూర్ణ, స్పెషల్ బ్రాంచ్ డిసిపి సుధీంద్ర, సీఎం సి కమిషనర్ డాక్టర్ జి. సృజన తదితరులు హాజరయ్యారు. కాగా ఈ భవనాన్ని రహేజా గ్రూప్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ విభాగం కింద నిధులను కేటాయించి నిర్మించడం జరిగింది. ఈ భవన నిర్మాణంలో ఎస్సీ ఎస్సీ సంస్థ ప్రాతినిధ్యంతోపాటు రహేజా గ్రూప్ డైరెక్టర్ శర్వాన్ గోన్ క్రియాశీల పాత్ర పోషించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఇప్పటినుండి ఈ భవనంలోని అన్ని విభాగాలు మరింత సమగ్రంగా మహిళలకు, చిన్నారులకు, ఇతర వర్గాలకు సమగ్రమైన సేవలు అందించడానికి ఒక మంచి అవకాశాన్ని లభించిందని మహిళా శిశు సంక్షేమ విభాగం డిసిపి కె.సృజన మీడియాకు వివరించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
11 నవంబర్ 2026

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.50 లక్షల విరాళం

దాతలు ముందుకు రావడం సంతోషం: డీజీపీ సీవీ ఆనంద్

- పోలీసు కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి చేయూత: ఆప్టిమస్ గ్రూప్ చైర్మన్ డి. శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, నవంబర్ 10 (జనంసాక్షి) : యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ఆప్టిమస్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ పార్ట్‌నర్ డాక్టర్ డి. శ్రీనివాసరెడ్డి రూ.50 లక్షల విరాళం అందించారు. మంగళవారం మైండ్ స్పేస్ లోని పెరెల్ క్లబ్ లో నిర్వహించిన ఓపెన్ హౌస్ సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్‌కు విరాళం చెక్కును అందజేశారు. ఈ నిధులను పాఠశాలలో తరగతి గదులు, సైన్స్, టెక్నాలజీ ప్రయోగ శాలలు, గ్రంథాలయం, క్రీడా వసతులు, డిజిటల్ విద్యా సదుపాయాల అభివృద్ధికి వినియోగించనున్నారు. పోలీసు సిబ్బంది పిల్లలతోపాటు సాధారణ ప్రజల కుటుంబాలకు చెందిన పిల్లలకు సైతం సమాన ప్రాతిపదికన నాణ్యమైన విద్యను అందించడమే ఈ పాఠశాల లక్ష్యం. విరాళం అందించిన డాక్టర్ శ్రీనివాసరెడ్డిని డీజీపీ సీవీ ఆనంద్ ఈ సందర్భంగా అభినందించారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో అత్యుత్తమ విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకు పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు, దాతలు ముందుకొచ్చి సహకారం అందించాలని ఆయన సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, ఇతర రంగాల్లోనూ మెరుగైన అవకాశాలు కల్పించేలా పాఠశాలను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పోలీసులంటే తనకు ఎంతో గౌరవమని, సమాజ భద్రత కోసం వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. పోలీసు కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో విరాళం ఇచ్చినట్లు తెలిపారు. విద్య ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబరా బాద్ పోలీస్ కమిషనర్ రమేష్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, ఎస్ఎస్సీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ఐటీ రంగానికి చెందిన సంస్థలు, ఆర్టీసీ, ఇతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అండాల సేకరణ అక్రమ దందా పై సర్కారు ఉక్కుపాదం!

రాష్ట్రవ్యాప్తంగా 44 ఏఆర్టీ కేంద్రాలకుగాను 27 కేంద్రాల్లో తనిఖీలు

- ఏడు ఆసుపత్రుల్లో 13 నిబంధనల ఉల్లంఘనలు గుర్తింపు.. షోకాజ్ నోటీసులు జారీ
- 31 మంది మహిళల గుర్తింపు.. వైద్యులు, ఐవీఎఫ్ కేంద్రాలు, మధ్యవర్తుల పాత్రపై విచారణ





హైదరాబాద్ (జనంసాక్షి) : అండాల సేకరణ ముసుగులో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న సంస్థలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్రవ్యాప్తంగా ఐవీఎఫ్ కేంద్రాలపై ముమ్మర తనిఖీలు చేపట్టింది. రాష్ట్రంలో గుర్తించిన మొత్తం 44 ఏఆర్టీ కేంద్రాలకు గాను ఇప్పటివరకు 27 కేంద్రాల్లో వైద్య అధికారులు తనిఖీలు పూర్తి చేశారు. ఈ తనిఖీల్లో ఏడు ఆసుపత్రుల్లో 13 నిబంధనల ఉల్లంఘనలను గుర్తించారు. ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మిగిలిన కేంద్రాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. పోలీసుల స్వాధీనంలో ఉన్న రికార్డులు, జాతీయ ఏఆర్టీ అండ్ సరోగసీ రిజిస్ట్రీ నుంచి అందే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టనున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి పలువురు మహిళలను గుర్తించగా, వైద్యులు, ఐవీఎఫ్ కేంద్రాలు, మధ్యవర్తుల పాత్రపై విచారణ కొనసాగుతోంది.

ఈ వ్యవహారంపై మరింత లోతుగా విచారణ జరిపేందుకు నవంబర్ 6న వైద్య అధికారులు న్యూఢిల్లీలోని నేషనల్ ఏఆర్టీ అండ్ సరోగసీ రిజిస్ట్రీని సందర్శించారు. తెలంగాణలో నమోదైన ఏఆర్టీ కేంద్రాలు, ఏఆర్టీ బ్యాంకులకు సంబంధించిన పూర్తి వివరాలను కోరారు. రాష్ట్రానికి సంబంధించిన సమాచారాన్ని అందజేస్తామని నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) అధికారులు హామీ ఇచ్చారు. అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (రెగ్యులేషన్) చట్టం-2021, దాని నిబంధనలకు విరుద్ధంగా మహిళల నుంచి అండాలను సేకరించడం శిక్షార్హమైన నేరమని వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరించింది. రాష్ట్రంలోని అన్ని ఏఆర్టీ క్లినిక్‌లు, ఏఆర్టీ బ్యాంకులు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ పొందడంతోపాటు నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది. మధ్యవర్తుల మాయమాటలు, ఆర్థిక ప్రలోభాలకు లోనై అక్రమ వైద్య విధానాలకు మహిళలు బలికావద్దని వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. ఇలాంటి అక్రమ కార్యకలాపాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు గుర్తిస్తే సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

తెలంగాణ జెన్‌కోకు రోజుకు 75 వేల టన్నుల బొగ్గు

సింగరేణి-జెన్ కో సమన్వయ సమావేశంలో సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి



హైదరాబాద్ (జనంసాక్షి) : రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ అవసరాలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, తెలంగాణ జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు రోజుకు 75 వేల టన్నుల బొగ్గు సరఫరా చేయాలని సింగరేణి నిర్ణయించింది. ఒడిశాలోని నైనీ బొగ్గు గని నుంచి యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి రోజుకు కనీసం 16 వేల టన్నుల బొగ్గు రవాణా జరిపేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుంచి సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, తెలంగాణ జెన్‌కో సీఎండీ డాక్టర్ హరీష్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఉన్నతస్థాయి సమన్వయ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు తెలంగాణ జెన్‌కో కేంద్రాలకు బొగ్గు సరఫరాపై సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తాజా సమావేశంలో తెలంగాణ జెన్కో కు జరుగుతున్న సరఫరాను మరింత పెంచాలని నిర్ణయించారు. జెన్‌కో థర్మల్ కేంద్రాలకు బొగ్గు రవాణాలో ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాతే ఇతర రాష్ట్రాల విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సంస్థ డైరెక్టర్లు, ఏరియా జనరల్ మేనేజర్లకు సూచించారు. గత మూడు నాలుగేళ్లతో పోల్చి చూసినా సరే ఈ ఏడాది తెలంగాణ జెన్‌కోకు ఎక్కువ బొగ్గు సరఫరా చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు పెరిగితే సింగరేణి తన సామర్థ్యం మేరకు మరింత బొగ్గు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. నైనీ గనిలో ప్రస్తుతం రోజుకు సుమారు 20 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి ని లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రస్తుతం 3 లక్షల టన్నుల బొగ్గు నిల్వ ఉందని సీఎండీ తెలిపారు. ఈ నేపథ్యంలో యాదాద్రికి బొగ్గు రవాణాను పెంచడానికి చర్యలు తీసుకోవాలని జెన్ కో కు సూచించారు. ఒడిశా లో స్థానికంగా రవాణా సమస్యల వల్ల బొగ్గు రవాణాలో కొంత జాప్యం జరుగుతోందని, ఈ నెలాకరు నుంచి 16 వేల టన్నులను తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జెన్ కో సీఎండీ డాక్టర్ హరీష్ వివరించారు. నైనీ లో ఉత్పత్తి అవుతున్న బొగ్గులో మొదటి ప్రాధాన్యంగా తెలంగాణ జెన్ కోకు సరఫరా చేయాలని, మిగిలిన బొగ్గును కూడా ఇతర సంస్థల అవసరాల కోసం రవాణా చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి సీఎండీ మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతీ రోజు నైనీ బొగ్గు రవాణా విషయంలో తెలంగాణ జెన్ కో అధికారులతో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, తిరుమలరావు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు. తెలంగాణ జెన్‌కో డైరెక్టర్ (కోల్ అండ్ లాజిస్టిక్స్) నాగ్యతో పాటు రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాల చీఫ్ ఇంజినీర్లు, ఇతర అధికారులు హాజరయ్యారు.

జనవరిలో అల్వాల్ టిమ్స్ ప్రారంభం

- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన



హైదరాబాద్ (జనంసాక్షి) : అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ పనులను డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేసి, కొత్త ఏడాదిలో హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. హాస్పిటల్ నిర్మాణ పనులు, మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాల ఏర్పాటు పురోగతిని మంత్రి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్, ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో కలిసి దాదాపు మూడు గంటల పాటు ఆసుపత్రిలోని అన్ని బ్లాక్‌లు, ఓపీ విభాగం, డయాగ్నస్టిక్స్, సీటీ స్కాన్, ఎక్స్ రే విభాగాలు, ఆపరేషన్ థియేటర్లు, ఇతర వైద్య విభాగాలను మంత్రి స్వయంగా పరిశీలించారు. ఆయా విభాగాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఇంకా చేపట్టాల్సిన పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్ అండ్ బీ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో ఇంకా పూర్తి చేయాల్సిన సివిల్, ఎలక్ట్రికల్, తదితర పనులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఆక్సిజన్, మెడికల్ గ్యాస్ పైప్‌లైన్ వ్యవస్థ, ఓపీ కౌంటర్లు, హెల్ప్ డెస్క్‌లు, ఫార్మసీ, కన్సల్టేషన్ రూములు, టాయిలెట్లు, ఆపరేషన్ థియేటర్లకు అవసరమైన అనుబంధ సదుపాయాలన్నీ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి విభాగాన్ని ప్రణాళికా బద్ధంగా సిద్ధం చేయాలని సూచించారు. అత్యవసర విభాగంలో రోగుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రవేశ మార్గాలను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ప్రస్తుతం మొత్తం పనులు 95 శాతానికిపైగా పూర్తయ్యాయని మంత్రికి వివరించారు. మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి జనవరి 2027 నాటికి ఆసుపత్రిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ హాస్పిటల్‌లో మొత్తం 1,000 బెడ్లు అందుబాటులో ఉంటాయని మంత్రి వెల్లడించారు. 21 మేజర్, 7 మైనర్ ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉంటాయన్నారు. అల్వాల్ టిమ్స్‌ను న్యూరో సైన్సెస్, జెనెటిక్ సైన్సెస్ విభాగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ విభాగాల్లో అత్యాధునిక వైద్య సేవలతో పాటు పరిశోధనలకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నారు. న్యూరాలజీ, న్యూరోసర్జరీ వంటి ప్రత్యేక వైద్య విభాగాలతో పాటు వివిధ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఒకే చోట అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అల్వాల్ టిమ్స్‌ను కుత్బుల్లాపూర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుబంధ టీచింగ్ హాస్పిటల్‌గా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా మెడికల్ కాలేజీ భవనాలు, హాస్టళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. హాస్పిటల్ ప్రాంగణంలో నర్సింగ్ కాలేజీని కూడా ఏర్పాటు చేయనున్నారు. దీనివల్ల వైద్య విద్యార్థులకు మెరుగైన శిక్షణా అవకాశాలతో పాటు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులు, బంధువులకు వసతి కల్పించేందుకు ధర్మశాల నిర్మాణం కూడా చేపడుతున్నారు. అన్ని విభాగాల్లో అవసరమైన సదుపాయాలను సమకూర్చి, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు. జనవరి 2027 నాటికి హాస్పిటల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.



ఆదివాసీల హక్కుల కోసం అసెంబ్లీని ముట్టడిస్తాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

హైదరాబాద్ (జనంసాక్షి) : ఆదివాసీలకు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని, పోడు భూములకు హక్కు పత్రాలు కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. ఆదివాసీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసీ మహాప్రదర్శన అనంతరం ఇందిరాపార్కు వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడారు. జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తే హక్కులు కోల్పోవాలా అని ప్రశ్నించారు. ఆదివాసీలకు విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. మాజీ ఎంపీ మిడియం బాబూరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అటవీ భూములను సాగు చేసుకోవడం ఆదివాసీల హక్కు అని, పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఆదివాసీ మహాప్రదర్శనలో గిరిజనులు సంప్రదాయ విల్లంబులు, నృత్యాలతో భారీగా పాల్గొన్నారు.

సీఎం ప్రజావాణిలో 103 దరఖాస్తులు

- ఇద్దరికి రూ. 5.50 లక్షల ఎల్ఓసీలు అందజేసిన గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్ (జనంసాక్షి) : మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో మంగళవారం నిర్వహించిన 268వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో 103 దరఖాస్తులు అందాయి. సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్ పర్సన్ గద్వాల్ విజయలక్ష్మి దరఖాస్తులు స్వీకరించి ఎండార్స్ మెంట్స్ చేసి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించారు. అనారోగ్యంతో నిమ్స్ లో చికిత్స పొందుతున్న కార్తిక్ కు రూ. మూడు లక్షలు, మిథ్యా కు రూ. రెండున్నర లక్షల సీఎం ఆర్ ఎఫ్ నుంచి లెటర్ అఫ్ క్రెడిట్ లను గద్వాల్ విజయలక్ష్మి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. రెవెన్యూ శాఖకు 29, పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ శాఖకు 08, మున్సిపల్ శాఖకు 18, ఇతర శాఖలకు 48 దరఖాస్తులు అందాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏ.సీ.పీ. ఉమేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దేశం గర్వించేలా ఖేలో ఇండియా గేమ్స్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతోనే నిర్వహణ అవకాశం
- మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి భవిష్యత్ తరాలకు అందించాలి..
- మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్ (జనంసాక్షి) : దేశం గర్వించేలా, తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను జాతీయ స్థాయిలో చాటిచెప్పేలా ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026ను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు పిలుపునిచ్చారు. ఖేలో ఇండియా నిర్వహణ తెలంగాణకు రావడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదల, కృషి ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. బేగంపేటలోని టూరిస్ట్ ప్లాజాలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణపై వివిధ జిల్లాల డిప్యూటీ కలెక్టర్లు, క్రీడా శాఖ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మంత్రి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణకు తెలంగాణను ఎంపిక చేయడం రాష్ట్రానికి దక్కిన గౌరవమని మంత్రి పేర్కొన్నారు. గతంలో శ్రీనగర్‌లో కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయాను కలిసి ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణ బాధ్యతలను తెలంగాణకు ఇవ్వాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో ప్రయత్నించి ఖేలో ఇండియా గేమ్స్‌ను తెలంగాణకు తీసుకువచ్చారని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమైతే రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, అందువల్ల ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. వచ్చిన అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు సాధించేందుకు మార్గం సుగమం అవుతుందని చెప్పారు. క్రీడా పోటీల నిర్వహణ కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, వాటిని భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు డిప్యూటీ కలెక్టర్లకు అవసరమైన అన్ని అధికారాలను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. మణిపూర్ రాష్ట్రంలో గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడా సంస్కృతిని ఆదర్శంగా తీసుకుని తెలంగాణలోని ప్రతి గ్రామంలో క్రీడా వాతావరణాన్ని పెంపొందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి సరైన శిక్షణ, ప్రోత్సాహం, అవకాశాలు కల్పించాలని తెలిపారు.

ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ.. ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి చేసిన కృషి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న గౌరవం కారణంగా ఖేలో ఇండియా నిర్వహణ బాధ్యతలు తెలంగాణకు దక్కాయని పేర్కొన్నారు. డిప్యూటీ కలెక్టర్ల పనితీరును గుర్తించి, ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీల నిర్వహణ బాధ్యతలను ముఖ్యమంత్రి వారికి అప్పగించారని తెలిపారు. ప్రతి అధికారి ఈ బాధ్యతను ఒక సవాల్‌గా స్వీకరించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన క్రీడా వేదికలను సిద్ధం చేస్తున్నామని ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణీ ప్రసాద్ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, కోచ్‌లు, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఖేలో ఇండియా నిర్వహణ కోసం మొత్తం రూ.203 కోట్లతో ఏర్పాట్లు చేపడుతున్నామని, ఇందులో రూ.120 కోట్లను క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేటాయించి పనులు చేపడుతున్నామని వివరించారు. పనుల అమలులో స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగేందుకు డిప్యూటీ కలెక్టర్లకు లిస్ట్ ఆఫ్ వర్క్, లిస్ట్ ఆఫ్ ఎక్విప్‌మెంట్ విధానాన్ని అనుసరించాలని ఆదేశిస్తున్నామని తెలిపారు. తాగునీటి సరఫరా, ఇతర ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కోచ్‌లు, క్రీడాకారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ జాతీయ అవార్డుకు తెలంగాణ

రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం అందుకోనున్న మంత్రి పొన్నం, కమిషనర్లు ఆర్వీ కర్ణన్, సర్ఫరాజ్ అహ్మద్



న్యూఢిల్లీ, నవంబర్ 10 (జనంసాక్షి) : స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో తెలంగాణకు పురస్కారం లభించనుంది. ఈ మేరకు హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ బుధవారం న్యూఢిల్లీలో అవార్డును అందుకోనున్నారు. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 11న విజ్ఞాన్ భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలు అందజేయనున్నారు. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్, కేంద్ర సహాయ మంత్రి తోఖన్ సాహు పాల్గొననున్నారు. స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా నగరాలు, పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణ, పరిశుభ్రత ప్రమాణాలు, స్వచ్ఛత కార్యక్రమాల అమలు ఆధారంగా ఈ అవార్డులను ప్రకటించారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు విజ్ఞాన్ భవన్‌లోని ప్లీనరీ హాల్‌లో అవార్డుల ప్రదానోత్సవం ప్రారంభం కానుంది. అంతకుముందు రాష్ట్రపతి అవార్డు గ్రహీతలతో గ్రూప్ ఫొటోలో పాల్గొంటారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్ దశాబ్ది తదితర డాక్యుమెంటరీల ప్రదర్శనతో పాటు జాతీయ స్థాయి పురస్కారాలను అందజేయనున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370